REGD: NO. H. 18

విడిప్రతి 0-20 న. పై.

28-2-64 శుక్రవారం

ఉదయరాజ్యం

సంస్థాపకులు : నెల్లూరు పెంకటామానాయుడు

సంపుటి 36] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 9

సంజీవరెడ్డి సమాధానం

తన రాజీనామానుగూర్చి; కర్నూలు ఎన్నుల జాతీయకరణనుగూర్చి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు శాసనసభలో ఐదువేల మాటలతోగూడిన ఒక సుదీర్ఘ ప్రకటనజేసారు. వరునతప్పింది నెల్లూరుసుగాకుండా, కర్నూలును జాతీయకరణకు ఎన్నుకోవడంలో తన అంతరాత్మసాక్షిగా తాను ప్రజా శ్రేయస్సే దృష్టిలో వుంచుకున్నానని, రాజకీయ కక్షలతో కాదని స్పష్టంగా ప్రకటించారు. ఈ మార్పునుగూర్చి తాను రోశ్వరవాణా సంస్థకు ఎలాంటి ఆదేశమూ యివ్వలేదనిగూడా వారన్నారు. హైకోర్టుగూడా అవసరంలేదని చెప్పినందున తాను ఆపివేయి దాఖలు చేయలేదనీ; సుప్రింకోర్టు నోటీసు యిచ్చినందుకే దాఖలుజేసి వుండేవాణ్ణని వారన్నారు. సుప్రింకోర్టు తీర్పును, ముఖ్యమంత్రి ప్రకటనను ఒకటోట పెట్టుకొని పరిశీలిస్తేతప్ప, ఈ సమస్య పూర్తిగా అవగాహనకాదు.

పి.సి.సి. ఎన్నికలవరకు మంత్రివర్గంమారదా?

ప్ర. కాం. అధ్యక్షుడుగా అలపాటి? కౌన్సిల్ ఛైర్మేన్‌గా గొట్టిపాటి?

మార్పులలో అదృష్టవంతులు దురదృష్టజాతకులు

రాజధానిలో వినిపిస్తున్న వదంతులు

(మా హైదరాబాదు విలేఖరి)



ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి

కాను బ్రహ్మానందరెడ్డిగారు ఐదవారం ఢిల్లీవెళ్తారు. తమ మంత్రిమండలిలో ఎవ రెవరు వుండవలసింది అయన యిక్కడే కాంగ్రెస్‌అధ్యక్షునితోను, ముఖ్యంగా నీలం సంజీవరెడ్డిగారితోను సంప్రతింది, నిర్ణ యించారు. కాబినెట్‌ప్రాయంగా పార్ల మెంటరీబోర్డుకు నివేదించి, ప్రధానిసైతా ఆశీస్సులనుపొంది తిరిగివస్తారు. ఫిబ్రవరి 29 న మంత్రిమండలివర్గప్రమాణస్వీకారం జరుగుతుంది.

ఇప్పటివరకైతే, ప్రస్తుత మంత్రివర్గం లోనివారంతా నూతన మంత్రివర్గంలో కూడావుంటారనీ, ఒకరో ఇద్దరో కొత్త వారుకూడా వుండవచ్చుననీ తెలుస్తోంది. ఈసందర్భంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, ఉక్కా రావు లక్ష్మణదొరుగార్లపేర్లు వినవస్తున్నాయి. అసలు కొంతకాలంవరకు కొత్త మంత్రులంటూ వుండకపోవచ్చును. కనీసము ప్రవేశ్ కాంగ్రెస్‌ఎన్నికలు జరిగేవరకు యిలాంటిమార్పులు వుండకపోవచ్చునని బ్రహ్మానంద రెడ్డిగారికి సన్నిహితులైనవారి భోగట్టా.

ఫిబ్రవరి 26 న ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక జరగవలసింది; కొన్ని జిల్లాకాంగ్రెసు సంఘాల ఎన్నికలు జరగ లేదని వాయిదావేశాడు. కొత్తతేదీ నిర్ణయించలేదుకాని ఈసారి ఎన్నికయితే, శ్రీ అలపాటి వెంకట్రామయ్య ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడు కావచ్చుననీ, గొట్టిపాటి బ్రహ్మయ్యగారు విధానమండలి అధ్యక్షులు కావచ్చుననీ ఒకవార్త.

ప్రదేశ్‌కాంగ్రెసు ఎన్నికలలో బ్రహ్మానందరెడ్డిగారితో పూర్తిగా సహకరించి, అధికారవర్గంలో "మంచి" అనిపించుకున్న వల్లూరు బసవరాజుగారు మంత్రివర్గంలో చేరడమో లేక శ్రీమతి సీతాయదుపతి స్థానంలో కాఖ్యనకాసభ్యత్వాన్ని అంగీకరించడమో జరగవచ్చు. కూచ్చు గోదావరి జిల్లాకు వర్లంరాజుగారు మృతిచెందినప్పటినుంది మంత్రివర్గంలో ప్రాతినిధ్యంలేదు. తోట రామస్వామిగారో, వట్టి ముక్కాలరావుగారో మంత్రి కావచ్చు నంటున్నారు. పిరుదయులకాక ప్రస్తుత కాంగ్రెసుపార్టీ విప్, మంతెన వెంకట సూర్యనారాయణరాజుగారు మంత్రి కావచ్చు నని ఈ రోజునే ఇక్కడ చెలుస్తున్నది. ఇక ఇప్పటి మంత్రి వర్గంలోనుంది తొలగించు లంటూవుంటే, పి. వి. నరసింహారావు, ముఖ్యంగా రాష్ట్ర బడ్జెటులో. కేంద్రంలో అయితే కొన్ని కొత్తపన్నులు విధించడమో, పాతవి తొలగించడమో, తగ్గించడమో, హెచ్చించడమో జరుగుతుంది కనుక పత్రికలకూ, ప్రజలకు కూడా అది ఆసక్తితో ఎదురు చూడవలసిన తాజాతార్లలు.

రాష్ట్ర బడ్జెటులలో, తరుగువుందా, మిగులా, ఆదాయం హెచ్చుతున్నదా, ఇది తప్ప పరిశీలించవలసినది ఏమీ వుండకుండా రానురాను తయారవుతున్నాయి. తరుగువుంటే కొత్తపన్నులు ఉంటాయేమో అనుకుంటే అందుకుకూడా అవకాశముండదు. కారణమేమిటంటే, కేంద్రంలో సాధారణ ఆదాయవ్యయాలతోపాటు కొత్త పన్నుల విధింపును సంబంధించిన చిత్తుకాగితాలనుకూడా పార్లమెంటుకు సమర్పిస్తారు. రాష్ట్రాలలో, ముఖ్యంగా మన రాష్ట్రంలో, ఎప్పుడో సంవత్సరంమధ్యలో, కొత్తపన్నుల కాగితాలను చేయబూనుకుంటారు. కనుక బడ్జెటులో కొత్తపన్నులు లేవంతమాత్రాన సంవత్సరంలోగా వీటిని విధించరని అశించడానికి వీలులేదు.

పోని దేశనిర్మాణానికి సంబంధించిన పథకాల పైపై చూపాయేమోనమకుంటే, అందులో కొత్తదేమీవుండదు. పంచవర్ష ప్రణాళికలుపడ్డిన తరువాత, ప్రణాళికల్లో లేని పథకాలంటూ ఎన్నతగినవి వుండవు.

బ్రహ్మానందరెడ్డిగారు 1964-65 సంవత్సరానికి ప్రవేశపెట్టిన అందాలలో ముఖ్యమైనది ఒక్కటే: సాంఘిక భద్రతకు సంబంధించిన పథకాలవల్ల కాస్త అంటే మునుపటికంటే కాస్త హెచ్చుగా వుదారమైన వైఖరి.

హైస్కూలు పిల్లలకు స్కాలర్‌షిప్పుల సంఖ్యను చాలా పెంచారు. ఫీజు రియాయితీలు ఇచ్చారు. ఆడపిల్లలకు 12వ తరగతి వరకు ఉన్ని స్కూళ్ళలో వుచిత విద్యా సౌకర్యం కలిగించారు. ఇవన్ని పిల్లలు అధికంగా వుండే మధ్యతరగతి కుటుంబాలకుకూడా, కేంద్రప్రభుత్వంవలెనే – అంత

—కొనవ 12 వ పేజీలో

బడ్జెటు : అయవ్యయ అంచనాలలోవస్తున్న తేడాలు

29 న మంత్రిమండలివర్గప్రమాణస్వీకారం జరుగుతుంది.

ఇప్పటివరకైతే, ప్రస్తుత మంత్రివర్గం లోనివారంతా నూతన మంత్రివర్గంలో కూడావుంటారనీ, ఒకరో ఇద్దరో కొత్త వారుకూడా వుండవచ్చుననీ తెలుస్తోంది. ఈసందర్భంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, ఉక్కా రావు లక్ష్మణదొరుగార్లపేర్లు వినవస్తున్నాయి. అసలు కొంతకాలంవరకు కొత్త మంత్రులంటూ వుండకపోవచ్చును. కనీసము ప్రవేశ్ కాంగ్రెస్‌ఎన్నికలు జరిగేవరకు యిలాంటిమార్పులు వుండకపోవచ్చునని బ్రహ్మానంద రెడ్డిగారికి సన్నిహితులైనవారి భోగట్టా.

ఫిబ్రవరి 26 న ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక జరగవలసింది; కొన్ని జిల్లాకాంగ్రెసు సంఘాల ఎన్నికలు జరగ లేదని వాయిదావేశాడు. కొత్తతేదీ నిర్ణయించలేదుకాని ఈసారి ఎన్నికయితే, శ్రీ అలపాటి వెంకట్రామయ్య ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడు కావచ్చుననీ, గొట్టిపాటి బ్రహ్మయ్యగారు విధానమండలి అధ్యక్షులు కావచ్చుననీ ఒకవార్త.

ప్రదేశ్‌కాంగ్రెసు ఎన్నికలలో బ్రహ్మానందరెడ్డిగారితో పూర్తిగా సహకరించి, అధికారవర్గంలో "మంచి" అనిపించుకున్న వల్లూరు బసవరాజుగారు మంత్రివర్గంలో చేరడమో లేక శ్రీమతి సీతాయదుపతి స్థానంలో కాఖ్యనకాసభ్యత్వాన్ని అంగీకరించడమో జరగవచ్చు. కూచ్చు గోదావరి జిల్లాకు వర్లంరాజుగారు మృతిచెందినప్పటినుంది మంత్రివర్గంలో ప్రాతినిధ్యంలేదు. తోట రామస్వామిగారో, వట్టి ముక్కాలరావుగారో మంత్రి కావచ్చు నంటున్నారు. పిరుదయులకాక ప్రస్తుత కాంగ్రెసుపార్టీ విప్, మంతెన వెంకట సూర్యనారాయణరాజుగారు మంత్రి కావచ్చు నని ఈ రోజునే ఇక్కడ చెలుస్తున్నది. ఇక ఇప్పటి మంత్రి వర్గంలోనుంది తొలగించు లంటూవుంటే, పి. వి. నరసింహారావు, నడాలక్ష్మిగార్లు ఈ పట్టికలోవుంటారు.

బడ్జెటు పరిశీలన

బ్రహ్మానందరెడ్డిగారు మరికాసేపటి బడ్జెటును ప్రవేశపెట్టారు. పదేసంవత్సరం కూడా ఈయనే ఆదాయవ్యయాల అంచనాలను తయారుజేస్తారో లేక మరొకనవాచరునికి ఆ బాధ్యతను ఒప్పగిస్తారో తెలియదు.

నిస్సారమైన, యథాప్రకారమైన బడ్జెటు అని ప్రతిపక్షాలు విమర్శిస్తూ వుండడం ప్రతిసంవత్సరం పరిపాటైపోయిందా ఇందులో ఎంతో నిజం వుంటుంది

జమీందారైతు

ఉగాది సంచిక

పుస్తక రూపంలో

ప్రత్యేకాకర్షణలతో

వెలువడుతుంది

*

వ్యాసకర్తలు

డాక్టరు వెజవాడ గోపాలరెడ్డి,
రేబాల దశరథరామరెడ్డి,
అవుల గోపాలకృష్ణమూర్తి,
ఎం. వి. రాజగోపాల్,
ఆచంట జానకిరాం,
సంజీవదేవ్,
శ్రీవాత్సవ,
బుచ్చిబాబు,
కొత్త సత్యనారాయణచౌదరి,
నారపరెడ్డి, కృష్ణశ్రీ...

కథకులు

శ్రీమతి ఆచంట శారదాదేవి,
చిన్నారావు, గోపాలరావు.

కవులు

తుమ్మల, పకాశి, రసిక్,
ఉండేల, కంది సోమరాజు,
కొంతమంది...

చిత్రజగత్

కొలను బ్రహ్మానందరావు,
ఒక ప్రఖ్యాత కార

మైకా పరిశ్రమ

పొన్నలూరు కోటారెడ్డి,
ప్రసాదరావు, బొజ్జేశ్వరరావు.

వ్రతులకు వ్రాయండి

ప్రకటనలు పంపండి.

మా కాతాదార్లకు విజ్ఞప్తి

1-3-64 తేది మొదలు ధరలలో మార్పు

నిర్మల స్పెషల్ కాఫీపొడి 1 కిలో రూ. 8-60 న. పై.
నిర్మల రెడ్‌లేబిల్ స్పెషల్ 1 కిలో రూ. 8-60 న. పై.
నిర్మల ప్లాంటేషన్ కాఫీపొడి 1 కిలో రూ. 8-00 న. పై.

పై ధరలపు 1-3-64 నుండి విక్రయించబడును

వ్యాపారస్థులకు మంచి కమిషన్ యివ్వబడును.

నిర్మల కాఫీ వర్క్స్

ట్రంపరోడ్డు * * నెల్లూరు

నారసింహ లేహ్యం

శ్రేష్ఠమైనది— మేహము, నిశ్శక్తి, నిస్సత్తువను హరించి వీర్యవృద్ధిని, బలము శక్తివృద్ధిని కలిగించును 20 కు. రు. 3-50

రోజాపుష్ప లేహ్యం

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి దక్కగా విరేచనమును తీర్ణశక్తిని కలిగించును. 15 కు. రు. 1-25, పోస్టేజి ప్రత్యేకం - క్యాటలాగు ఉచితం.

పి. సి. ఏ. అండ్ కో.,
ఆయుర్వేదసమాజం. పెరిదేపి, నెల్లూరుజిల్లా

గమనిక

* * *

యావన్మందికి యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా:- సేట్ సేనాజీ తారాచంద్ అండ్ కంపెనీ, ప్రొప్రయిటర్సు, శ్రీజా జ్యూయలర్ అను మేము మా తాలూకు గుడ్‌విల్, ఫర్నిచర్ వగయిరా యావత్తు చరానమల్ రతన్‌చంద్ అండు కంపెనీ ప్రస్తుత ప్రొప్రయిటర్సు శ్రీజా జ్యూయలర్ - చిన్నబజారు - నెల్లూరుఅనే వారికి 17-2-1964 తేదీన విక్రయము చేసినాము. సదరు తేదీనుండి సదరు శ్రీజా జ్యూయలర్ అను పేరుతో యికమీద యెవరు యేమి వ్యాపారము చేసినను సదరు వ్యాపారముతోగాని - అప్పు అర్దుతోగాని - డీలింగ్సుతోగాని మాకు యేలాంటి సంబంధములేదు. కాబట్టి యావన్మందికి తెలియజేయడ మైనది.

సేట్ సేనాజీ తారాచంద్

అండ్ కంపెనీ

మూల్‌చంద్.

యేలూరు డి॥ ము॥ కోర్టులో

E.P. 659 of 63. S.C 211 of 60

శ్రీ పూళ్ళ సూర్యప్రకాశరావు —T. D. H. R.

శ్రీ కొండేటి సోమయ్య —J. D. R.

యీ నెంబరు ఇ. పి. లో యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని 18-4-1964 తేది పగలు 11 గం॥ లగాయిత్తు పైకోర్టు వారివలన యేలము వేయబడును.

ఆస్తివివరం:- పశ్చిమ గోదావరిజిల్లా, భీమడోలు సబు డి॥ లో చేరిన పూళ్ళ గ్రామం తాలూకు వార్డు నెం 6 రు, అసెస్‌మెంటు నె 753 రు, సర్వే నె 400/1 రు యు 7-69 సెంట్లలో ఈ దిగువ హద్దులమధ్య సుమారు చ॥ గ॥ 60 యున్నూ, అందులోని పెంకుటి యిల్లు, అందుకు సంబంధించిన యావత్తు కలపసామానులున్నూ సహా.

హద్దులు:- [తూ] కొండేటి వీరవెంకయ్య [ద] కొండేటి రత్తయ్య, యీ. పెదవెంకట్రామయ్య [ప] కొండేటి వెంకన్న యిల్లు [ఉ] రాజవీధి. యీ హద్దులమధ్య చ॥ గ॥ 50 యున్నూ, పెంకుటి యిల్లు. కోర్టువారిధర రూ. 800/- లు.

—ఆడివికొలను సూర్యనారాయణరావు డిక్రీహోల్డరు అడ్వకేటు.

ఒంగోలు సబ్ కోర్టులో

S.C. 3 of 58. E.P. 126 of 63.

దేవతు వెంకటకృష్ణరావు —వాది.

వప్పు వెంకటేశ్వర్లు —ప్రతివాది.

పై నెంబరున ఆస్తికాండి వేలంకాబోవు ప్రతివాది స్థిరాస్తి వివరం:- అమ్మనబ్రోలు సబ్‌॥ ఇలాకా రావపూడి గ్రామంలో సర్వే నె 88 రు మాన్యం చేను భూమికి హద్దులు: [తూ]నర్కారు డొంక [ద]వప్పు వెంకయ్య భూమి [ప] పాలేరు వీరాస్వామి, వప్పు వెంకయ్యభూమి [ఉ] పాలేరు పిచ్చయ్య భూమి. యీ హద్దులలోని యు 4-50 ట్లు క్రయం రు. 5000/- లు. వేలం వాయిదా 16-3-64 తేది. వ. హి. 23-3-64 తేది.

—కరవది పట్టాభిరామయ్య, వాది వకీలు.

జమీన్‌రైతు

శ్రీ శోభకృత్ ఫాల్గుణ బహుళ పాడ్యమి
శుక్రవారం 28-2-1964

ద్వంద్వనాయకత్వం

శ్రీ నీలం సంజీవరెడ్డిగారు భావనవల కాంగ్రెస్ పార్టీనాయకుడుగా యధాతథంగా కొనసాగుతున్నారు; ముఖ్యమంత్రిగామాత్రం శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు రాబోతున్నారు.

కర్నూలు బస్సుల జాతీయకరణ వ్యవహారంలో సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పును గౌరవించుటద్వారా శ్రీ సంజీవరెడ్డి ఎంతగా దేశప్రజల అభినందనలకు పాత్రులయ్యారో; నాయకత్వాన్ని నిలుపు కొనుటద్వారా అంత నిశిత విమర్శలకు గురియవుతున్నారు. ఆనాడు వారిని పొగడిన పత్రికలు, ఈనాడు తెగడుతున్నవి.

ఈ ద్వంద్వ పద్ధతి దేశంలో మరెచ్చటా అమలులోలేదు. అసలు నాడుగాని, నేడుగాని ఇలాంటి ప్రత్యేకతలు శ్రీ సంజీవరెడ్డిగారి విలక్షణమేమో ననిపిస్తుంది. ఆనాడు పిరాష్టంలోలేని ఉపముఖ్యమంత్రిత్వ హోదాను-'అజాగళస్తనాల'ని తెలిసే – శ్రీ సంజీవరెడ్డిగారు తగిలించుకున్నారు. అప్పుడు కర్నూలులో, ఇప్పుడు హైదరాబాదులో ముఖ్యమంత్రి ఒకరుండగా, నాయకత్వాన్ని మాత్రం తనచేతనే పట్టుకుంటున్నారు. అప్పుడు కర్నూలు పరిస్థితివేరు; ఇప్పుడు హైదరాబాదుపరిస్థితివేరు. కర్నూలులో కాంగ్రెస్‌కు స్వంతంగా మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకునేబలంలేదు. అప్పుడు శ్రీ ప్రకాశం పంతులుగారి సహకారం అనివార్యం. ముఖ్యమంత్రిత్వమిస్తేగాని వారు సహకరించరు. అందువల్ల మెజారిటీపార్టీనాయకుడుగా తాముంటూ, శ్రీ ప్రకాశంగారికి ముఖ్యమంత్రిత్వం అప్పగించారు. ఇప్పుడు హైదరాబాదులో ఆ పరిస్థితిలేదు. కాంగ్రెస్‌పార్టీకి కావలసినదానికంటే అత్యధికబలముంది. అదిగాక; అప్పటికి కాంగ్రెస్‌పేతరుడుగావుండిన శ్రీ ప్రకాశం పంతులుక్రింద, మెజారిటీపార్టీనాయకుని అధిక్యతకు ఉపముఖ్యమంత్రిత్వ ప్రత్యేక గుర్తింపును శ్రీ సంజీవరెడ్డిగారు ఆశించారనుకున్నాము. కాని తర్వాత శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి మంత్రాంగంలో గూడా వారు దానిని వదలలేదు. అనాటి ప్రత్యేకపరిస్థితుల్లో శ్రీ సంజీవరెడ్డి నాయకుడుగా వుండినారనుకున్నాము; ఈనాడూ దానిని వదలలేదు. మీటన్నిటిని బట్టి శ్రీ సంజీవరెడ్డి కేవలం వ్యక్తిగత అధిక్యతకోరకు ఈ ప్రత్యేకస్థానాలను కోరుతున్నారని, తనముందు ఇంకొకరు తనంతవారుకావడం వారు సహించలేరని, తన పెద్దరికాన్ని శాశ్వతంగా కాపాడుకోవడమే వారి వుద్దేశ్యమని ఎవరైనాభావిస్తే, అలాంటిభావన ద్వేషపూరితమైనదని నిందించలేరు.

సుప్రీంకోర్టుతీర్పును చిత్తశుద్ధితో గౌరవించడం శ్రీ సంజీవరెడ్డిగారి వుద్దేశ్యమైతే, వారు ముఖ్యమంత్రిత్వంతోపాటు పార్టీ నాయకత్వానికిగూడా రాజీనామా యివ్వవలసింది. మనదేశంలో పార్టీనాయకత్వము, ముఖ్యమంత్రిత్వము అవిభాజ్యాలుగా వుంటున్నవి. అలాంటప్పుడు ఒకదానికి వర్తించేది, ఇంకొకదానికి వర్తించకుండాపోదు. నాయకత్వాన్ని తనచేతపట్టుకొనుటద్వారా పార్టీలో చీలికలను నివారించి, కాసబ్రహ్మానంద ముఖ్యమంత్రినివేస్తున్న శ్రీ బ్రహ్మానందరెడ్డికి సమస్యలేకుండాచేయడంగా వారు భావించవచ్చునేమోగాని; ముఖ్యమంత్రిత్వాన్ని ప్రసాదించినదొడ్డాక్యం, శ్రీ బ్రహ్మానందరెడ్డిని నిస్సహాయుణ్ణిగాచేయడంలో లుప్తమైపోతుందనే విషయాన్ని వారు గమనించవలసివుంటుంది. పార్టీనాయకుడైన ముఖ్యమంత్రికుండే బలము, ప్రతిష్ఠ నాయకుడుగాని ముఖ్యమంత్రికుండే అవకాశముండదు. పార్టీలో ముఖ్యమంత్రి హోదా, సామాన్యమంత్రిస్థానము ఒకటే కాగలవు. పార్టీకి బాధ్యుడుగానివ్యక్తి ముఖ్యమంత్రిగా, కీముఖ్యమంత్రిగానివ్యక్తి పార్టీకి బాధ్యుడుగా వుంటారు. ఈ ద్వంద్వ నాయకత్వం అటు పార్టీకిగాని, ఇటు ముఖ్యమంత్రికిగాని మంచిదిగాదు.

ఆంధ్రలో ఈ ద్వంద్వనాయకత్వానికి కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు అనుమతించుటకుగల ప్రత్యేక పరిస్థితులేవో, ప్రత్యేక కారణాలేవో వూహాతీతం. ఆంధ్ర రాజకీయాలలో శ్రీ సంజీవరెడ్డిగారి ప్రత్యేక స్థానాన్ని గుర్తించడము, కాపాడడము తప్ప మరేకారణము మాకు కనిపించదు. దీనివల్ల పార్లమెంటరీబోర్డు ఇతరరాష్ట్రాలలో ఇలాంటి సమస్యలనే కొనితెచ్చుకోవలసి వస్తుంది. ఏమైనా ఈ ద్వంద్వ నాయకత్వం ఎంత త్వరగా అంతమైతే అంతమంచిది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి విశేషమైన పరిపాలనానుభవం కలిగినవారు. సమ్యత,సహనము గలవారు. ఎదుటివారిని నొప్పించి వివాదాలను పెంచుకోకుండా, మాటలతో మెప్పించి అందరి సహకారాన్ని పొందగలిగిన చతురులు. మంత్రిగా మంచి ప్రతిష్ఠను ఆర్జించినవ్యక్తి, వారు అన్నివిధాలా ముఖ్యమంత్రిత్వానికి అర్హులు. వారితోపాటు వారి మంత్రివర్గ సహచరులందరూ విశుద్ధపాలనకు దోహదము చేసేవారుగావుంటే, వారి ముఖ్యమంత్రిత్వం ఎంతో రాణిస్తుంది. వారికి మా హృదయపూర్వక అభినందనలను తెలియజేస్తున్నాము.

ఈ వారం విశేషాలు

"పుడితే రాజుగారి బావమరదిగానైనా పుట్టాలి, లేకుంటే సానిదాని తమ్ముడుగానైనా పుట్టాలి." అని ఒక సామెతుంది మనకు. ఇది అక్షరాలా నిజమనిపిస్తున్నది, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్‌పై శ్రీ దాస్ కమీషన్ విచారణ ఈ 24 తేదీన ప్రారంభమైనపుడు విడుదలైన కొన్ని విశేషాలు చూస్తే. ముఖ్యమంత్రి కాకముందు, అణ్వాలంటే ఒకలక్ష రూపాయల ఆస్తి మాత్రమేవున్న శ్రీ కైరాన్‌కూ, ఆయన భార్య, కుమారులు, బావమరదులు అండ్ కంపెనీకి ఇప్పుడు దాదాపు అర్ధకోటి ఆస్తివున్నట్టు ఆరోపించబడుతున్నది. ఈ కుటుంబసభ్యులంతాకలసిసినిమాథియేటర్లు, కంట్రాక్టు వ్యాపారం, బినామీకంపెనీలు ఒకటేమిటి నానారకాల కూట్లు గుడిచి, దేశాన్ని అమాంతం దోచుకొని గుట్టుగా సంపాదించుకొన్న ఆస్తిపాస్తులు ఒకటమ్మి బొక్కటే రచ్చకెక్కుతున్నయి. ఇవన్నీ అర్జీదార్ల తరపున వాదించే వకీలు శ్రీ వ్యాస్‌గారు బయట పెడుతుంటే చదివే మనకే వళ్ళు కంపరమెత్తుతుంది. ఏప్రెల్ 1 తేది కల్లా శ్రీ దాస్ విచారణ నివేదిక సమర్పించబడుతున్నదని తెలుస్తున్నది.

• • •

పాపం కామరాజుగారికి చేతినిండా పనితగులుతున్నది. పంజాబులో ఒకక్రొత్త రాజీప్రయత్నానికి పూనుకోబోతున్నారు. అక్కడ ఒక విచిత్రమైన పరిస్థితి దాపురించింది. కైరాన్ గ్రూపుకుచెందిన కాంగ్రెస్ వాదులు 86 మంది కాంగ్రెస్‌శాసనసభ్యులు కలసి పంజాబ్ అసెంబ్లీస్పీకర్ శ్రీ ప్రబోధ్ చంద్రపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. అధిష్ఠానవర్గం అంగీకారాన్ని పొందకుండానే బరితెగించి ఈ అవిశ్వాస తీర్మానాన్ని పెట్టారు. ఒక రాష్ట్ర అసెంబ్లీ స్పీకరుపై అవిశ్వాసం కాంగ్రెసువాళ్ళే ప్రతిపాదించడం ఇదేమొదలు. కాంగ్రెసుపార్లమెంటరీబోర్డుముందుకు ఈ అపూర్వ పరిస్థితి చర్చకువచ్చింది. శ్రీ నెహ్రూగూడా చర్చలో పాల్గొన్నారు. శ్రీ కామరాజ్‌గారు కైరాన్‌కూ, ప్రబోధచంద్రకూ మధ్య రాజీ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. కడకు అవిశ్వాస తీర్మానాన్ని వుపసంహరించుకోవలసిందిగా కాంగ్రెస్ హైకమాండు ఆదేశించింది.

• • •

కేరళమంత్రి శ్రీ చాకోగారు రాజీనామా యిచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ శంకర్ దానిని ఆమోదించడంతో కేరళ రాజకీయాల్లో ఒక అధ్యాయం ముగిసింది. ముందు ముందు దీని పరిణామాలు ఏలా వుండబోతాయో వేచిచూడాలి.

• • •

కాశ్మీర్ రాజకీయ పరిస్థితులను చక్కబరచడానికై శ్రీనగర్ వెళ్లి సంప్రదింపులు జరిపిన శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఇరువర్గాలమధ్య కొంత పరిష్కారాన్ని సాధించి ఢిల్లీకి తిరిగివచ్చేశారు. కాశ్మీర్ మంత్రివర్గ పునర్నిర్మాణం నూతనంగా ఈ 28 న జరుగుతున్నది. ప్రస్తుత కాశ్మీర్ ప్రధాని శ్రీ షంషుద్దీన్ తప్పుకొని, ఆయనస్థానే శ్రీ సాదిక్ ప్రధాని కాగలరని తెలుస్తున్నది. నేషనల్ కాన్ఫరెన్సు అధ్యక్షులుగా శ్రీ బక్షి, నూతన మంత్రివర్గంలో శ్రీ షంషుద్దీన్ మంత్రిగా వుంటారని తెలుస్తున్నది. అయితే శ్రీ బక్షి, సాదిక్ వర్గాలమధ్య యింకా కొన్ని మరిన్ని పేచీలు మిగిలేవున్నట్లున్నది.

• • •

భారతదేశంలో కాశ్మీర్ సంపూర్ణ విలీనం విషయమై ఆ రాష్ట్ర శాసనసభ త్వరలోనే కొన్ని కొత్త సిఫార్సులు, రాజ్యాంగ సవరణలు భారతప్రభుత్వానికి అందజేయగలదని, ఈ సంపూర్ణ విలీనపు యేర్పాట్లు త్వరలోనే పూర్తి కాగలవని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిగారు రాజ్యసభలో ప్రకటించారు.

• • •

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ రేఖకి ఇవతల భారత ప్రాంతంలో మన గస్తీదళంపై పాక్‌సైనికులు గతవారం జరిపిన ఆకస్మిక దాడి విషయమై సమితి ప్రధాన పరిశీలకునికి ఫిర్యాదు చేయగా, దానిని పురస్కరించుకొని సమితి పరిశీలక బృందం దర్యాప్తు చేసేందుకై రానున్నట్లు రక్షణమంత్రి శ్రీ చవాన్ లోక్‌సభలో వెల్లడించారు. మొత్తం 25 మందిగల గస్తీదళంలో ఇప్పటికి ఇద్దరుమాత్రమే తిరిగివచ్చారని, మిగతవారు చంపబడిరో, పట్టుబడిరో జరిగివుంటుందని శ్రీ చవాన్ ప్రకటించారు. లోగడ కాక్సాబ్ సంఘటన విషయమై ఐక్యరాజ్య సమితి బృందం దర్యాప్తు జరిపి పాకిస్తాన్‌దే తప్పని చెప్పిన విషయం పాఠకులెరిగినదే. ఇట్లా దర్యాప్తులు చేసుకోవడమేనా మనపని?

• • •

కాశ్మీర్ విషయమై ముస్లింతీశాల మద్దతును, సహాయాన్ని సంపాదించుకొనే నిమిత్తం 15 ముస్లిందేశాలలో భారీయెత్తున ఇండియా వ్యతిరేక ప్రచారాన్ని నిర్వహించేందుకు పాకిస్తాన్ ప్రత్యేక ప్రతినిధివర్గం ఒకటి మార్చి మొదటితేదీన కరాచీనుండి బయలుదేరుతున్నదట.

• • •

తూర్పు పాకిస్తానునుండి పైనారితీవర్గాలకు చెందిన లక్షావదిహేనువేల కాందిశీకుల కుటుంబాలకు ఒక్క గతమాసంలోనే పునరావాస దరఖాస్తులు మంజూరు చేసినట్లు ఇండియా డిప్యూటీ హైకమీషనరు అధికారి వెల్లడిచేశారు.

జెనీవాలోని ప్రపంచ చర్చి సంస్థ– తూర్పు పాకిస్తానునుండి 80 వేలకుపైగా క్రైస్తవులు అస్సాం ప్రాంతాలకు వలసవచ్చినట్లు మొన్న ప్రకటన జారీచేసింది. ఇందులో పసిపిల్లలుసైతం చాలమంది వున్నట్లు ఆ ప్రకటన తెలుపుతున్నది. పాకిస్తాన్ జరుపుతున్న ఈ ఘోరమైన హింసాకాండను ప్రపంచదేశాల దృష్టికి తీసుకొనిపోవడానికి ప్రత్యేక యేర్పాట్లు చేయడం అవసరం.

• • •

కాశీ ఆయుర్వేద వైద్యనిపుణులు ముగ్గురు ప్రధాని నెహ్రూ ఆరోగ్యాన్ని పరీక్షించి కొన్ని మూలికలను, తైలాలను, ఆయన పాటించాల్సిన ఆహార నియమాలనుగురించి సలహాలిచ్చారట. ఇందువల్ల ఆయుర్వేద వైద్యానికి కొంత గౌరవం పెరగవచ్చు.

• • •

బ్రిటన్‌లో 'ఆకలి విముక్తిసంస్థ'వారు జరిపిన ఫోటో ఎక్సిబిషన్‌లో–భారతీయులను ఆకలితో అలమటిస్తున్న జాతిలాగ చిత్రించిన కొన్ని ఛాయాచిత్రాలను ప్రదర్శించారు.

—కొరవ 12-వ పేజీలో

శివారెడ్డి పద్యాలు

సత్యాగ్రహం

కమ్యూనిస్టుపార్టీ కదగట్ల గమనిస్తె
నుత్తి కొడవలోళ్ల సొదలుజూస్తె
మండిపోద్ది కడుపు గుండె నిరైపోద్ది
కమిలిపోద్ది మనసు కుమిలిపోద్ది

తిరిగి బ్రతిమలాడి తినపెట్ట భోటల్లో
మోసగించి పట్టితినకేళ్ళ
కలెక్టరుగారి కాంపౌండు ముంగిట్లో
పిక్కటింగు సెయిసె పిల్లకారు!

కిస్తుకెక్కువైతె కుస్తీలు బట్టొద్దు
రగడజెయ్యవద్దు రైతువద్దు,
భూముట్టలేని సోమరులకుమీకు
దేనికిప్రయాన దెబ్బలాట?

పల్లెపల్లెగూడ పంచాయతీపోర్లు
ఎలకషన్లు మార్చి ఏప్రియల్లో
అందుకొరకె యిన్ని అగచాట్లు పడుపాట్లు
మార్చినారు పేమ మందిపత్తు!

అదిలోనెతుంది పాతమార్చివెయ్యాలి
పెరిగి చీనిమొక్క పెద్దదైతె
దెబ్బదగులుతుంది యిబ్బందికొస్తుంది
పలురకాలదినము ప్రాకుతుంది.

మన్నేపల్లి హనుమంతరావు

మన్నెపల్లి దాను మరణించినాడన్న
ఘోరవార్త వింటె గుండెలదిసె
నాగరంల కలము స్తంభించిపొయ్యింది
దిమ్మదిరిగ కనులు చెమ్మగిల్లె.

పదనువానకేని కదిలించిలేనేల
పదరబోకు కొండపైనబట్ట
అంతరించె శీమ్మనవరావతారమ్ము
హన్మమంతరావు అక్కటకట.

గాంధిగారి పాతకాంగ్రేసుతాలూకు
పెద్దవాళ్ళుబోయిరి సిద్ధిబొంది
వెనెలకంటి యింక వేమూరు లక్ష్మయ్య
గండవరము బొప్పా గలరుమిగిలి.

ఇదీ లోకవృత్తం

లోకసంచారి

★ అగ్రరాజ్యాలు: ఆదర్శవాదాలు
★ సింహళం అలీనరాజ్యాలసభ
★ మార్క్సులకు వృద్ధాప్యపు పింఛను
★ ఫ్రాన్సు-చైనా గుర్తింపుల హద్దు

ప్రపంచ రాజకీయాల్లో అంగ్లేయులు తమప్రతిష్ఠను అధిగంజేయదలచుకొన్నారు. అందువలన అమెరికా ప్రభుత్వంతో సమానంగా బ్రిటిష్ ప్రభుత్వం బ్రిటిష్ లేబర్ పార్టీ మధ్యప్రాచ్య వ్యవహారాలలో శ్రద్ధవహించినవి. అరబ్బీలంతా కలసి యిజ్రాయిల్ మీదకు దూకదలచితే దూస్తూ పూరుకునేవారెవ్వరూ లేరని యీవిధంగా అరబ్బీరాజ్యాలకు నోటీసులు జారీచేయడమైనది.

బ్రిటిష్ ప్రధాని తన ప్రసంగాలలో దినదినే గొప్ప విజ్ఞతను వాస్తవికదృష్టిని ప్రదర్శిస్తున్నారు.

శీతలయుద్ధ సమాప్తికి హ్యూమ్ దొర కంటె ఎక్కువగా సంతోషించేవారుండరట. కాని అంగ్ల ప్రజాసికం తనపార్టీని యీసారి నెగ్గిస్తే ఒక గొప్ప కార్యసాధన జరుగుతుందని ఆయన వాగ్దానం చేశారు.

ఆ సాధన సారాంశం: "యుద్ధం వలన లాభంలేదని రష్యాకు మనం తెలియజేయగల్గినాము. అక్కడ కల్లోలంపుట్టించటం వలనకూడా లాభంలేదని రష్యాగట్టిగా నమ్మేటట్లు చేయవలసియున్నది. చైనా సిద్ధాంతం, నీతి, రెండూ బలప్రయోగాన్ని అనుసరించే మార్గాలు. రష్యా కమ్యూనిజం కల్లోలాన్ని ప్రోత్సహిస్తుంది. బెర్లిన్ నగరవిషయంలో విషమపరిస్థితి దాటింది. లావోస్‌లో అట్టే జరిగింది. క్యూబాలో బాంబుయొక్క శక్తికి వదిలి, పరిస్థితి నర్దుబాటైనది."

ఆదర్శ వాదాలమధ్య సంఘర్షణ రాకుండా రాజీకావలెనని ఈ హ్యూమ్‌దొర లోగడ కోరినసంగతి పాఠకులకు పరిచయమే. అది జరిగితే యివన్నీ ఒకదానివెంట ఒకటి జరిగే అవకాశాలున్నవి.

ఎర్రటి ప్రపంచంలోనుంచి ప్రజలు విముక్తిని పొందవలెనని హ్యూమ్‌దొర వంటివారు కాంక్షించినట్టే, కమ్యూనిస్టేతర ప్రపంచంలో కల్లోలం వచ్చి అవన్నీ ఎర్రబారి పోవలెనని కృశ్చేవ్‌వంటి వారికి అంతరంగికంగా భావన వుండటం సహజమేనని యిదివరకే మనవి చేసినాము.

ఆ విముక్తికీ, ఈ కల్లోలానికీ హేతువులు అర్థంలేని ఆదర్శవాదాలు, గొంతెమ్మ కోర్కెలు. ఈ ప్రపంచం అలీనవిధానం ద్వారా లోకోద్ధారకులు ఆదర్శ వాదాలను పరిత్యజించింది. మనదే అందులో ముందువరస. మార్షల్ టిటో మనకు తోడునీడ. నాజర్, శిరిమావో వగైరాల అండదండలు.

* * *

అందువలన సింహళంలో వేసవికాలపు చల్లటి ఆరామ ప్రదేశమైన నువ్వారా ఎలియాలో జరగబోయే అలీన రాజ్యాల సభకు గొప్ప ప్రాధాన్యతున్నది. ఆసభలో లోకోద్ధారకులు యిద్దరితో లేక ముగ్గురితో సరసంగా వుండవలెనని ప్రయత్నించటం ముఖ్యంకాబోదట.

ఈ రాజ్యాలు తమ రాజకీయ, ఆర్థిక ప్రతిపత్తులను తమ యిష్టం వచ్చినట్టు స్వతంత్రంగా ఒకవిధమైన ప్రజాస్వామిక

—కొరవ 11 వ పేజీలో



గ్రామసీమలలో నవచైతన్యం: మద్రాసు రాష్ట్రంలోని ఒక గ్రామంలో స్వయంకృషితో, శ్రమదానంతో మురుగునీటి సౌకర్యాన్ని కల్పించుకుంటున్న గ్రామస్థులు.

కాశ్మీర్ భవితవ్యం: జయప్రకాష్ సూచన

వారం... వారం...

దేశద్రిమ్మరి

కాశ్మీర్ భవితవ్యానికి జయప్రకాశ్‌జీ ప్రకటన దిక్సూచి కాగలదా? ఆ రాష్ట్రపు వ్యవహారాలనుగురించి పరిశీలకులంతా వ్యాఖ్యానించినమీదట, ప్రభుత్వనేతలు స్వయంగా పరిశీలించి తెల్పినమీదట విర్పడిన జనవాక్యపు సారాంశం అందులో వున్నదంటే అతిశయోక్తి కాదనుకుంటాము. పార్లమెంట్‌లో హాజరాయి, భూపేష్‌గుప్త గారలు (జనసంఘం, కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు) ఏకాభిప్రాయాన్ని కాశ్మీర్ రాజకీయ చిక్కు విషయమై ప్రకటిస్తున్నారంటే, అందులో ఎంతో ప్రాముఖ్యం ఇమిడివున్నది. జనంతా జయప్రకాశ్‌జీ ప్రకటనలో ప్రతిబింబిస్తున్నది.

ఇంతేగాక, ఇంకొక విషయం అదనంగా వున్నది. షేక్ అబ్దుల్లానిక విడిచిపెట్టవలసిందని పార్లమెంట్ పక్షాలనేక గోత్రాలవారు, అతిముఖ్యులు విజ్ఞప్తి చేసిన విషయం పాఠకులెరుగుదురు. ఇప్పుడో ఆయన పలుకుబడిని, శక్తిని గుర్తించి, కాశ్మీర్‌లో రాజకీయ చిక్కు విడిపడగలదనే హితవు జయప్రకాశ్ ప్రకటనలో కానవస్తున్నది.

అచిరకాలం క్రితం విదేశీ ఎన్నిండి నమగా బక్షీ, అబ్దుల్లా స్థానాలు అటూఇటూ మార్పుచెందితేతప్ప పరిస్థితి అదుపులోకి రాదన్నారు. అనగా, అక్షరాలా కాలం చక్రంవలె తిరగవలెనని అభిప్రాయం. ఐతే, అది కేవలం అతిశయోక్తిగా ఎంచి, విస్మృతి, పరిగణించబడినది.

ప్రస్తుతం నడిచే లాల్‌బహదూరీయం (శాస్త్రీ చాతుర్యం) పిమ్మట బక్షీని ఒప్పించి, మెప్పించి, సద్మన్‌ష్టి చేదామని.

ఇంతకూ జయప్రకాశ్‌జీ ప్రకటన పూర్తిపాఠాన్ని చదువుకుందాం, ఎందుకైనామంచిది: 'వారణాశి-ఫిబ్రవరి 17: కాశ్మీర్‌లో ఇప్పుడుండే ప్రభుత్వం ఆరాష్ట్ర ప్రజల అదరాన్ని, విశ్వాసాన్ని పొందలేదు. భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించకమునుపు జమ్మూ, కాశ్మీర్ ప్రాంతాలలోవుండే గోత్రీకులందరి అభిప్రాయాలను ఇష్టాగోష్ఠి చర్చలద్వారా తెలుసుకోవడం అవసరం. హజరత్-బాల్ సంఘటన తరువాతి వంగతి సందర్భాల నిష్పాక్షికపరిశీలన ప్రజాభిప్రాయ పర్యవేక్షణ ద్వారా ఒక విషయం స్పష్టమైనది—షేక్ అబ్దుల్లా ప్రజాసీకానికి ప్రియమైనవారు. అందువలన, అతడినివిడిచి, కాశ్మీర్‌లో ఎట్టి రాజకీయపరిష్కారం చేసినప్పటికీ, అది నరిపోదు. ఇటీవలి గందరగోళం సమయంలో జరిగిన కాల్పులు శోచనీయం. వాటి విషయమై విచారణ కావలెననడం న్యాయం. ఆ కోర్కెను కేంద్రప్రభుత్వం మన్నించడం సముచితమైనదే. కాని, ఆ సమయంలో మతవిద్వేషం రేగించడానికి పాకిస్తానరాజ్యం, పాక్ పత్రికలు ప్రచారం చేయడం దుఃఖించదగినది. కేంద్ర ప్రభుత్వాధికార్లు పవిత్రకేశాన్ని వెతకడానికి పూనుకున్నందుకు అభినందనీయులు. అంతవరకూ అసలు అలజ్యం జరిగివుండకూడదు. లాల్‌బహదూర్‌శాస్త్రి అంతటివైనా స్వయంగా వెళ్ళి, వివేకంతో, ధైర్యంగా, దూరదృష్టితో కార్యసాధన చేయడం హర్షించదగినది. ఇటీవలి గందరగోళంలో శాంతిసైనికులుగా కృషిచేసిన వారినికల్సి కాశ్మీర్‌లో శాంతిసేనను నిర్మాణంచేయవచ్చును. ఇటీవల పూర్ణచంద్రజైన్, అహ్మద్‌ఖన్నీ, కృష్ణరాజ్ మెహతా గారలు సర్వసేవాసంఘపక్షాన కాశ్మీర్ వెళ్ళి, అందరితో మాట్లాడివచ్చారు. గందరగోళం సమయంలో కాశ్మీర్ ముస్లిములు, హిందువులు, సిక్కులంతా కలిసి కట్టుగావర్తించి, అద్భుతమైన దృశ్యాన్ని ప్రసాదించినారు. హజరత్‌బాల్ పవిత్రకేశంలోకన్పించని డిసెంబర్ 27 నుంచీ, పునర్దర్శనదినం ఫిబ్రవరి 6 వరకూ అందరు ప్రశాంతంగా వుండినారు. కాశ్మీర్‌లో నిర్మాణకార్యక్రమాన్ని సాగించడానికి దీక్షతో సర్వసేవాసంఘం పూనుకోవలసియున్నది.'

కాశ్మీర్ పరివర్తనకు ఒక ఉత్తమమైన మార్గాన్ని సర్వోదయ నాయకుని (కాదు కాంగ్రెస్ నాయకుని?) ప్రకటన చూపుతున్నది.

* * *

ఇదేమిటండోయ్! కమ్యూనిస్టులంతా గాంధేయులవుతున్నారు?— అని కొందరు మిత్రులు వ్యాఖ్యానిస్తున్నారు. కార్మికుల కోర్కెల సాధింపుకై ఉపవాసాలు సాగించడంచూచి ఆ వ్యాఖ్యాతలట్లా ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

గాంధి ప్రపంచానికి జీవర్. రేపు, వెనక హంగరీలో మొన్నటు, కమ్యూనిస్టు రాజ్యాలలో నిరంకుశత్వాన్ని ఎదుర్కొనవలసి వస్తే సాయుధంగా కాని ఇతర కమ్యూనిస్టులు ఎదిరించడం సాధ్యమా? సత్యాగ్రహం శరణం గద్యాను అనక తప్పదు. అమెరికాలో నీగ్రోలు ఆ మార్గాన్నేకదా అనుసరించడం?

అందువలన ఈ దేశంలో కమ్యూనిస్టులు గాంధీనేర్పిన ఉపవాసదీక్షను తమ ఆయుధంగా పోరాటాలలో వినియోగించుకోవడంలో ఆశ్చర్యంలేదు.

కాని, ఆ ద్వారా క్షణిక వాదియొక్క ఉపవాసంలోనిజమయిత్వం భౌతికవాది ఉపవాసానికి వస్తుందా?

స్వేయంపరిశుద్ధంకావడానికి ఉపవాసం ముఖ్యంగా వుద్దేశించబడినది. సి అత్మలోని జ్యోతి పైకి వెలిగి ఎదటివారిమీద ప్రభావాన్ని కలిగిస్తుందని అభిప్రాయం. కాని, కేవలం ఎదటివాడితప్పును నిరూపించడానికి సాధనంగా ఉపవాసాన్ని వుపయోగిస్తే, దానిప్రయోజనం యెంతవరకు సిద్ధిస్తుందో?

ఉపవసించడం అంటే భగవంతునికి సమీపంగావుండడం. ఆర్థిప్రతాన్ని రాజకీయాల్లోకి, సాంఘిక వ్యవహారాల్లోకి ఉద్దీపనకీర్తి గాంధీకే దక్కింది. కాని, తాను మహాత్ముడుగనుకనూ, శక్తిసంపన్నుడుగనుకనూ, ప్రయోగోపసంహారశక్తులను రెంటినీ కలవాడుగనుకనూ, కారణజన్ముడుగనుకనూ, అతడేంచేసినా చెల్లింది.

ఈ సందర్భంలో శంకర భగవత్పాదుల కథఒకటి స్మరణకు వస్తున్నది. తన శిష్యులు చూస్తూవుండగా ఆ మహాపాల్యుడు, పరమనన్యాని గటగట మంచినీళ్ళ త్రాగినట్లు ఒక లోటాకల్లు త్రాగివేసినారు. తక్షణం శిష్యులదేవని చేయసాగినారు. కొన్నాళ్ళకు ఆ శిష్యుల సమక్షంలో మండే నిప్పుకణికలు గురువు నోట్లో వేసుకున్నారు. శిష్యులు వెంటనే కాలికి బుద్ధిచెప్పినారు. తమతప్పు తాముతెలుసుకున్నారు.

ఇంతకూ చెప్పవచ్చిందేమంటే, గాంధీ బోధలను, పద్ధతులను ఎవరైనా అనుసరించవచ్చును. కాని, వాటివెనకవుండే తత్వాన్ని తెలుసుకునిచేస్తే తమకు, సమాజానికి శ్రేయస్కరమవుతుంది.

* * *

ఈసారి డౌ-ఎస్ లాయడ్ పిలిస్తే అయూబ్ పల్కలేదట. కారణం? ఒకరికొకరు దూరంగా వుండిరా పిలుపు విన్పించకపోవడానికి? లేదే అతిచేరువలో ఒకరికొకరుండిరి. ఐతే, పాక్ నియంతకు బధిరత్వం ప్రాప్తించెనా?

—కొరవ 11 వ పేజీలో

మంత్రుల ఆస్తిపాస్తులు తెలియజేయవలెనంటే
అర్థిక మంత్రికి అంతకోపమెందుకు?



రైతులకు సూచన....

దాళవా వరి

దాళవా వరినాట్లు ఈనెలలోనే వేయ బడును. రెండవ పంటకు దంపనారుకంటె మెట్టనారే శ్రేష్టము. మెట్టనారు నాటిన మడిలో మొక్క త్వరగా నాటుకొని ఎదుగ నారంభిస్తుంది. మొక్కలను ఉన్నని వరు సలుగా నాటితే; ఎదిగేటిలో వరుసలమధ్య నరిది ప్రతి దుబ్బుకు ఎరువు వేయుటకు, వరుసలమధ్య రొట్ట తొక్కుటకు, కలుపు తీతకు, చీడల నివారణకు వీలుగా వుంటుంది.

18 అడుగుల ఎత్తు టొమేటో చెట్టు

ఉదయగిరి తాలూకా దాకల కొండ స్కూలు హెడ్మాష్టరు శ్రీ సి. రాధాకృష్ణమూర్తి తన పెర టిలో ఒక టొమేటోచెట్టును 18 అడుగుల 2 అంగుళాల ఎత్తు పెం చారట. అది అన్నిటొమేటోచెట్లవలె కాయలు కాస్తున్నదట.

టొమేటోచెట్టు ఇంతఎత్తు పెర గడం ఆశ్చర్యమైనవిషయం. వ్యవ సాయశాఖవారుపోయి చూచివస్తే బాగుంటుంది.

చెరకుపైరు పెట్టడం

చెరకునాటు ఈ నెలనుండి ఆరంభింప వచ్చు. చెరకు తోటను సాధ్యమైనంత ముందుగానే నాటాలి. దీనివల్ల చెరకు నట్టు పోవడం వుండదు.

చెరకు విత్తనాన్ని ఎంపిక చేయడంలో రైతులు అవలంబించదగ్గ మంచి పద్ధతులు కొన్ని వున్నాయి. యథాబీజం తథావస్యం అన్నారు. బాగా ఎరువువేసిన మడినుండి, చక్కగా నీరుపెట్టిన తోటలనుండి, నీరు నిలవ వుండకుండా బాగా వారపాయ్యే మళ్ళనుండి, ఎర్రతెగులు, వడతెగులు తగలనట్టి మళ్ళనుంచే తీసిన విత్తనాన్ని ఉపయోగిస్తే ఎక్కువ దిగుబడి లభిస్తుంది. ముదిరిపోయిన తోటలనుండిగాని, పడి పోయిన తోటలనుండిగాని విత్తనాన్ని ఎన్నుకోకూడదు. చెరకుగడకు చివరి మూడోవంతు భాగంలో రసం తక్కువగా వుంటుంది. ఈ చివరి భాగంనుండి తీసిన విత్తనపు ముక్కలు బాగా మొలకెత్తు తాయి. అయితే పురుగు పట్టలేని ముచ్చె లను ఎన్నుకోవాలి.

నాటటానికిముందు ముచ్చెలను ఆరె టాణా ద్రావకంలో ముంచి వాడితే మొలక బాగావచ్చి పంట హెచ్చుగావుంటుంది.

చెదపురుగుల బెడదవున్న పొలాలలో ముచ్చెలను నాటేముందు 10 శాతం బి. హెచ్. సి. మందుపొడిని ఎకరాకు 20 పౌనులవరకు చాళ్ళలో కొట్టాలి. చెరకును లోతైన చాలులో నాటితే మొదళ్లు బలంగా వుండి పడిపోకుండా వుంటాయి.

ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం, విశాఖ పట్నం జిల్లాలలో ఎకరాకు 100 పౌనుల

—4 వ 10 వ పేజీలో

PLAN FOR TOMORROW......TODAY!

Take a few moments to look to the future and make sure that your family is well taken care of

No matter how much or how little you save you can benefit most at

CORPORATION BANK

Where you can

Keep your money BUSY and SECURE. Your money stays busy, works hard, grows fast. Open your Savings Bank A/C soon!

The Canara Banking Corporation Ltd.

Regd. office: UDIPI. *Admn. office: MANGALORE.*

The safest Bank for the savers.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సుశాఖ, నెల్లూరు

**** టెండరు నోటీసు ****

చిత్తూరుజిల్లా - చిత్తూరు ఇండస్ట్రియల్ ట్రైనింగు ఇన్‌స్టిట్యూట్ భవనములు కట్టుటకు.

సూపరింటెండెంట్ ఇంజనీరుగారి ఆఫీసులో 20-3-1964 తేదిన ఎల్. ఎస్. ఫారములో సీలుటెండర్లు తీసికొనబడును.

టెండరు డాక్యుమెంట్లు ఖరీదు	రూ. 51—00 లు.
టెండరు డాక్యుమెంట్లు కొనుటకు ఆఖరుతేది	12-3-1964.
టెండరు ధరావతు రుసుము	రూ. 12,500/- లు.

—కె. రాజారావు,
సూపరింటెండెంట్ ఇంజనీరు, నెల్లూరు.

ఫలితాల్లోగాదు, విజ్ఞానంలో ఏపాఠశాల ముందువచ్చిందనేది ముఖ్యం

జిల్లాపరిషత్తు ఉపాధ్యాయమహాసభలో శ్రీ పి. సి.

క్రొత్తగా స్థాపింపబడిన నెల్లూరు జిల్లా పరిషత్తు ఉపాధ్యాయ సంఘానికి ప్రజాశిక్ష, పంచాయతీరాజ్య శాఖామాత్యులు డాక్టరు మర్రి చెన్నారెడ్డిగారు 14 తేది ప్రారంభో త్సవం చేసారు. నెల్లూరు జిల్లాపరిషత్తు ఆఫీసులో జరిగిన ఈ కార్యక్రమానికి శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షతవహించారు.

కావలి మల్టీపర్పస్ స్కూలు హెడ్మాష్టరు శ్రీ పి. రామస్వామిరావు మంత్రిగారికి స్వాగతపత్రం సమర్పించారు. ఉలవపాడు హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ పెద్దూరు కొండయ్య పంచరత్నాలు పఠించారు. మంత్రిగారికి ఉపాధ్యాయ సంఘం సమ ర్పించిన నివేదికలో-ఉపాధ్యాయ వృత్తికి ఉన్నత యోగ్యతలుగలవారిని ఆకర్షించు టకు తగు ఆదాయవసతులు కల్గించాలని; ఆధునిక విజ్ఞాన సముపార్జనకు సంవత్స రానికొకసారి వివిధ విషయాలపై విద్య గోష్ఠులు ఏర్పాటుచేయాలని; జిల్లాస్థాయిలో పై సంఘానికి ఒక మంచి గ్రంథాల యాన్ని ఏర్పాటు చేసుకొనుటకు ప్రభుత్వం ధనసహాయం చేయాలని కోరారు. ఉపా ధ్యాయ పెద్దకోవజావలె కోర్కెల జాబితాగా ఈ జిల్లాపరిషత్తు ఉపాధ్యాయ సంఘ నివేదిక లేకపోవడం విశేషం.

జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ నల్లప రెడ్డి చంద్రశేఖరరెడ్డి అహ్వానితులకు స్వాగతమిస్తూ, ఈ సంఘ ఆవశ్యకతను వివరించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి వ్యక్తిగతమైన కృషికంటే, సంఘాలంవల్ల ప్రయోజనం యెక్కువని నుడివారు.

మంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారు ప్రసంగిస్తూ ఉపాధ్యాయ వృత్తికి వున్నత స్థాయిలో వున్నవారు (టాప్‌మెన్) రాక పోవడానికి కారణం వారి స్వల్ప ఆదాయమే నన్నారు. ఉవృత్తిని ఆవిధంగా ఆకర్ష వంతంచేస్తేగాని అలాంటివారు రారన్నారు. పరీక్షాఫలితాల్లో ఏ పాఠశాల మొదట వచ్చిందనేది ముఖ్యంగాదని, ఎంతవిజ్ఞానం సంపాదించుకో గలిగారనేది ప్రధానమని గూడా అన్నారు. విద్యార్థుల విజ్ఞానస్థాయి పెంపొందించుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని; ఏవో కొన్ని ప్రశ్నలు సమా ధానాలు చెప్పి, వాటిని కంఠస్తం చేయించి నందువల్ల, అలాంటి విద్యార్థి బి. ఏ. డిగ్రీ పొందినా, లోకజ్ఞాన శూన్యుడవుతాడని శ్రీ పి. సి. వాక్రుచ్చారు. విద్యార్థులు రాజ కీయాలకు దూరంగా వుండాలని; ఉపా ధ్యాయులు రాజకీయాలు తెలుసుకోవచ్చు గాని, వాటిలో తలదూర్చ గూడదని వుద్బో ధించారు. ఉపాధ్యాయులు నిత్య నూతన విజ్ఞాన సంపన్నులై, విద్యార్థులను విజ్ఞాన వంతులను చేయాలని సలహాయిచ్చారు.

వాక్టరు చెన్నారెడ్డిగారు ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల నివేదికలో జీతాలవిషయం ప్రస్తావించనందుకు వారినిప్రశంసించారు. ఇలాంటి ఉపాధ్యాయ సంఘాలు వుండడం చాలమంచిదని, ఎప్పుడూ జీతనాల విష యమే మాట్లాడకుండా, తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఉపాధ్యాయు లకు సలహాయిచ్చారు. మంత్రి వర్గానికి ఉపాధ్యాయులకష్టాలు తెలుసునని, మంత్రి వర్గమంటే ప్రాణంలేని బండకాదని; ఎన్. జి. ఓ. లు, ఉపాధ్యాయులు అడిగినప్పు డల్లా 'బిచ్చాలు' వలె ఐదో ఆరో రూపాయ లిస్తే వారి కష్టాలన్నీ తీరిపోవని, సాధ్యమై

—4 వ 10 వ పేజీలో



జిల్లాపరిషత్తు ఉపాధ్యాయ మహాసభలో ఉపాధ్యాయులు

గ్రామసేవకులే నిజమైన ప్రజాసేవకులు

వీరికి శిక్షణ నిస్తున్న బాపట్లకేంద్రం కార్యకలాపాలు

శ్రీ ఇన్నా వసంత కుమార్ ఎం. ఏ.

గ్రామరాజ్య నిర్మాణమునకు వెన్నెము కలాంటివాడు గ్రామసేవకుడు అన్నమాట అందరూ తెలుసుకున్న పరమసత్యం. 1952 లో భారతదేశంలో ప్రారంభింప బడిన సమాజవికాస కార్యక్రమాలు అతి త్వరితకాలంలో గ్రామరాజ్యమును సాధిం చగలవనే ఆశను ప్రజల్లో కలిగించాయి. గ్రామాలల్లో దేశాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడానికి సరియైన ఉద్యోగులను తయారుచేయవలసిన అవసరం ఏర్పడి నది. ప్రజలదృక్పధాన్నిబట్టి మార్పులను చేయవలసివచ్చింది. గ్రామస్థులకు, ప్రభు త్వానికి సమన్వయం కుదర్చగల గ్రామ సేవకులను తయారుచేయడం సామాన్య మైన విషయంగాదు. అలాఅనుకొని నిర్మా ణాత్మకమైన కార్యక్రమాలను వదిలిపెట్ట డం మంచిదికాదు. ముఖ్యంగా నేటి ప్రజాస్వామ్య దేశంలో జరుగవలసినది ఆర్థికంగా వెనుకబడిన ప్రదేశాలను, ప్రజ లను తగినంత ప్రోత్సాహమిచ్చి అభివృద్ధి పరచడమే. అట్టి కర్తవ్యాన్ని మన భారత దేశంకూడా తప్పనిసరిగా చేపట్టింది. జాతి పిత గాంధీజీ ఆశించిన 'రామరాజ్యం' అవ తరించడానికి వాంఛిగా యూసమాజవికాస కార్యక్రమాలను మనదేశం చేపట్టింది. అట్టి కార్యక్రమాలను నిర్వహించేందుకు తగిన శిక్షణను ఉద్యోగులకు యివ్వవలసి వచ్చింది. ఆ ఉద్యోగులను పురుషులయితే గ్రామసేవకులని, స్త్రీలయితే గ్రామసేవిక లని పరిగణిస్తున్నారు. దేశంలో గ్రామ సేవకులకు, సేవికలకు శిక్షణ నిచ్చు నిమిత్తం కొన్ని కేంద్రాలు ఏర్పరచబడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లోవున్న కేంద్రాలలో ఒక టైన బాపట్ల శిక్షణకేంద్రపు కార్యక్రమా లనుగూర్చి పాఠకులకు తెలియజేయు నిమిత్తం ఈచిన్నవ్యాసం వ్రాయబడింది.

అభ్యర్థుల నిర్ణయం:

శిక్షణ పొందడానికి కొన్ని అర్హత లున్నాయి. గ్రామసేవకుల శిక్షణ పొంద డానికి కనీసపు విద్యార్హతలు: మెట్రికు లేషన్‌గాని దానికి సరియైన పరీక్షలోగాని కృతార్థులగుట. స్త్రీలవిషయంలో హ్యాతం మూడవఫారములో కృతార్థులయినవారి నుండికూడా నిర్ణయించుదురు. జిల్లాపరి షత్తులు అభ్యర్థులను నిర్ణయించి ప్రభుత్వం ద్వారా శిక్షణకేంద్రములకు పంపించెదరు. శిక్షణ కేంద్రంలో చేరిన అభ్యర్థులను మొదటి రెండుమాసములు జాగ్రత్తగా అన్నివిషయములలో పరీక్షించెదరు. శిక్ష ణకు పనికిరానియెడల వారిని పంపి వేతురు. ఇరవైఒక్క మాసములు శిక్షణ పొంది అభ్యర్థులు మూడునెలలు క్లాసు లలో శిక్షణ పొందెదరు. శిక్షణ కాలంలో ఒక్కొక్కరికి రు 65/- లు స్టైఫండు ఇస్తారు. శిక్షణ పూర్తి అయిన తర్వాత వారి వేతనము రూ 80-4-100-5-150 స్కేలులో (జిల్లా పరిషత్తు సర్వీసు) వుండును.

వ్యవసాయం, పశుపోషణలలో శిక్షణ

గ్రామసేవకులు వారి ఉద్యోగ నిర్వ హణ కాలంలో అధిక భాగం వ్యవసాయం, పశుపోషణాది కార్యక్రమాలను నిర్వ హించవలసి యున్నందున శిక్షణకాలంలో ఎక్కువ ప్రాముఖ్యతను యీ శాఖలలోనే యిస్తారు. వ్యవసాయంలో శిక్షణగరపు నిమిత్తం కేంద్రంలో వ్యవసాయ క్షేత్రం, కూరగాయలతోట, ద్రాక్ష, తీపిమామిడి, కొబ్బరితోటలు, మొదలగువాటిని ఏర్పరచి ప్రతిరోజు ఒక ప్రత్యేక శిక్షణాధికారి క్రింద కొందర్నివుంచి ఒక్కొక్కరి కృషిని పరిశీలిస్తారు. ఒక్కొక్కరికి చిన్న చిన్న ప్రదేశాలనిచ్చి, అందులో వారు ఉపన్యా సాలద్వారాగాని, మరి యితర విధంగా శిక్షణకేంద్రంలో నేర్చుకున్న విషయాలను, నిర్మాణాత్మకంగా చూపుతారు. ఎరువుల వాడకంలోను మొక్కల సంరక్షణ విధా నాలలోను, అధునిక పనిముట్లను వుప యోగించడంలోను వారి వారి తెలివినుప యోగించి తగిన ఫలితాన్ని సాధిస్తారు. అంతేగాక చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లి

—4 వ 10.వ పేజీలో

పల్లెలు

* బట్టేపాడులో తల్లీబిడ్డల చావు– అనాసముద్రంపేట కాంగ్రెస్‌వాదిమృతి
* చినక్రాక, వెలిగండ్ల మహాసభలు
* "విచారణ జరపండి: లోపాలుంటే వైదొలగుతాను" ఉదయగిరి అధ్యక్షుడు
* పచ్చవ, మాధవయ్యపాళెం శిబిరాలు

ఆత్మకూరు వార్తలు

బట్టేపాడు సమీపంలో బొగ్గేరు ఒడ్డున బట్టేపాడువాసి, గొల్లకులస్తుడు దిబ్బారు రమణయ్యభార్య, ఆతని ఒకసంవత్సరం వయస్సుగల ఆడబిడ్డ శవాలు పడివుండగా 19తేదికనుగొనబడినవి.ఆమెకు,బట్టేపాడులోని కావరమాంటున్న వెంకట్రావువల్లె వాని వుల్లయ్య అనువ్యక్తికి అక్రమసంబంధం వికృతినదని, అది తెలిసిన ఆమెభర్త బట్టేపాడులోని తనఆస్తినంతా అమ్ముకొని కుటుంబంతో కోవూరుదేవిభర్యల్ స్టేషన్‌లో కూలిపాలి చేసుకుంటూ బ్రతుకుతుండినాడని; నదరు వుల్లయ్యగూడా కోవూరుకుచేరి, ఆమెను తీసుకొని ఉత్తరాదికి వెళ్ళిపోయాడని, అది తెలిసి ఆమె సోదరుడు ఆమెను తీసుకొని పెరమనకు వచ్చాడని, 18 తేది ఇంట్లో వేడో అన్నారని ఆమె తన పెద్ద కుమార్తెను అచ్చటనే వదలి, సంవత్సరం బిడ్డమాత్రం ఎత్తుకొని బట్టేపాడుకు పోతున్నట్లు చెప్పివచ్చిందని తెలుస్తున్నది. ఆమె శవంప్రక్కన ఎండిన దబ్బా పడి వుండడాన్నిబట్టి, ఆమె–బిడ్డ ఎండిదాకాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కాబించబడుతున్నది. శవపంచాయతీ, ఆత్మకూరు పోస్టుటల్‌లో శవపరీక్ష జరిగాయి.

' ' '

అనుమసముద్రంపేట వాసి, కాంగ్రెస్ అభిమాని అయిన వులిగుమ్మయ్య 20 తేది మనుగోలుపాడుకు బండువుల ఉత్తర క్రియలకుపోయి, బావిలో స్నానంచేస్తూ ప్రమాదవశాత్తు మునిగిపోయి ప్రాణాలు కోల్పోయాడు. గున్నయ్య కాలమంది వాడు. అతని మరణానికి అనుమసముద్రంపేటలో చింతించనివారులేరు.

' ' '

ఆత్మకూరు బస్టాండు బండ్ల దోరీ విషయంలో పోలీస్ కాల యముగ్గా విచారణ సాగిస్తున్నారు. పోలీస్ ఈ వ్రద్దకు పౌరులు సంతోషిస్తున్నారు. —ఎం. ఎ. బషీర్.

కలిగిరి మహానభ

వినాయకనమితి ప్రౌఢవిద్యాపాఠ్యాయ ద్వితీయమహానభ 16 తేది కలిగిరిలో జరిగింది. విద్యాధికారి శ్రీ ఎన్. కోటిలింగం పతాకావిష్కరణం గావించారు. మధ్యాహ్నం శ్రీ పి. కాషాఖాన్ అధ్యక్షతన ప్రతినిధులసమావేశం జరిగింది. రాష్ట్ర జీవన్ను పెడరేషన్ కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్య, జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగూడాపాల్గొన్నారు. శ్రీ రామకృష్ణయ్యగారి ఎన్నికలనిధికి రూ 116 లు వసూలుచేసి ఇవ్వడం జరిగింది. నమితి ఉపాధ్యాయ యూనియన్‌కు శ్రీ పి. కాషాఖాన్ అధ్యక్షుడుగా; శ్రీ స్వామినాథన్ ఉపాధ్యక్షుడుగా; శ్రీ ఎన్. వి. రామయ్య ప్రధాన కార్యదర్శిగా; శ్రీ వి. వి. రామయ్య సహాయకార్యదర్శిగా; శ్రీ బి. డి. హెన్రీ కోశాధికారిగా ఎన్నుకోబడినారు.

—కొరవ 8-వ పేజీలో

ఒంగోలు

* కాకుటూరువారిపాళెం హత్య: 8 మంది అరెస్టు
* పొగాకు రైతుల గోడు
* కాఫీడుల నిరసనదీక్ష
* సిటికంపు హెచ్చరిక


మా విలేకరి

కాకుటూరివారిపాళెం హత్యకేసులో తొట్టెంపూడి వెంకయ్య, (వెంచయ్యకుమారుడు), తొ. వెంకయ్య (వెంకటస్వామి కుమారుడు), తొ. కోటయ్య (వెంచయ్య కుమారుడు), కోడూరు కోటిలింగం, పిడికిబి కోటయ్య, వెంకయ్య (యల్లమంద కుమారులు), పి. వెంకయ్య (వెంకటస్వామి కుమారుడు), మన్నం రాజమ్మ (యల్లమందభార్య) మీద ఐ. పి. సి. 147, 302 క్రింద చార్జిషీటు దాఖలుచేసినట్లుఅందులో 16 తేది అరెస్టుగాదింపబడిన 1, 2, 5, 7, 8 ముద్దాయిలు 17 తేది బాడిషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ ఎం. పిరయ్య చౌదరి ముందు హాజరు పరుపబడి రిమాండుకు పంపబడినట్లు తెలుస్తున్నది.

' ' '

ఒంగోలుతాలూకా ట్రేడ్‌యూనియన్

—కొరవ 8-వ పేజీలో



నెల్లూరుమండల సర్వస్వాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు డాక్టరు చెన్నారెడ్డి; శ్రీ వి. సి. సుబ్బారెడ్డి; శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారలు

నెల్లూరుజిల్లా సర్వస్వం

మంత్రులు, కవులు, పండితుల ప్రశంస

నెల్లూరు జిల్లాపరిషత్‌భవనంలో 14 తేది ఉదయం "నెల్లూరుజిల్లా సర్వస్వం" అనే ఉద్గ్రంథాన్ని ఘనాళికామంత్రి శ్రీ చెన్నారెడ్డి ఆవిష్కరించారు. ఆవిష్కరణ సభకు శ్రీ వి. సి. అధ్యక్షత వహించారు. దాదాపు 1300 పేజీలగ్రంథమయింది. దీని అసలుపేరు "విక్రమసింహపురి మండల సర్వస్వము". వెల 30 రూ పాయలు మాత్రమే!

ఒక దిన్నదిండు ప్రమాణంలోవున్న ఇంతపెద్దవుస్తకం– శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు తమ దీర్ఘోపన్యాసంలో చెప్పినట్లు పిక్కించతగిందేగాని, పని పించతగిందికాదు. ఆకారగౌరవంతోపాటు, విషయగౌరవంగూడా లేకపోలేదు.

ఈ సర్వస్వనిర్మాణానికి శ్రీ ఆనం సంజీవరెడ్డి, శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి 'త్రైమోలు'గావుంటే; శ్రీ ఎ. ఎస్. కృష్ణమూర్తి ప్రభృతులు సూత్రధారులుగావుండి నిర్వహించారు. సంపాదకవర్గమంటూ ఒక పెద్ద లిస్టువుంది. ముఖ్యసంపాదకులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి. సంపాదకవర్గ సభ్యులు– శ్రీయుతులు ఎ. ఎస్. కృష్ణమూర్తి, డాక్టరు శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, బి. గురవారెడ్డి, ఎస్. గోపాలకృష్ణయ్య, పి. బాలుమహాజనికామశర్మ, యం. రామిరెడ్డి (పి. ఆర్. ఓ.), కేసరి సుందరరామశర్మ, బండి గోపాలరెడ్డి. పేరుకు కొందరు, అలంకారానికి మరికొందరు, అర్భాటానికి మరికొందరు సంపాదకవర్గంలో యిరుక్కున్నారు. అసలు పని చేసిందిమాత్రం శ్రీ ఎస్. యస్. కృష్ణమూర్తిగారొక్కరే. అయనకృషి చూడిన వారికి ఇది నెల్లూరునర్వస్వమా లేక కృష్ణమూర్తినర్వస్వమా అనిపించింది. అయన పాపం తన సర్వస్వంగాపనిచేసి, దీనికి రూపునేలలు తిర్చిదిద్దారు. ఎట్టయితేనేమి, సంపాదకవర్గంలోని వారందరికీ పుణ్యాలు వలు శ్రీ చెన్నారెడ్డి చేతమిమగా బహూకరింపబడ్డాయి.

హరిహరనాథునికి అంకితమిచ్చిన పద్యాన్ని పఠిస్తూ శ్రీ మాబర్ధ రామకృష్ణయ్య దీనిని నెల్లూరుకు సంబంధించిన విజ్ఞానవిషయ సర్వస్వమన్నారు.

వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి మాట్లాడుతూ – నెల్లూరును గురించి పరిశోధనజరిపే విజ్ఞానువులకు మంది 'రెఫరెన్సు' వుస్తకంగా వినియోగపడుతుందని కొనియాడారు. జిల్లాలో ప్రతి సంస్థవద్ద వుండాల్సిన వుస్తకమని సిపారసు చేశారు.

"సంపాదకవర్గ సభ్యుల ప్రతినిధి"గా శ్రీ బి. గురవారెడ్డి మాట్లాడినారు. అయితే అయన ఉపన్యాసం 'సంపాదకవర్గసభ్య ప్రాతినిధ్యం' అణుమాత్రమైనా పుణికిపుచ్చుకోలేకపోయింది. కనీసం కళాశాల ఉపన్యాసకుని స్థాయికి తగినవట్టయినా లేదు. 'మేమేంచేస్తే అది ఘనకార్యం' అన్న ధోరణిలో వున్న అయన ఉపన్యాసంలో మచ్చుకు ఒకవాక్యం–"...మేం ఇష్టంవచ్చినట్లు నెల్లూరుమండలంతిరిగాము. స్వేచ్ఛగా ఖర్చుపెట్టాంబ్రాహ్మణార్థం..." "సంపాదకవర్గం' ఎదుక్కొన్న సాధకబాధకాలేమిటో అయన ముచ్చటించక పోవడం కొరతగానే వుండింది.

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి మాట్లా

—కొరవ 8-వ పేజీలో

కూనిరాగాలు...

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆ ★★★ 'లోకలిస్టు' ◆◆◆◆◆◆◆◆

★ వెంకటగిరి పుస్తక జీవసమాధి
★ చిత్తశుద్ధిలేని శివపూజలెందుకు?

ఐవ్వడంటే అక్షరాస్యునిపై ఉద్వతంగా వుస్తకాలీచ్చి పడుతుండడంచేత అక్కడక్కడా చిన్న చిన్న ఇంటింట గ్రంథాలయాలు వెలుస్తున్నాయికాని, పూర్వపు రోజుల్లో అయితే పూర్ణకుంభాలు వెలికినా మచ్చుకొక గ్రంథాలయమైనా వుండేది కాదు.

'వుస్తకాలు ప్రపంచాన్ని పరిపాలిస్తాయ'ని ఒక లోకోక్తి. నిజానికి సుశిక్షితులైన పౌరులు తయారయ్యేది గ్రంథాలయాల్లోనే. చదవదృష్టవశాత్తు మనం ఈ సత్యాన్ని ఇంకా గ్రహించలేకున్నాం. మన వుస్తకాలు పోలెడు విదేశీయులు దండయాత్రల్లో కొల్లగొట్టుకొనిపోయి వాళ్లవాళ్ల దేశాల్లో ప్రదర్శనకు న్నారు. ఫ్రెంచ్‌లో, ఫ్రాంసులో, గ్రీసులో, జర్మనీలో వగైరా అనేకబోట్ల మన తాటాకు వుస్తకాలు నేటికీ దోశెడున్నాయి. లండన్‌లోవున్న మన వుస్తకాల వ్యవహారం మనదేశానికి ఇంకా ఒకనమస్కారాన్నే పీకంపేసుకొని కూర్చుంది.

ఇంతకూ ఈ వుపోద్ఘాతం ఎందుకయ్యా అంటే–మొన్నీమధ్య హైద్రాబాద్ పండిత మిత్రుడొకాయన హఠాత్తుగా నెల్లూరులో దిగాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు కారతం 'ఎడిట్' చేస్తున్నారుకదా, అంచనని దేశంలోవున్న వివిధ ప్రతులు పరిశోధించేనిమిత్తమై వెంకటగిరి సంస్థానం లైబ్రరీలో ఏమైనా దొరుకుతాయేమోనని వచ్చారాయన. సరే, వెంకటగిరి వెళ్లొచ్చిం తర్వాత అడిగాను అయన్ను. కళ్లనీళ్లుపెట్టుకొని చెప్పాడు–"నాకు కావల్సిన అనేక వుస్తకాలు అక్కడ లభ్యమయ్యాయి. కొన్ని అక్కడేవుండి గబగబా చదివి నోట్సు తీసుకొన్నాను. అయితే నా కాళ్ళంతా ఎక్కడంచే చాల వుస్తకాలు క్రిమిదష్టమై చెదలు పట్టి శిథిలావస్థలోవున్నయి. కొన్ని అప్పుడే పనికిరాకుండా పోయాయి. ఇంకొన్నా ట్లుంచి అనలు పూర్తిగా పనికిరాకుండా పోతయి. ఈదేశం పౌర్యాగ్యస్థితినిచూసి నాగుండె చెరువైపోతున్నది. వాటినికాపాడే నాధుడిప్పుడా సంస్థానంలో ఎవరూ లేనట్టుగానేవుంది." అని వాపోయాడు.

పూర్వకాలంలో పూండ్ల రామకృష్ణయ్య (అప్పటి వెంకటగిరిరాజా అప్తుడే) 'అముద్రితగ్రంథ చింతామణి' ద్వారా నెల్లూరు నుంది అనేక అముద్రిత గ్రంథాలు వెలువరించారు.

కుమార రాజాగారూ! విన్నాడుకదూ, ఆ పండితమిత్రుని భాష. అట్లా నాశనం కావల్సిందేనా ఆ వుస్తకాలు?బాబూ,దుమ్ము, చెదలుపట్టి అట్లా క్రుమ్గిపోవలసిందేనా? ఈ వుస్తకాలకు మోక్షం ప్రసాదించమని మాజీ కళెక్టరు శ్రీ రాజగోపాల్ కుమార రాజాగారికి పలుపత్రాలు వ్రాశాడట.

యువరాజసోదరులకు నా దొక్క మే మనవి. ఎన్నాళ్ళనుండో నెల్లూరు ప్రజల జ్ఞానదాహాన్నితీరుస్తున్న పురాతన గ్రంథాలయం 'ప్రొగ్రసివ్ యూనియన్' వారిది వుంది. ఆ వుస్తకాలను బూజుదులిపించి యిక్కడకుచేర్చితే జ్ఞానదానంచేసిన వాళ్లవుతారు.

—కొరవ 11-వ పేజీలో

Phone No : 395.

రాజ్ ఆటోమొబైల్స్

DEALERS IN

AUTOMOBILE REPAIRINGS & MANUFAGTURERS

178, రైల్వే ఫీడర్‌రోడ్డు—నెల్లూరు.

మీ ట్రాక్టర్లకు ట్రైలర్లు, యితర పరికరములు, నట్లు, బోల్టులు చెప్పిన సమయానికి, సరసమైన వెలతో, దాలాకాలము మనునట్లు తయారుచేసి యివ్వడం మా ఆశయం.

మీ భవనాలకు అందమైన అధునిక నమూనాలో యినుప కిటికీలు - యినుప గేట్లు - ట్రస్సులు మీరు కోరిన పద్ధతుల్లో వెల్డింగుచేసి యివ్వబడును.

కీ. శే. దువ్వూరి లక్ష్మీనారాయణారెడ్డి

ద్వితీయ స్మారకదినం

నాయుడుపేట (సువర్ణముఖి దిగ్బంధవద్ద) నదీతీరమున

15-3-64 తేది ఆదివారం

సాయంకాలము 4 గంటలకు జరుపుదురు.

బంధుమిత్రులు యీదే ఆహ్వానముగా భావించి కార్యక్రమమునందు పాల్గొన కోరుతున్నాము,

—మిత్రులు: వి. రాజారాం.

నెల్లూరు నలుచెరగుల్లో

విమర్శకుడు

కలిచేడులో కాలేజి: మైకా కార్మిక సంక్షేమ సంఘ తీర్మానం

25వ తేది కలెక్టరు శ్రీ ఎం. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మైకాకార్మిక సంక్షేమ నిధి సలహాసంఘ సమావేశం; జిల్లా పరిషత్తు చేర్మెను, సంఘ ఉపాధ్యక్షుడు అయిన శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, దాదాపు 24 లక్షల రూపాయలుగావున్న సంఘ నిధులనుండి 7 లక్షల ఖర్చుతో కలిచేడులో ఒక కళాశాలను నెలకొల్పవలసిందిగా చేసిన సూచనను; ఏకగ్రీవంగా ఆమోదించింది.

గూడూరు కళాశాల స్థాపనకు చిరకాలం నుండి కలలుగంటూ, కృషి చేస్తూ, ఆటంకాలు అగాథంగాలమధ్య అవిశ్రాంతంగా మున్ముందుకు వెళ్లి వస్తున్న శ్రీ చంద్రశేఖరరెడ్డి, తన కృషి సాఫల్యానికి, ఈ ప్రత్యామ్నాయ సూచనను చేయడం, కమిటీచేత ఆమోదింపజేసుకోవడం అభినందనీయం. శ్రీ చంద్రశేఖరరెడ్డిగారి కార్యచతురతకు, వ్యవహారకుశలతకు ఇదొక చిన్న నిదర్శనం.

కళాశాల స్థాపనకు కలిచేడు ఎంత మాత్రం తగుతుందనే సందేహం మాకున్నది. కలిచేడు మైకా గనుల కేంద్రం. అది అభివృద్ధి చెందుతూ, కార్మిక జనాభాతో కళకళ లాడుతుంటుంది. ఒక్క నెల్లూరులోతప్ప, జిల్లాలో మరెచ్చటాలేని సకల సౌకర్యయుతమైన బేస్‌హాస్పిటల్ ఇచ్చటున్నది. అవిధంగానే కార్మికులకొరకు మరికొన్ని సౌకర్యాలు వున్నవి. అంతమాత్రాన అది విద్యాకేంద్రం కాదగివుంటుందా? అనేది ప్రశ్న. సిటీ సౌకర్యం, ఆరోగ్య సమస్య యివన్నీ కూడా ఈ సందర్భంలో పరిశీలించదగిన అంశాలు.

కలిచేడుకంటే, కళాశాలకు అన్ని విధాల గూడూరు కేంద్రస్థానం, సౌకర్యమైన ప్రదేశం. కలిచేడు గనులప్రాంతమైతే, గూడూరు మైకాపరిశ్రమకంతటికీ కేంద్రస్థానం. మైకాకార్మిక సంక్షేమనిధి గనులప్రాంతంలో, గనుల కార్మికులకు ఉపయోగపడకూడదనే నిబంధనతో లక్షలాదిధనం సద్వినియోగంగావుండా, నిరుపయోగంగా మూల్గుతుండడం వాంఛనీయం కాదు. కలిచేడయినా, గూడూరయినా మైకాప్రాంతమే. మైకాకార్మికులు చదువుకొనుటకు కలిచేడయినాఒకటే, గూడూరయినాఒకటే. గూడూరులో అయితే మైకా గని, ఫ్యాక్టరీకార్మికులతోపాటు, ఆ చివి జాబుచెందిన అన్నివర్గాలవారికీ వుపయోగపడుతుంది. కళాశాలఅభివృద్ధిదృష్ట్యా, దాని ఎహోటి ప్రయోజనదృష్ట్యా గూడూరే తగినస్థలం. మైకాగనికార్మిక సంక్షేమనిధి నిబంధనలు దీనికిఅడ్డువచ్చేట్లుంటే; డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారివంటి నాయకులనుపట్టుకొని, ఆ నిబంధనను సడలింపజేసుకునేకృషికి గడంగడం బాగుంటుంది. ఇచ్చటి మైకాకార్మిక సంక్షేమనిధిసంఘం అవిధంగా తీర్మానించి, రాష్ట్రప్రభుత్వం చేత సిఫారసుచేయించి, ఢిల్లీలో ప్రయత్నించడం అవసరం. కళాశాలఅనేది శాశ్వతమైనది. ఈనాడు ఒకరోటచెల్లి, మరునాడు ఇంకొకచోటుకు మార్చేదిగాదు. కేంద్రమంత్రిని కొసుకవచ్చి కలిచేడు—గూడూరు రెంటినిచూపి, కళాశాలకు ఏది తగినచోటో నిర్ణయించమని వారికే వదలితే, వారు గూడూరును తప్పక ఎన్నిక చేయగలరు. కలిచేడు కళాశాలస్థాపనలో కేంద్రప్రభుత్వఆమోదానికై కృషి చేయసంకల్పించిన శ్రీ చంద్రశేఖరరెడ్డిగారిని, గూడూరు విషయం ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాము. రాజ్యాంగముఖ్యసూత్రాలనే మార్చివేస్తున్న కేంద్రప్రభుత్వానికి, ఈ నిబంధనను —అధికప్రయోజనదృష్ట్యా— సడలించడం అంత పెద్దపనిగాదు.

ఏ పరిస్థితుల్లోనైనా కళాశాలస్థాపనకు గూడూరును కేంద్రం ఆమోదించకుంటే; కలిచేడులో నెలకొల్పబోయేది రెసిడెన్షియల్ కళాశాలగా వుండవలసివుంటుంది.

గూడూరు కాలేజి కృషి

మైకా కార్మిక సంక్షేమనిధి సలహా సంఘం కలిచేడులో కాలేజి నెలకొల్పుటకు తీర్మానిస్తే; యువకుల అధ్వర్యాన ఏర్పడిన సంఘం గూడూరులో ఈ జూలైలోనే కళాశాల నెలకొల్పుటకు విశ్వప్రయత్నం చేస్తున్నది. శ్రీ మారంరెడ్డి రామరాఘవరెడ్డి అధ్యక్షుడుగా; శ్రీ బొద్ద బావ్కరరెడ్డి కార్యదర్శి-కోశాధికారిగా; శ్రీయుతులు పొన్నలూరు శ్రీనివాసులురెడ్డి, నెలబల్లి సుబ్బారెడ్డి, కోడూరు సుబ్బరామరెడ్డి, డాక్టరు సుంకర రామచంద్రరావు, మహమ్మద్ గౌస్‌మొహిద్దీన్ సభ్యులుగాగల గూడూరు కాలేజికమిటీ కొద్దిరోజులలోనే రిజిష్టరు కాబోతున్నదట. ఇంతవరకు 3 లక్షల రూపాయల వాగ్దానాలు జరిగాయని, కొరవగూడా సేకరించి ఈ జూలైలోనే కళాశాలను నెలకొల్పగలమనే విశ్వాసం కమిటీకి సంపూర్ణంగా వున్నదని తెలుస్తున్నది. ఈ యువకులకృషి నిర్విఘ్నంగా కొనసాగి, సఫలీకృతం కాగలదని ఆశిస్తున్నాము.

గూడూరు కళాశాల కమిటీకృషి, మైకా కార్మిక సంక్షేమ నిధి ధనసహాయము మేళవించి, గూడూరులోనే కాలేజి నెలకొనే అవకాశం కలిగితే సంతోషంగా వుంటుంది.

సాహిత్య అకాడమీ: గోపాలరెడ్డిగారికి విజ్ఞప్తి

ఆరేళ్లనిండిన ఆంధ్రసాహిత్య అకాడమీకి ఈతూరికూడా డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారే అధ్యక్షులయ్యారు. ఇన్నాళ్లూ కేంద్రమంత్రిగా రాజకీయ కార్యక్రమ వ్యవహారాల్లో నిమగ్నులై వుంటుండిన శ్రీ గోపాలరెడ్డిగారికి ఈతూరిఅకాడమీ కార్యక్రమ వ్యవహారాల్లోఅధికకాలాన్ని వినియోగించి ప్రత్యేక శ్రద్ధాసక్తులతో కొంత గణనీయమైనకృషి చేయుగలిగే అవకాశం లభించింది. పొట్లాడుకునే అలవాటుకు లోబడ్డ పండితులకు వదలకుండా, సూత్రాలను తనచేతిలో పెట్టుకొని కార్యభారాన్ని శ్రీ గోపాలరెడ్డిగారే నిర్వహించవలసిన అవసరం.

ఈ సందర్భంలో శ్రీ గోపాలరెడ్డిగారికి మేమొక విజ్ఞప్తి చేస్తున్నాము.

సాహిత్య అకాడమీ గుర్తింపును పొందిన సాహిత్య సంస్థలు అనేకం నామమాత్రమైనవిగానే వుంటున్నవి. అయినా వాటి తరఫున వచ్చే అభ్యర్థులు అకాడమీలో పీఠంవేసుకొని కూర్చొంటున్నారు. కొన్ని జిల్లాల్లో 'గుర్తింపు' దానికి సాహిత్య సంస్థలే లేకపోవటం అభ్యర్థులు లేరు.

ఉదాహరణకు "నెల్లూరు ప్రాగసివ్ యూనియన్" వున్నది. పురాతనమైన సంస్థ. పేదంవారి నాటినుండి సాహిత్య చైతన్యం వున్నసంస్థ. కేవలం గ్రంథాలయ నిర్వహణమేకాదు ఈ సంస్థ చేస్తున్నది. ప్రతియేటా కవిత్రయ జయంతిని ఏర్పాటు చేస్తూ సదస్సులో పాల్గొన్న పండితులకు. పారితోషికమిచ్చి సన్మానిస్తున్న సంస్థ ప్రతియేటా కవికోకిల జయంతిలో శాస్త్రగ్రంథ రచయితలకు ద్రవ్య బహుమతి సభలనుకూడా నిర్వహిస్తున్న సంస్థ. ఇంకా సంవత్సరం పొడుగునా అనేక సాహిత్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నసంస్థ. వీటన్నిటికీ తగిన ఆర్థిక వనరులను ఏర్పాటు చేసుకొన్నసంస్థ. ఈ మాత్రం చైతన్యమూ లేని సాహిత్య సంస్థలను సైతం గుర్తించి సభ్యత్వమిస్తుండగా ప్రోగ్రెసివ్‌యూనియన్ సభ్యత్వానికి నోచుకోకపోవడం శోచనీయం. అలాటి సభ్యత్వమూ, గుర్తింపూవుంటే ఈ యూనియన్‌వారు మరిన్ని కార్యక్రమాలను నిర్వహించుటకు అస్కారమూ, వుత్సాహమూ వుంటుంది. ఇట్లా జిల్లా స్థాయిలో చైతన్య విలసితమైన సాహిత్య సంస్థలవుట్టుకకూ, నిర్వహణకూ, అజమాయిషీకి అకాడమీ బాధ్యతవహించడంకూడాఅభిలషనీయం. డాక్టరుగోపాలరెడ్డిగారికి ప్రత్యేకంగా ఈ విజ్ఞాపన చేసుకొంటున్నాము. అకాడమీ నిబంధనలను సవరించేందుకై ఏర్పాటిన వుపసంఘం దీనిని గూడా గుర్తించడం బాగుంటుంది.

కనుపూరుకాల్వకు 15 లక్షలు

1964-65 బడ్జెటులో కనుపూరు కాల్వకు 15 లక్షలు కేటాయించబడింది. కోటిరూపాయల ఈ స్కీముకు ఈవిధంగా స్వల్ప కేటాయింపులు జరిగితే ఇది నాల్గవ ప్రణాళికాంతానికైనా పూర్తిఅవుతుందనే నమ్మకంలేదు.

లారీలు పట్టుబడినవి

పాతబ్రహ్మంగూడా లేవి ఇవ్వాలనేపద్ధతి దొంగరవాణాను బాగా ప్రోత్సహిస్తున్నట్లున్నది. కోవూరు గ్రెయిన్‌పర్చేజింగు తాసిల్దారు శ్రీ దస్తగిరి, ఆహారశాఖ అసిస్టెంటుడైరెక్టరు వగైరాలు గతవారంలో కడపకు ధాన్యం, బియ్యంతో ప్రయాణం చేస్తుండిన 6 లారీలనుపట్టుకొని; 40 శాతం ప్రభుత్వ దామాషా యిచ్చివేసినతర్వాత వదలిపెట్టారట. 'దొరక్కుంటేదొర. దొరికితే దొంగ' అనే పద్ధతి దొంగరవాణాను, అవినీతిని యెక్కువగా పెంచుతుంది; ప్రోత్సహిస్తుంది.

గతవారంలో ఒక్కరోజు లేవితో నిమిత్తంలేకుండా మద్రాసుకు 4000 బస్తాలకు వుదారంగా పర్మిట్లు యివ్వబడి, అవసరం తీరినతర్వాత నిల్పివేయబడినవట. నోరుగలిగిన మద్రాసు ఏ పనైనా చేయించుకో గల్గుతుందిగదా!

ప్రభుత్వం నిర్ణయించిన ధాన్యంధరకంటే బియ్యంధర అకాశాన్నంటే ప్రమాదం కనుపిస్తున్నది. సంవత్సరం మొదలు-చివర ధాన్యం ధరలలో పెద్దతేడా లేనివిధంగా ముందే ధర నిర్ణయించగలిగితే తప్ప, ఈ సమస్య పరిష్కారంగాదు; ప్రతంకు ఈ అగచాట్లు తప్పవు. మంత్రులందరూ మేమూ రైతులమేనంటారు. తమ ప్రభుత్వం ఉండేది రైతులకొరకేనంటారు. కాని పేద మధ్యతరగతి రైతు ధాన్యానికి పుట్టి రూ 300 లు వస్తే, పెద్దరైతు ధాన్యానికి రూ 45 వస్తున్నది! ఈ వ్యత్యాసం పోయేవరకు రైతుపై ప్రభుత్వానికి అభిమానమున్నదని నమ్మలేము.

దామరమడుగు కేసు: హైకోర్టు త్రోసివేత

28-10-61 తేది తనభార్యను, అన్న కుమార్తెను విషప్రయోగంతో హత్యజేసినాడనే ఆరోపణతో, దామరమడుగువాసి, బలిజకులస్థుడు మారం కృష్ణయ్యకు నెల్లూరు అడిషనల్ సెషన్స్‌జడ్జి విధించిన శిక్షతీర్పును, అప్పీలులో రద్దుచేస్తూ హైకోర్టు తీర్పుచెప్పింది.

ఈఅప్పీలు మొదట హైకోర్టులో న్యాయమూర్తులు శ్రీ జగన్మోహనరెడ్డి, శ్రీ వెంకటేశంగార్లముందు విచారణకు రాగా; కృష్ణయ్యచేసింది 'తడిగుడ్డతో గొంతుకోసిన ఘోరనేరమని, దీనికి ఉరిశిక్ష యివ్వదగియున్నదని అభిప్రాయపడుతూ, శిక్షను ఎందుకు పెంచకూడదో' నోటీసు యిచ్చారు.

దానిపై ఈకేసు న్యాయమూర్తులు శ్రీ సుబ్బారావు, శ్రీ చంద్రశేఖరశాస్త్రి గారల విచారణకువచ్చింది. వీరు విచారించి; ఉనేరం ముద్దాయి ఉంపుడుకత్తెగాని, లేక అతనితో సంబంధమున్న అతని మేనకోడలుగాని, లేక ఇతరులుగాని చేసే అవకాశమున్నదని చెబుతూ, ముద్దాయికి సందేహఫలితాన్నిస్తూ, అతనిని విడుదలచేస్తూ తీర్పుచెప్పారు.

ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటరు పక్షంగా శ్రీ పి. పద్మనాభరెడ్డి; ముద్దాయి పక్షంగా శ్రీ వి. రాజగోపాలరెడ్డి వాదించారు.



పొదలకూరులో ప్రణాళికామంత్రి డాక్టరు చెన్నారెడ్డి. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి, పొదలకూరు సమితి అధ్యక్షుడు శ్రీ కాకాణి రమణారెడ్డి గారలనుగూడా చిత్రంలో చూడవచ్చు.

ప్రభుత్వంచే ప్రయోగాత్మక మైకాగని

మైకాసంఘాలు, మైకాగని యజమానులు చాలకాలంనుండి కోరుతున్నట్లు, ప్రయోగాత్మకంగా ప్రభుత్వం ఒక మైకా గనినిచేయువిషయమై, 24 తేది గూడూరు మైనింగు ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన గనుల శాఖ అధికారుల, మైకాగని యజమానుల సమావేశంలో చర్చించబడి; 6 లక్షల రూపాయల పెట్టుబడితో ఒకగని పనిని ప్రభుత్వం చేపట్టుటకు నిర్ణయించబడింది. గనులు, భూగర్భశాస్త్రడైరెక్టరు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత వహించారు. భారత భూగర్భశాస్త్ర పరిశోధన శాఖ ఆంధ్రఅధికారి శ్రీ సేన్, మైన్స్ డిప్యూటీడైరెక్టర్ శ్రీ రంగశాయి, కృష్ణా మైనింగుకంపెనీఅంజనీరు శ్రీ ప్రసాదరావు, దక్షిణభారత గనియజమానులసంఘ కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. రెడ్డి, శ్రీ బందువుల కృష్ణమూర్తిగారలు వుపన్యసించారు. ప్రభుత్వము ప్రాథమికదశనుండి గని పనిని నిర్వహించాలని గనియజమానులు చేసిన విజ్ఞప్తికి; భూగర్భశాస్త్ర పరిశోధనశాఖ యింకా పూర్తి కాలేదని, అదిపూర్తియై యిచ్చ పెట్టుబడి జనిపాలున్నవేది తెలియనిదే, ప్రభుత్వం అవిధంగా ప్రాథమికదశనుండిచేయుటకు పూనుకోలేదని తదితరులు జవాబుచెప్పారు.

బుచ్చిరెడ్డిపాలెం పరిషత్ బడ్జెటు సమావేశం

ఈనెల 18 తేది జరిగిన నెల్లూరు జిల్లా పరిషత్ బడ్జెటు సమావేశంలో పరిషత్ బడ్జెటు ఏకగ్రీవంగా ఆమోదించబడింది. పరిషత్ అధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతవహించారు. కార్యదర్శి శ్రీ సూర్యనారాయణగారు బడ్జెటు నివేదికనుచదివారు, అంతే! బడ్జెటుసమావేశం ముగిసిందన్నారు, ఏకగ్రీవంగా ఆమోదించబడిందన్నారు. సభ్యులు వుపన్యాసాలులేవు, చర్చలులేవు. సభ్యులే చర్చించనప్పుడు ఇక మేము బడ్జెటును గురించి చర్చించడమెందుకు? ఇనా ఒకచిన్న విషయం. ఈ సంవత్సరం బడ్జెటులో అకర్షణీయమైన అంశం – నెల్లూరు జిల్లానుగురించి ఒక డాక్యుమెంటరీ చలన చిత్రాన్ని నిర్మించడానికై రు. 20,000 లు కేటాయించారు. బావుల సప్లై కింద రు. 14.30 లక్షలు; మైనర్ ఇరిగేషన్ పథకాలకై రు. 7 లక్షలు; కొత్త రోడ్ల నిర్మాణానికి రు. 8.46 లక్షలూ కేటాయించారు. రోడ్లు, చెరువుల రిపేర్లకై అదనంగా రు. 7.94 లక్షలు కేటాయించారు.

శ్రీ పద్మనాభరావు

గూడూరులో 'హిందూ' విలేఖరిగా పనిచేస్తుండి సమర్థతతో, సహృదయంతో, శ్రమించి పనిచేసేగుణంతో ఆ సంపాదకుల అభిమానానికి పాత్రుడై, హైదరాబాదు విలేఖరిగా ప్రమోషన్‌పొందిన యువకుడు శ్రీ బి. పద్మనాభరావు, అనతి కాలంలోనే 'హిందూ' ఢిల్లీ ఆఫీసుకు పంపబడడం మాబోటి మిత్రులకు ఆనందాతిశయాన్ని కల్గిస్తున్నది. శ్రీ పద్మనాభరావు ఢిల్లీలో ముఖ్యంగా సుప్రీంకోర్టు విలేఖరిగా వుంటారు.

పత్రికా ప్రపంచంలో విశేష గౌరవ స్థానంగల 'హిందూ'లో వుద్యోగాన్ని పొందగలగడమేగాక, వారి విశ్వాసానికి పాత్రుడుగావడం, అతిత్వరలోనే ఒక్కోమెట్టు పైకి ఎక్కడం శ్రీ పద్మనాభరావు అదృష్టం. శ్రీ పద్మనాభరావుకు మా అభినందనలు.

రైలుక్రింద చావులు

ఉస్మాన్‌సాహెబుపేట వాసి, క్షత్రియ కులస్తురాలు, ఏడుమాసాల్క్రితం వివాహమైన రామసుబ్బమ్మ అను యువతి సోమవారం ఉదయం నెల్లూరు దక్షిణ క్యాబిన్ వద్ద జి. టి. క్రింద పడగా, వెంటనే హాస్పిటల్‌కు చేర్పించారని, అరోజు మ 12-30కు ఆమె మరణించిందని తెలుస్తున్నది.

⁝ ⁝ ⁝

22 తేది నార్త మోపూరు వైశ్యుడు, పాతికేళ్ళ యువకుడు కె. వెంకటేశ్వర్లు అనే మరొకవ్యక్తికూడా రైలుక్రిందపడి మరణించాడు.

⁝ ⁝ ⁝

తిరుత్తని వాస్తవ్యుడు, 20 ఏండ్ల యువకుడు వి. సుభాస్‌చంద్రబోస్ 25 తేది రైలుక్రిందపడి విగతజీవుడయినాడు. అతను ఇచ్చట కెందుకొచ్చాడో తెలియదు.

ఇటీవలలో ఈమధ్య రైలు చావులు ఎక్కువగానే వుంటున్నవి.

సానుభూతి

స్టోన్‌హౌస్‌పేట వైశ్యవ్యాయామసంఘ అధ్వర్యాన, శ్రీ చుండూరు కన్నయ్యశెట్టిగారి పర్యవేక్షణలో, మునిసిపల్ చేర్మన్ శ్రీ పేరూరు లక్ష్మణగుప్తగారి అధ్యక్షతన జరిగినసభలో దివంగతులైన వసుమర్తి వీరభద్రస్వామిగారి సేవలనుగూర్చి, నిరాడంబరతనుగూర్చి శ్రీయుతులు కొల్లా సత్యనారాయణగుప్త, పైడా సుబ్బరామయ్యశెట్టి, అప్పల ఆంజనేయులుగుప్త, ఎలిశెట్టి సుబ్బరాయులు వుపన్యసించారు. వారి ఆత్మ

—కొరవ 7.వ పేజీలో

శిస్తు సత్యాగ్రహం

* నెల్లూరులో స్త్రీల సత్యాగ్రహం
* అనంతరామయ్య, రామకోటయ్యల అరెస్టు
* కావలిలో హరిశ్చంద్రారెడ్డి నాయకత్వం
* 5 తేది నుండి స్వతంత్రపార్టీ ఉద్యమం

నెల్లూరు కమ్యూనిస్టుల అదనపు భూమి శిస్తు సత్యాగ్రహంలో 27 తేది నూతన పరిణామం కలిగింది. సత్యాగ్రహాన్ని నిర్వహిస్తున్న 'కుడి' నాయకులు శ్రీ వేములపాటి అనంతరామయ్య, శ్రీ వరుసూరు రామకోటయ్యగారలు దేశరక్షణ చట్టంక్రింద అరెస్టు గావింపబడి, రిమాండుకు పంపబడినారు. సత్యాగ్రహపద్ధతిలోగూడా నిన్న క్రొత్తమార్పు ప్రవేశపెట్టబడింది. ఇంతవరకు పురుషులుమాత్రం పాల్గొంటున్నది, నిన్న స్త్రీలనుతెచ్చి రంగంలో నిలిపారు. అందులో అనంతరామయ్య, రామకోటయ్య అర్ధాంగులుగూడా వున్నారు. స్త్రీలలో అత్యధికభాగం నెల్లూరు పింగాణి ఫ్యాక్టరీ కార్మికులు. వీరందరూ దాదాపు 60 మందిదాకావుండినారు. బ్యాండువాద్యాలతో, ఎర్రజండాలతో, కమ్యూనిస్టు నినాదాలతో పూరేగింపుగా కలెక్టరాఫీసుకు చేరుకున్న ఈ సత్యాగ్రహబృందం ముందు గేటువద్ద; ఆఫీసుకు దక్షిణవైపు వున్న మూడు మార్గాలకు చేతులు చేతులుకలిపి అడ్డుగోడలు కట్టారు. ఆడవాళ్ళకు సహాయంగా (ఎంత కమ్యూనిస్టు ప్రేరితులైనా వారు అబలలేగదా!) మగ కమ్యూనిస్టులు నిల్చారు. పేరు స్త్రీలదైనా ప్రదర్శనభాగమంతా పురుషులదిగానే కనబడింది. శ్రీ రామకోటయ్య సతీమణిగారుమాత్రం విడువలలేకుండా నినాదాలిస్తూనేవుండినారు.

సత్యాగ్రహులు స్త్రీలుకావడంవల్ల కాబోలు వుద్యోగులు వారిని నిరోధించిపోవటంగాని, పోలీసులు వారిని అడ్డం తొలగింపటంగాని ఇబ్బందిగా వుండినట్లు కనబడింది. ఆడవారి విషయం ఎట్లున్నా పోదలచినవారికి మగ వాలంటీర్ల అల్లరి ఎక్కువగా వుండినది. అక్కడే ఎర్రటోపీల (కాకిటోపీలుకాదు) పోలీస్ నిస్సహాయతగూడా స్పష్టంగా కనబడింది. పాపం! కొందరు వుద్యోగులు ప్రదర్శకులచే ముట్టుముట్టబడి, తామిగా తోసుకొనిపోలేక, పోలీసులసహాయంపొందలేక, వెనుదిరిగిపోవడం ఈ విలేఖరి చూడాడు. అసిస్టెంటుకలెక్టరువంటి వున్నతోద్యోగులే సత్యాగ్రహులచే నిరోధింపబడితే, ఇక చిన్న గుమాస్తాలకేంది!

నిన్నగూడా అరెస్టుల ప్రశ్న వుదయించి వుండేదికాదు. కాని అసిస్టెంటు కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్, హుజూర్ సిరస్తదారు శ్రీ నాగభూషణరావుగారలు ఆఫీసుకు పోకుండా అడ్డగింపబడినారు; ఎంతచెప్పినా వినలేదు; కడకు ఆ మర్షణలో శ్రీ వేణుగోపాల్ చొక్కా గూడా చినిగిపోయింది. పరిస్థితి విషమించేవరకు పోలీస్ అనంతరామయ్య, రామకోటయ్యగారలను అరెస్టుచేయక తప్పినట్లులేదు. అరెస్టు చేయనప్పుడు 'మమ్మలను అరెస్టు చేయండి' అని కాకాలాడిన వాలంటీర్లు, నిన్నమాత్రం 'విడుదల చేయండి' అని కేకలు పెట్టారు. ఏగాలికాచాప; పిరోటికాపాట!

శ్రీ అనంతరామయ్య మాత్రం నిన్న సాయంకాలమే బాలీసుమీద విడుదలైనారు. రామకోటయ్య పార్టీ ఆదేశానికి నిరీక్షిస్తూ రిమాండులోవున్నారట.

కమ్యూనిస్టులు సత్యాగ్రహంలో స్త్రీలను తీసుకొనివచ్చి నిలబెట్టారంటే, అది వారి వుద్యమ నిరసత్వానికి నిదర్శనంగా తీసుకోవచ్చు. అదనపు శిస్తుల వ్యతిరేకోద్యమం, భారంనెత్తినబడిన రైతులలో కదలికవస్తే విజయవంత మవుతుందిగాని; భూమితో, శిస్తులతో సంబంధంలేని కూలి మనుషులతో రాజకీయ ఆందోళన సాగించదలిస్తే, అది ఎట్లా విజయవంతమవుతుంది? రిక్షా కార్మికులు, పింగాణి పారిశ్రామికులు, జట్కావాలాలు, పట్టణవాసులు- వీరా శిస్తు సత్యాగ్రహంలో ప్రయోగింపబడవలసినవారు? బ్రతుకుతెరువుకు ఆఫీసులకుపోయి ఉద్యోగులు నిత్యం వేధింపదగినవారు? శిస్తు సత్యాగ్రహాలకు రంగస్థలం పట్టణాలుగాదు - పల్లెటూళ్ళు; శిస్తు సత్యాగ్రహం చేయవలసింది భూమితో సంబంధంలేని కార్మికులు, ఇతితరులుగాదు-రైతులు. రైతులులేకుండా, పల్లెటూళ్ళుగాకుండా పట్నాలో చేసే శిస్తు సత్యాగ్రహం చిత్తశుద్ధి ఏపాటిదైంది తెలుసుకోవచ్చు. పల్లెటూళ్ళలో, రైతులలో వీరి పరపతికిగూడా దీనిని నిదర్శనంగాతీసుకుంటేతప్పుకాబోదు. ఏమైనా నిత్యం ఉద్యోగులను ఈవిధంగా వేధించవద్దనిమాత్రం కమ్యూనిస్టులకు విజ్ఞప్తిజేస్తున్నాము.

కత్తుల రమణయ్య

కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల ఎర్పట వ్యతిరేకోద్యమం ప్రారంభమైనా అప్పుడు తానున్నాననే శ్రీ కత్తుల రమణయ్య మార్చి 12 తేది కలెక్టరాఫీసు ముందు సత్యాగ్రహం చేస్తారట. పవిత్రమైన సత్యాగ్రహం కడకు ఎంత నలిగిపోయిందండి!

కావలిలో హరిశ్చంద్రారెడ్డి నాయకత్వం

కావలి అఖిలపక్ష కార్యాచరణ సంఘ సమావేశం 23 తేది శ్రీ వుప్పుపల్లి హరిశ్చంద్రారెడ్డి (తాళ్ళపాలెం) గారి అధ్యక్షతన జరిగినదని; శ్రీ దామా వెంకయ్య, కాలేజి లెక్చరర్ శ్రీ ఎం. మాధవరావు, శ్రీ అల్లంపాటి రామచంద్రారెడ్డి, శ్రీ అల్లంపాటి సుందరరామిరెడ్డి, కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పి. వి. సుబ్బారావుగారలు పాల్గొన్నారని; రేపు (29 తేది) శ్రీ హరిశ్చంద్రారెడ్డి నాయకత్వాన మొదటిబ్యాచి కావలి డిప్యూటీ కలెక్టర్ ఆఫీసుముందు సత్యాగ్రహం జేయుటకు నిర్ణయించుకున్నారని తెలుస్తున్నది.

కనిగిరి, కందుకూరులలోగూడా సత్యాగ్రహం సాగుతూనేవున్నదట.

5 తేదినుండి స్వతంత్ర పార్టీగూడా చేస్తుందట

మార్చి 5 తేదినుండి స్వతంత్రపార్టీ వారుగూడా సత్యాగ్రహం ప్రారంభిస్తారని తెలుస్తున్నది. వీరి నినాదాలలో అధిక శిస్తులకంటే, 17వ రాజ్యాంగ సవరణకు ప్రాధాన్యత వున్నట్లున్నది. 3 తేది జరిగే జిల్లా పార్టీసమావేశంలో సత్యాగ్రహ కార్యక్రమ నిర్ణయం జరుగుతుందని; మొదటి బ్యాచికి శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి నాయకత్వం వహిస్తారని తెలుస్తున్నది. అయితే కలెక్టరాఫీసుముందు ఎర్రజండాలమధ్య తమ బులుగు జండాలనుగూడా చేర్చడమా, లేక వేరే చోట ప్రత్యేకంగా చేయుడమా అనే మీమాంసలో వీరు పడినట్లున్నది.

వీరారెడ్డి సత్రం పునర్నిర్మాణం

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి ప్రకటన

వాకాటి వీరారెడ్డిగారు చేసిన ప్రజాసేవను గుర్తించి నెల్లూరు మండలీయులు చందాలు ప్రోగుచేసి, రోగులుగా వుండువారు మద్రాసుకు పోయినపుడు పడు యిక్కట్లను తెలుసుకొని వీరారెడ్డిగారిపేర ఒక ధర్మశాలను ప్రారంభించింది, జరుగుచుండు విషయం అందరికి విదితమే.

సత్రంభవనము పాతదైయుండుటచే దాన్ని రిపేరుచేయుటకు చాలాధనము అవసరమై వుండగా, రిపేరుచేసినను తిరిగి అప్పుడప్పుడు రిపేర్లకే వచ్చుచుండునను భావంతో, ప్రస్తుతంవుండు ధరలను అనుసరించి సత్రంవుండు 1½ ఎకరా స్థలముతోకూడ భవనమును అమ్మి అవచ్చిన ధనముతో మరిఒకచోట చిన్న స్థలముగా కొని అక్కడ కొత్తగా తిరుపతిలో వుండుమాదిరి చిన్నవసతి గృహములను కట్టించుకొనిన యుక్తమని సలహాలు వచ్చినవి.

కొందరి వుద్దేశము యిప్పుడు వుండు స్థలములోనే యితర వదాన్యులు ఎవరైనా విరాళముగా 6 వేల రూపాయలు ఇచ్చిన యెడల మిగత 4 వేలు సత్రం మూలధనములోనుంచి వ్యయముచేసి, తిరుపతిలో వుండు కాటేజీలమాదిరి కొన్ని కట్టించవచ్చునని, అట్లు విరాళములు యిచ్చినవారికి తిరుపతిలో వుండు పద్ధతి ప్రకారం సంవత్సరమునకు 60 రోజులు దాతలుగాని వారితరఫున వచ్చువారుగాని వుచితముగా కాటేజిని వుపయోగించుకొనవీలుండునని, కట్టించబోవు కాటేజీలను దాతలపేరుతోనే వుంచబడుటకు వీలుండునని కొందరు మెంబర్లు సలహాయిచ్చినారు. అట్లు ప్రస్తుతం 5-6 మందికి తక్కువలేకుండా దాతలు ముందుకు వచ్చిననే ఈ కార్యము పూర్తి అయి, అనుకున్న ప్రకారం ఖాళీగావున్న పెద్దస్థలమునుకూడ వినియోగించ బడగలదు. అట్లులేనిచో యింతస్థలము, పాత భవనమును అట్లనేవుంచి రిపేర్లు చేసుకుంటూ వుండడం ప్రస్తుతపు దినములలో అంత వుచితంగా వుండదని, కమిటీలో వారు భావించియున్నారు.

కాన దాతలు ముందుకువచ్చి ఈధర్మకార్యమునకు ఒక్కొక్కరు ఆరువేలకు తక్కువలేకుండా చందా యిచ్చి వారిపేరు చిరస్థాయిగా వుంచుకొనునట్లు, ప్రజలకు వుపయోగించుటకు అవకాశము యివ్వగలరని కోరుచున్నాము.

ప్రస్తుతపు ధరలు కొంత అనుకూలముగా వుండు పరిస్థితులు వున్నవి, కాన, త్వరలో ఏవిధముగా చేయవలెనో తీర్మానించుకోవలసివుంది కాన, మార్చి 10తేది లోపల విరాళములు యివ్వదలచిన దాతలు వారి వుద్దేశమును వ్రాతమూలకముగా తెలుపగోరుచున్నాను. లేనిచో వారు మీటింగులో ఈ విషయములను, అవకాశములను చర్చించి, నిర్ణయమునకు రావలసిన అవసరమువుండును-అని మెంబర్లకు, దాతలకు, నెల్లూరు వాస్తవ్యులకు తెలుపుచున్నాను.

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

శాంతికై సభ్యులు రెండునిముషాలు నిల్చుని ప్రార్థన జరిపారు. వారికుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ తీర్మానించారు. శ్రీ బి. నాగరాజా వందనసమర్పణం గావించారు.

వివాహం

బిల్డింగ్సు, వర్క్స్ హెల్త్‌చీఫ్ ఇంజనీరు, మంత్రి శ్రీ పి. సి. సన్నిహిత బంధువు అయిన శ్రీ పి. కృష్ణారెడ్డిగారి తనయుడు శ్రీ పి. ఎల్. రెడ్డికి; కడపజిల్లా నల్లపరెడ్డిపల్లివాసి స్వర్గీయ చిదమరిరెడ్డిగారి తనయ సౌభాగ్యవతి సరస్వతికి 22 తేది హైదరాబాదులోని శ్రీ కృష్ణారెడ్డి నివాసంలో వివాహం వైభవోపేతంగా జరిగింది.

రంగడి తిరునాళ్ల

ఎప్పుడూ వేడుకగా, జనాకర్షణీయంగా జరిగే ఈ తిరునాళ్ళ, ఈ సంవత్సరం మరింత వేడుకగా జరుగుతున్నదేమోననిపిస్తున్నది. రత్నఖచితమా అన్నట్లు బ్రితవర్ణ విద్యుద్దీపాలతో అలంకరింప బడిన గోపురము, తదితర విద్యుదలంకరణలు విశేషంగా జనాన్ని లాగుతున్నవి. శ్రీ పత్తి నరసింహం తదితర ధర్మకర్తలు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దశరథరామ్ ప్రత్యేక శ్రద్ధానక్తులు ప్రదర్శిస్తున్నట్లుంది.

రంగడితిరునాళ్ళతో ఎన్నో సంవత్సరాలు పెనవేసుకొనివుండిన వ్యవసాయ ప్రదర్శనం మూడేళ్ళనుండి మాయమైపోయింది. అధికోత్పత్తి, అధునిక వ్యవసాయపద్ధతులపట్ల నిత్యం ప్రబోధాలు జరుగుతున్న ఈ రోజులలో కనీసం ఇలాంటిప్రదర్శనాలుగూడా ఏర్పాటుకాలేకపోవడం విచారకరం. ఏవిధంగానూ రైతుకు వుపయోగపడలేని వ్యవసాయశాఖ ఈ చిన్నపనైనా చేయలేదా? ప్రదర్శనఏర్పాటుకు అనధికారసంఘం పూనుకోకపోతే, ప్రదర్శనంబర్చులకు విరాళాలు లభించకపోతే ప్రభుత్వమే ఈ వ్యయాన్ని భరించి, తానుకి పూనుకోవడం అవసరం.

హాస్పిటల్‌లో లోటాల కఱవు

నెల్లూరు పెద్దాస్పత్రిలో లోటాలుగాని, ప్లేట్లుగానిలేవట. అల్యూమినియం లోటాలు ఒకటి రెండువుంటే యుద్ధంలో గాయపడిన సైనికుని శరీరంవలె ప్లాస్టర్ అతుకులతో వున్నవి. ఇక స్వంతంగా లోటాలుతెచ్చుకొనే దిక్కులేని రోగులు ఆహారం మానుకొని పస్తువడి వుండవలసిన పరిస్థితిగా వున్నది.

ఈ పరిస్థితిని ఈ విమర్శకుడు స్వయంగా చూడడం ఇటీవల తటస్థించింది. లోటాలేక, అడగలేక ఒక రోగి ఒక రోజంతా నిరాహార వ్రతంలో వుండినాడు. అదేమని అడిగితే, ఆ వార్డు డ్యూటీలో వుండిన ఒక మగనర్సు ఎంతో సామ్యంగా అలా జరిగినందుకు బాధ్యపడుతూ అప్పుడే లోటాతెప్పించి పాలు ఇప్పించాడు. కాని ఒక ఆడనర్సుమాత్రం అవహేళనంగా ప్రలాపించింది. మగవారికంటే, ఆడవారికి సహనము, సేవాభావము ఎక్కువంటారు. కాని ఆ మహాతల్లి దానికి ప్రత్యక్ష విరుద్ధ సాదృశ్యంగా కనపడింది.

అది పోనీయండి; హాస్పిటల్‌లో ఇకనైనా లోటాలు వగైరా వస్తువులు కొరత లేకుండా చూడవలసిందిగా డి. ఎం. ఓ. గారిని కోరుతున్నాము.

ముత్యాలమ్మ తిరునాళ్ళ

గూడూరు తా॥ తూర్పుకనుపూరులో వెంచేసి యుండు శ్రీ శ్రీ ముత్యాలమ్మకు మార్చి 10, 11, 12 తేదులలో తిరునాళ్ళ జరుగును.

10 తేది మంగళవారం రాత్రి పోలేరమ్మ నిలుపు.

11 తేది బుధవారం శ్రీ గురునాథ స్వాముల ఉత్సవములు - గంగసేవ.

12 తేది గురువారం పగలు గురునాథస్వాముల ఉత్సవములు - సాయంకాలము అమ్మణ్ణికి పుయ్యాల - కుంభం వగైరా, రాత్రి 1 గంటకుపైన అమ్మణ్ణి పుష్పవనములో వెళ్ళిపోవును.

భక్తులు వెంచేసి, మొక్కుబడిదారులు, వారివారి మొక్కుబడులు చెల్లించుకో గోరెదము.

—శింహాద్రి రామలింగంశెట్టి.



అఖిలభారత సూనేదిక్తుల సంఘ ఉపాధ్యక్షుడుగా రెండవసారి ఎన్నికైన
శ్రీ బి. ఉమామహేశ్వరరావు
('వాహిని' సంపాదకులు)

నెల్లూరు బజారు

పాత మొలగొలుకులు సుమారు 8½ క్వింటాళ్ళు (1 పుట్టి)		450-00
కొత్తవి	,,	340-00
క్రొత్త ఉలవలు 42 కి. (తూ॥ 18)		22-00
,, పిల్లిపెసర్లు		18-00
,, నల్లపెసలు		22-50
,, మినుములు		37-50
క్రొత్త మిరపకాయలు 1400 గ్రా.	(1 వి)	2-50
,, చింతపండు		1-42
,, బెల్లము		1-25
బళ్ళారినూనె		2-87

బందరు డి॥ ము॥ కోర్టులో

Sc. 474 of 61. E. P. 344 of 63.

జవ్వాది సత్యనారాయణ —డిక్రీహోల్డరు.
నూదాబత్తుల వెంకయ్య —జె. డెట్టర్.

కృష్ణా డి॥ బంటుమిల్లి సబు రిజిష్ట్రారువారి యిలాకా, బందరు తా॥ పెదపాండ్రాక గ్రామంలోని J. DR కు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు గలిగి యీ నెంబరు డిక్రీ బాకీక్రింద జప్తు అయి 16-3-1964 తేదిన పై కోర్టువారి వలన యాలము వేయబడును.

ఆస్తివయినం:- డి॥ నె 84-4 కు యె 0-35 ట్లుకు హద్దులు:- [తూ-ద] పుంత [ప-వు] నల్లగంచు వెంకటేశ్వరరావు వగయిరాలు,

గ. పి. దాఖలా యింకంబ్రాన్సులు ఏమీలేవు. కోర్టువారిపాట రూ. 650/- లు.

—గుండా రంగనాయకులు,
వాది-డి. హో. అడ్వకేటు.

విశాఖపట్నం డి॥ ము॥ కోర్టులో

O. S. 39 of 62. E. P. 417 of 63.

పిళ్ళా రమణమ్మ —డి. హో - (వాది.)
కామోజ్వల వరహాలమ్మ
— జె. డెట్టరు - (ప్రతివాది.)

వేలం ప్రకటన:- యీ నెంబరు వాదికి ప్రతివాదివలన రావలసిన డిక్రీబాకీకిగాను ప్రతివాదికి హక్కుగల విశాఖపట్నంలక్ష్మీ, అల్లిపురంవార్డు నేరెళ్ళకోనేరు రోడ్డుకు ఉత్తర శ్రేణిని వున్నటువంటి [తూ - ప] అ. 30 ల, 8½ అంగళములు [వు - ద] అ. 20 ల, 2 అంగుళములు కొల్తలుగల వర్తుంబేకుగా పైని గోడలతోయున్న ఖాళీ నివేశన స్థలముకు హద్దులు:- [తూ] భవకేశ్వరపు పార్వతమ్మ వాటాకువచ్చినస్థలం [ద] నేరెళ్ళ కోనేరు రోడ్డు [ప] కంతి మహంతి, అప్పల నరసయ్యగారి ద్వారం [వు] డిటో వారి కాలువకు స్థలము. యీ హద్దుల మధ్యనవైనటువంటి నివేశనస్థలం పైనిచెప్పిన కోర్టువారి యెదుట 15-4-64 తేదిన యాలము కాబడును.

—కోర్టువారిపాట రూ. 2500/- లు.
—జి. రామచంద్రరాజా - అడ్వకేటు.

జమీఁదారైతు

సంవత్సరం చందా రు. 10-00
6 నెలలకు „ 6-00
అంతకు తక్కువకాలమునకు చందాలుండవు.

వెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. O. S. No. 560 of 1963.

భాదిలాల వదాశివయ్య —వాది.

షేఖ అబ్దుల్ కాదర్ సాహెబు } —ప్రతివాది.

ఈ నెంబరున వాది ప్రాంతరిపోటు కాకి నిమిత్తము ప్రతివాదిమీద దావాచేయ బడి 4-3-1964 తేది వగలు 10 గంటు వాయిదా చేయబడియున్నది. ప్రతివాది అరోజు హాజరై ఆక్షేపణలు తెలుపనియెడల పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలుపడమయినది.

—పి. శ్రీరామమూర్తి,
వాది వకీలు.

విశాఖపట్నం డి॥ము॥ కోర్టులో

Sc 780 of 62. E. P. 114 of 63'

బొండా సన్యాసి —డిక్రీహోల్డరు.

బదిరెడ్డి శ్రీరాములనాయుడు—జె. డెటర్

వేలం వ్రకటన నోటీసు:- ఈ నెంబరు అమలు వారంటుప్రకారం వసూలు నిమిత్తం జె. డెటరుకు హక్కుగలిగి వున్నటువంటి అనకాపల్లి తాలూకా రాంబిల్లి గ్రామంలోని పట్టా నెం 54 రు, సర్వే నెం 139/4 రు, యు 0-85 సెంట్లు వరిమితి గలిగి 2 ప్రతులుగా వున్నటువంటిన్ని తేస్తు రూ. 5-88 న. పై. లు చెల్లించుటకున్నటువంటిన్ని వున్న భూమి 23-3-64 తేదిన వగలు 11 గంటల నుండి సాయం 5 గంటల వరకు వైకోర్టువారి యిమట యాలము చేయబడును.

5-8-62 తేది గల రూ. 1500/- లు తవళా అనలు వృద్ధులకులోబడి కోర్టువారి మదింపు రూ. 1500/- లు అయివున్నది.

—వై. వి. శులపతిరావు,
డిక్రిహోల్డరు ఆడ్వకేటు.

రాజమండ్రి డి॥ము॥ కోర్టులో

E.P. 75 of 63. O.S. 257 of 62.

కొత్త వెంకటస్వామి ... —వాది.

బండారు పిరమ్మ వగైరాలు

—5 to 7 ప్రతివాదులు.

ఈ నెంబరు డిక్రీ కాకీక్రింద చేటు చిర్ర వూరి పెదవెంకన్నగారి కాళ 5 to 7 ప్రతివాదుల స్వాధీనంలోని రాజానగరం గ్రామంలోని బ్లాకాం మెరక పర్వే నె. 92/2 రు వూరా యు 4-00 ట్లు, నె 92/3 రు వూరాయ 2-41 ట్లు ఉన్నయి 17-3-64 తేది వగలు 11 గంటలకాయతు వైకోర్టువారి యిమట వేలం చేయబడును. ఇస్తిహారు షరత్తులకు లోబడి వేలంలో పాడుకోవచ్చును.

—పెదపాటి శ్రీరామమూర్తి,
వాదితరపు వకీలు.

కావలి సబ్ కోర్టులో

E. P. 252 of 63. Sc. 183 of 58.

యిమ్మడిశెట్టి వెంకటనర్సయ్య —వాది.

మాకెళ్ల కళ్యాణరావుగైరా —ప్రతివాదులు

నోటీసు:- ఇందువల్ల తెలియజేయడమేమనగా:- ఈ నెంబరున ఈ క్రింద వివరించిన షెడ్యూలు దాలా స్థిరాస్తిని వైకోర్టు వద్ద 6-4-1964 తేదిన బహిరంగమైన యాలము చేయబడును.

అస్తిపెడ్యూలు:- (2) కనిగిరి తాలూకా కనిగిరి సబ్ రిజిస్టరు ఆఫీసులో చేరిన కామసాముద్రం గ్రామంలో నె 2 రు పట్టా కోరుమెట్ట నర్వే నె 126 రు, యు 4-40 ట్లులో [ద] పంపుకు హద్దులు:- [తూ] చెరువుకట్ట [ద-ప]దార్లు [ప]మాకెళ్ల క్రిష్ణయ్యతోట. యాతోని యు 2-28 ట్లు. ఇందులో కన్నబావిలో కావివుద్దులు, గేట్లు, దార్లు, చెట్లు వగైరాలు. సర్కారుపాటు రూ. 850/- లు.

—యం కృష్ణమూర్తి ఆడ్వకేటు

పల్లెలు

(5 వ పేజీ కొరవ)

సాయంకాలం సమితిఅధ్యక్షుడు శ్రీ బి. కొండవనాయుడు అధ్యక్షతన బహిరంగ సభజరిగింది. మాజీ వి. డి. ఓ. శ్రీ యం. యం. దస్తగిరి సభను ప్రారంభించారు. శ్రీ కొండవనాయుడు వువన్యసిస్తూ ఉపాధ్యాయుల బదలీ అధికారాన్ని సమితిఅధ్యక్షులకుకాకుండా తిల్లా విద్యాశాఖాధికార్లకు అప్పగించడం కాగుంటుందని, దానివల్ల రాజకీయఒత్తిడులులేకుండా స్కూళ్లపాలన పటిష్టంగా వుండగలదని వెలిబుచ్చారు. తనసమితిలో ఉపాధ్యాయబదలీలను సంఘ ప్రతినిధులతో సంప్రతించినమీదటే చేయగలనని హామీయిచ్చారు. శ్రీ దస్తగిరి ఉపాధ్యాయసంఘ నిర్మాణాత్మకకృషిని ప్రశంసించారు. క్రొత్త వి. డి. ఓ. శ్రీ నరసింహారావు ఉపాధ్యాయ సమస్యలను సహృదయంతో పరిష్కరించగలనని చెప్పారు. శ్రీ రామకృష్ణయ్య ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల కరువుభత్యాన్ని మరొక పదిరూపాయలబ్లా పెంచాలని, ఇంగ్లీషు బోధన మూడవతరగతినుండిగాక ఐదవ తరగతినుండి ప్రారంభించాలని సూచించారు. సహాయకార్యదర్శి శ్రీ వి. వి. రామయ్య వందనసమర్పణం గావించారు.

రాత్రి రమ్యమైన వైజ్ఞానికప్రదర్శనాలు, రమ్యనిదింపులు జరిగాయి. —ఒ. వి.

పెలిగండ్ల మహాసభ

సమితి ప్రాథమికోపాధ్యాయ మహాసభలు 15, 16 తేదులలో పెలిగండ్లలో జరిగాయి. రమ్యాలంకృతమైన వందిరిలో 350 మంది ఉపాధ్యాయ ప్రతినిధులతో పాటు, వేలాదిప్రజలు హాజరున్నారు.

15 తేది ఉదయం సమితి అధ్యక్షుడు శ్రీ వులి వెంకటరెడ్డిగారిచే వతాకావిష్కరణం జరిగి, రాత్రి 11 గంటలవరకు కార్యక్రమం నిరాఘాటంగా సాగింది. సమితి సంఘానికి శ్రీ కె. చెన్నారెడ్డి అధ్యక్షుడుగా, ఐ. వి. సుబ్బారావు కార్యదర్శిగా; శ్రీయుతులు బి. వెంకటసుబ్రహ్మణ్యశర్మ, సిహెచ్. వెలుగొండారెడ్డి, డి. కృష్ణమూర్తి, బి. సుదర్శనం, ఎస్. మస్తాన్‌వలీలుగా కార్యవర్గం ఎన్నుకోబడింది. వి. డి. ఓ. శ్రీ ఎస్. మోలకొండయ్య అధ్యక్షంలో వైజ్ఞానిక సభాకార్యక్రమం జరిగింది. శ్రీ కోట సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ మేడవరపు రామబ్రహ్మశాస్త్రి, శ్రీ సింగరాజు రామకృష్ణయ్య వువన్యసించారు. రాత్రి శ్రీ గూడవల్లి రామారావుగారి గంధర్వ గానకచ్చేరి జరిగింది.

16 తేది ఉదయం మంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారిచే జరుగవలసిన ఈ మహాసభ ప్రారంభోత్సవం, మంత్రిగారి రాకపోకల్కారణం 15 తేది వేకువ 5 గంటలకే జరిగింది. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ సర్వపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలోనే సమితి భవనాలకు మంత్రి, హైస్కూలు భవనానికి పరిషత్తు అధ్యక్షుడు శంకుస్థాపనలు జేసారు.

16 తేది కార్యక్రమం కనిగిరి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సి. నాగభూషణం గారి అధ్యక్షతనజరిగింది. 'సవీన భారతము- ఉపాధ్యాయుని పాత్ర' అను విషయమై సభాధ్యక్షుడు, విద్యావిస్తరణాధికారి శ్రీ ఎస్. శ్రీహరిరావు, శ్రీ ఆర్. గుణపతిశాస్త్రి ప్రభృతులు వువన్యసించారు.

—వి. వి. ఎస్. శర్మ

ఉదయగిరి పిడ్కిలు

తర్లుపాడుకు బదలీకాబడిన వి. డి. ఓ. శ్రీ కాటయ్యగారి గౌరవార్థం సమితి అధ్యక్షుడు శ్రీ వి. వి. బలమారెడ్డి 16 తేది పిడ్కిలుఅల్పాహారవిందు గావించారు. ఈ సందర్భములో శ్రీ బలమారెడ్డి, శ్రీ వల్లె కొండ ఓబయ్య ప్రభృతు లనేకులు మాట్లాడుతూ వి. డి. ఓ. లను అర్థిక సంవత్సరాంతంలో మార్పిచేయవలదని వెలిబుచ్చారు. సమితిమీద, వి. డి. ఓ. మీద విందుమారుతో ప్రజాశీకామంత్రి ప్రవర్తన ప్రజాస్వామికానికే కళంకమని చెప్పారు. సమితిమీద మంత్రిగారు గావించిన అరోపణలను విచారణ జరిపించవలసిందని, అవినీతి తేలితే తాను అధ్యక్షతనుండి వైదొలగగలనని శ్రీ బలమారెడ్డి మరలా ప్రత్యేకంగా ఈ సభలో ప్రకటించారు.

వి. డి. ఓ. గారికి సమితిలో ఇంకా అనేకబోల్డు ఇలాంటి అదరపూర్వకమైన పిడ్కిలు వున్నాయిలు జరిగాయి. —ఒ. వి.

పచ్చవ శిబిరం

కొండవసమితి అధ్వర్యాన, పచ్చవ గ్రామంలో 19, 20, 21, తేదులలో గ్రామసహాయకుల శిక్షణశిబిరం చక్కగా జరిగింది. సమితి సహాయం కోరకుండానే, గ్రామస్థులు వుత్సాహంగా శిబిరఖర్చులన్నీ భరించారు.

కావన సభ్యుడు శ్రీ దాగంటి రోశయ్య నాయుడు 19 తేది శిబిరానికి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో గొప్ప బహిరంగసభ జరిగింది. చుట్టుప్రక్క గ్రామాలనుండిగూడా రెండు వేలమంది ప్రజలువచ్చి పాల్గొన్నారు. దీనిని శిబిర ప్రారంభోత్సవసభ అనడంకంటే, ప్రాంతీయ మహాజనసభ అనడం సముచితంగా వుంటుంది. ఈ శిబిరం అన్ని శిబిరాలవంటిదిగా కనబడలేదంటే అతిశయోక్తి గాదు! ఈ సభకు సమితి అధ్యక్షుడు శ్రీ గుండవనేని వట్టాభిరామస్వామిచౌదరి అధ్యక్షత వహించారు. వి. డి. ఓ. శ్రీ ఎస్. శేషవాచారి శిబిర ఆశయాలను వివరించారు. సమితి ఉపాధ్యక్షుడు శ్రీ నువ్వుల కోటయ్యచౌదరి, యువన్యాయవాది శ్రీ బొడ్డుపాటి వెంకటేశ్వర్లు, పంచాయతీ అధ్యక్షుడు శ్రీ బాగంటి కొండపనాయుడు, శ్రీ రామచంద్రుని వెంకటప్పయ్య, శ్రీ బాగంటి శింగయ్యచౌదరిగారలు పాల్గొన్నారు. —ఒ. వి.

మాధవయ్యపాళెం

వెంకటగిరిసమితి అధ్వర్యాన ఏర్పాటు చేయబడిన గ్రామసహాయకుల శిబిరానికి అధ్యక్షుడు శ్రీ పాదిలేటి వెంకటస్వామిరెడ్డి 17 తేది ప్రారంభోత్సవం జేసారు. ఈ సందర్భంలోనే పంచాయతీ కార్యాలయ నూతనభవనానికి శ్రీ వెంకటస్వామిరెడ్డి ప్రవేశోత్సవం జరిపారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పి. వి. బలమారెడ్డి బండా ప్రతిష్ఠావన గావించారు. వి. డి. ఓ. సత్యనారాయణమూర్తి, డాక్టరు నాగేంద్రరావు, శ్రీ ఏటూరు కృష్ణారెడ్డి ప్రభృతులు వువన్యసించారు. దళవతి శ్రీ సి. శంకరరెడ్డి వందనసమర్పణం గావించారు. దక్కిలి గ్రామసేవకుడు శ్రీ సి. వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమానికి చక్కని ఏర్పాట్లు జేసారు. ఈ సందర్భంలో శ్రీ బలమారెడ్డి పేదలకు అన్నదానం జేసారు. —జి. సంజీవయ్య

కందుకూరు వార్తలు

కురిచేడు హైస్కూలు రిపోర్టరుగా పనిచేస్తుండిన శ్రీ కాకాణి శంకరయ్య అను యువకుడు 18 తేది హైదరాబాదుకని బస్సులో వెడుతూ, ఆరోగ్యం సరిగాలేనందున సింగరాయకొండలో దిగి రిక్షాలో హాస్పిటల్‌కు పోతూ దారిలోనే రక్తం కక్కుకొని అక్కడికక్కడే మరణించాడట. ఇతని స్వగ్రామం కందుకూరుశాలాకావరకొండపాడు. ఇతను వట్టభద్రుడు. 25 సంవత్సరాల వయస్సు. భార్య, ఒక కుమార్తె, తల్లిదండ్రులు వున్నారు. ఇతను పామూరు ఎన్. ఇ. శ్రీ దివి కోటి వీరయ్యగారి అల్లుడట.

వర్షనియా హైగాకుచెక్కులను ఐ. ఎల్. బి. డి. వాక్సు సరిగా కొనకపోవడంతో, పై తాంగం నిష్ప్రయోజనం, నిరాశలకులోనై వున్నది.

కాలాకాపీసుముందు జరుగుతున్న అదనపుశిస్తునక్యాగ్రహం ఆర్. డి. ఓ. ఆఫీసుకు గూడా వ్యాపించనున్నది. —మా. వి.

కొరుటూరు ఎండ్రిన్‌చావు

తుమ్మల సుబ్బారావు భార్య రమణమ్మ (18) 19 తేది రాత్రి ఎండ్రిన్‌త్రాగి ఆత్మహత్యచేసుకున్నట్లు తెలుస్తున్నది. —ఒ.వి.

నర్రవాడ వార్షికోత్సవం

హైస్కూలువార్షికోత్సవం 17 తేది మత్తలూరు హెడ్మాస్టరు శ్రీ ఈశ్వరరావు అధ్యక్షతన జరిగింది. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ మాదాల తిమ్మయ్య హైస్కూలు వాతావరణము, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలనుగూర్చి మాట్లాడారు. హెడ్మాస్టరు శ్రీ పి. సర్వేశ్వరరావుగారు తన నివేదికలో స్కూలు కాగా అభివృద్ధి చెందుతున్నదనిచెప్తూ, శ్రీ వచ్చవ దిన్నప నాయుడు, శ్రీ పూనాటి మాలకొండయ్య గారల వీరువాలదానాన్ని వెల్లడించారు. నాటిక, నాటకాభినేతర్వాత, శ్రీ తిరుపతి చెన్నకేశవులు బహుమతి ప్రదానం గావించాడు. —ఒ. వి.

కలిగిరి సబ్ ఆఫీసు

ప్రాంతి ఆఫీసులకు వచ్చే టపాలు ఇప్పటి అనవసరంగా ఒకరోజు ఆలస్యం జరిగిపోతున్నది. ఉత్తరాల విషయం ఎట్లున్నా, వార్తావత్రిక ప్రకటనం నిత్య కృత్యమైపోయిన ఈ రోజులలో, వీరోజు పత్రిక అరోజు చేరకుండే పాఠకులు ఎంత నిరుత్సాహపడిపోతారో అలోచించండి. కలిగిరి సబ్ ఆఫీసుకు తపాలు కావలి నుండి బస్‌లో వస్తుంది. బస్ రావడం ఒకటి రెండు నిమిషాలు ఆలస్యమైనదనే కారణంతో ప్రాంతి ఆఫీసులకు వుత్తరాలు వంపడం తరచు జరుగుతున్నది. దీనివల్ల ఈరోజు వార్తాపత్రికలు రెండు రోజులతర్వాత చదువవలసి వస్తున్నది. పోస్టల్ సూపరింటెండెంటుగారు విచారించి, ఇలాంటి అలస్యం జరగకుండా చూడాలని కోరుతున్నాము.

—పి. వి. సుబ్బారావు (చింతలదేవి).

నూళ్లూరుపేట వార్తలు

మంచినీటి పరఫరా పథకము, రోడ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ సహాయాన్ని ఆర్థించుటకు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ రామకృష్ణారెడ్డి, వైస్‌ప్రెసిడెంటు శ్రీ అంజనేయులు, ఎగ్జిక్యూటివ్ అఫీసరు గారలు 15 తేది ప్రణాళికామంత్రిని అత్యకూరులో ప్రత్యేకంగా కలసుకొని విజ్ఞప్తి జేయగా, మంత్రిగారు తను హామీలనిచ్చినట్లు తెలుస్తున్నది.

ఇచ్చకు 5 మైళ్ళదూరానవున్న కారుబాకలో క్రొత్తగా 18 తేది లో బ్రాంచీసు ప్రారంభింపబడింది.

9 తేది ఎం. వి. జి. 2013 లారీలో మద్రాసుకు ప్రయాణం జేస్తుండిన 85 బస్తాల బయ్యాన్ని నూళ్లూరుపేట సేల్సు బాకు అఫీసరు స్వాధీనం జేసుకున్నట్లు తెలుస్తున్నది. —యాగంటి రామలింగం.

గడ్డంవారిపల్లె మండలి

శ్రీదారపనేని పోతయ్యగారి అధ్యక్షతన మహిళామండలి 18 తేది సమావేశమై మహిళాదినోత్సవాన్ని జరుపుతూ, స్వర్గీయ సరోజినినాయుడుగారిని సంస్మరించింది. వి. వి. ఓ. శ్రీ పి బావయ్య, శ్రీ వై. వి. వెంకటరత్నం, శ్రీ వి. వి. జ్ఞానసుందరం గారలు వువన్యసించారు.

ఈ సందర్భంలో శ్రీ బావయ్యగారికి పిడ్కిలు సత్కారం జరిగింది.

—ఒ. వి.

రామదేవిపల్లె ప్రదర్శనం

రావూరు సవ్యకళా సమితివారు శివరాత్రికోజు శ్రీ రామాంజనేయయుద్ధం ప్రదర్శించారు. ప్రదర్శనాన్నిగూర్చి రాత్రి పదిన్నరకన్నది వన్నెండున్నరకుప్రారంభమైంది. అంజనేయ పాత్రధారి శ్రీ రాంశంకర్ నటన ప్రాప్టింగ్ లేకుంటే అద్వితీయ మైనదని చెప్పవచ్చు. నారద పాత్రధారి పాట మాధుర్యంతప్ప, అభినయం శూన్యం. విశ్వామిత్రుడు పరవాలేదు. లక్ష్మణ, భరత, శత్రుఘ్నులకు నటన, వాక్పటిమ లెండూలేవు. యయాతిపాత్రను రామలింగారెడ్డి మెప్పించారు. ఈ సమితి ఇంక కొంత సాధనజేస్తే, ప్రదర్శనం చక్కగా వుండగలదు. —పి. అరికలయ్య

ఒంగోలు

(5 వ పేజీ కొరవ)

కౌన్సిల్ (కమ్యూనిస్టు) అధ్వర్యాన 20, 21, 22 తేదులలో నిరాహారదీక్ష కొనసాగింది. త్రోవగుంట ఐ. ఎల్. టి. డి. కంపెనీ ఎదుట 10 మంది; టంగుటూరు ఐ. ఎల్. టి. డి. ఎదుట ఆర్గురు; ఒంగోలు నేషనల్ టుబాకోకంపెనీ ఎదుట ఇద్దరు కార్మిక ప్రతినిధులు; సబ్‌కలెక్టర్ ఆఫీసు వద్ద 11 మంది రిలే కార్మికులు దీక్ష బూనారు. పలువందిట్ల చేమకొని, ఎర్రబండాలు, నినాదాల బోర్డులు ప్రేలాడదీసుకొని, విశ్రాంతిగా వుద్యమం సాగించారు. 22 తేది వుత్సవంతో దీక్షముగిసింది. శ్రీ కరవది వెంకటేశ్వర్లు, శ్రీ బోడపాటి లక్ష్మయ్యగారలు ఈ కార్యక్రమానికంతా పౌరోహిత్యం నెరపారు.

వర్షాభావంవల్ల పొగాకువంటి పెట్టి తిన్నవని రైతులు బాధపడుతుంటే; గ్రేడింగుచేసినపొగాకును వ్యయప్రయాసకోర్చి నీలు పుల్లనీళ్ళకు అడుగుతున్నవి. ఈ పరిస్థితుల్లో వ్యవసాయవు అర్థులే రావని రైతులు దిగులుచెందివున్నాడు. ఈ వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టడం, సిగరెట్ ఫ్యాక్టరీలను యిక్కడే నెలకొల్పడం ఎంత అవసరమో ఈ విపరిస్థితి బాటిచెప్తున్నది.

వర్షాలు తక్కువైనకారణంగా ఒంగోలు పట్టణానికి రెండువేలలో సిబిరకరవు తీవ్రతరమయ్యేసూచనలు కానవస్తున్నవి. బావులలోనీరు రోజురోజుకు అడుగుకు పోతున్నది. 1960 లో ప్రారంభమైన గుండ్లకమ్మ నీటినవ్వయిస్కీము యింకా పూర్తిగాకపోవడం శోచనీయం. ఈ పిపెల్‌లోగానైనా ఇది పూర్తిఅయి, నీరు సరఫరాగాకుంటే, పౌరులు నీటికి నానా బాధలు పడవలసివస్తుంది.

సర్వస్వం

(5 వ పేజీ కొరవ)

డుతూ సంపాదకమండలి సహకారానికి, అవిరళకృషికి కృతజ్ఞత వెల్లడిస్తూ ముఖ్యంగా జిల్లాలోని పాఠకులనుండి ఈ వున్నతాన్ని కొనాలని కోరారు.

శ్రీ పి. సి. మాట్లాడుతూ కేవలం పురాతన వైభవకీర్తి గానమేకాకుండా అధునిక మైన అవగాహన అలవర్చుకోవాలన్నారు.

శ్రీ చెన్నారెడ్డి మాట్లాడుతూ-నెల్లూరు తిక్కన్న నుండి పింగళి (దీపాల పిచ్చయ్య) దాక, తిక్కన, పిచ్చి, కలగాపుల మైన పట్టుదలకూ నెలవైనదన్నారు. ఇతర జిల్లాపరిషత్‌లుకూడా ఇట్టాంటి బహుముఖ విషయసేకరణోద్యమాన్ని నిర్వహించేటట్లు చేయనున్నారని చెప్పారు. ప్రతిజిల్లా సంస్కృతి చరిత్ర పుట్టాలతో డాక్యుమెంటరీ చలనచిత్రాలను వెలువరించే పథకం ప్రభుత్వాయోచనలో వున్నదన్నారు.

దాదాపు రు. 15,000 లు అర్పయిన ఈ సర్వస్వానికి తూరి విరాళాలిచ్చి తోడ్పడిన శ్రీ దొడ్డ సుబ్బారెడ్డి, శ్రీ గునపాటి రామచంద్రారెడ్డి ప్రభృతులు అభినందనీయులు. —మా.వి.

చిత్రజగత్

"ఈ సినిమావస్తే చూడండి"

సినిమాగా, పుస్తకంగా విశ్వజనీనమై విశ్వవ్యాప్తమైన జీవనేతిహాసం

పదిహేనేళ్ళమ్మాయి డైరీ

"ఈ సినిమావస్తేచూడండి. మీరానాడు అవ్యాపం వ్రాయకుండావుంటే, నేసినాడి క్కడ ఈ సినిమాను చూడివుండేవాణ్ణి కాదేమో" అని ఈమధ్య అమెరికానుంచి ఒకమిత్రుడు ఉత్తరంవ్రాశాడు. చాలా రోజుల క్రిందట, పదిహేనేళ్ల అమ్మాయి 'అన్నెఫ్రాంక్' వ్రాసిన డైరీని చదివిం తర్వాత "నేను నిపుస్తకం చదివానమ్మా" అనే ఒక చిన్నవ్యాసం వ్రాశాను.

నిజానికి ఆ అమ్మాయిడైరీ చాల విచిత్రమైంది. రచనపేరుతో వ్రాయకపోయినా, కవిత్వం పేరుతోనాకపోయినా, ఆడైరీ ఒక్కటిచాలు – ఆ అమ్మాయిని గొప్ప రచయిత్రిగా పరిగణించేందుకు ఒకమహా

బం. గో. రె.

రచయితకిచ్చేటీటు ఆ అమ్మాయికి ఇవ్వకుండావుండలేము.

'అన్నెఫ్రాంక్' 1944 డిసెంబరులో మరణించింది. అప్పటికి ఆమెకు 15 ఏండ్ల ప్రాయమే. కాని ఆమెడైరీకి మరణమంటూ లేదనిచెప్పాలి. ఇంగ్లీషు, డచ్, జర్మన్, ఫ్రెంచి, ఇటలీ, నార్వీజియన్, జపాన్ మొదలగు ఇరవై ప్రపంచభాషలలోకి అను వదించబడింది ఈడైరీ. ఇద్దరు మహారచయితలు ఈడైరీని ఒకనాటకంగా వ్రాశారు. ఆ నాటకం అమెరికన్ పులిట్జర్ బహుమానాన్నికూడాపొందింది. ఒక పాశ్చాత్య రచయిత ఎంతో పరిశోధనచేసి, దేశాలు తిరిగి, ఆ పదిహేనేళ్ళ జీవితవిశేషాలను సేకరించి, "Anne Frank: A Portrait in Courage" "అన్నెఫ్రాంక్ ఒక ధీరోదాత్తమైన చిత్రణ" అని ఒక జీవితగ్రంథాన్ని ప్రచురించాడు. 20th Century Fox వారు, 1960 లో అను కుంటాను – ఈ డైరీని సినిమాస్కోప్‌లో చలనచిత్రంగా తీశారు. నిజానికి మన చెందినతర్వాతనే జీవిస్తున్న మహావ్యక్తి 'అన్నెఫ్రాంక్'.

ఇంతకూ యెవరీ 15 ఏండ్ల అమ్మాయి అన్నెఫ్రాంక్? ఏమిటి ఆమెడైరీలోని విశ్వజనీనమైన విశేషాలు అంటారేమో! నిజం చెప్పాలంటే సిరాతోవ్రాసిన డైరీ కాదది, పేల్రాయపు గుండెనుండి నేరుగా చూసు కొచ్చిన జీవజలతో తడిపివ్రాసిన గ్రంథం. జీవితసంఘర్షణనుమనోజ్ఞంగా చిత్రించిన, గానగానంచేసిన డైరీఅది. అమాయకమైన వాత్సల్యం, పవిత్రపు ఆవేదన, ఈ ప్రతి పుట లో ఆమె పొందిన నిర్వేదం, ఈ మానవత్వంమీద ఆమెకున్న ప్రగాఢమైన, అచంచలమైన విశ్వాసం; ఈ మనుషుల మధ్య బ్రతకలేక, తన చిన్నచిన్న విశ్వాసాలను వారితో పంచుకోలేక తహ తహ లాడిపోయిన ఆ చిన్నారిహృదయం మనకు ఆడైరీలో వినిపిస్తుంది, కనిపిస్తుంది.

యుద్ధోన్మాద, వంచనామయమైన హిట్లర్ హయాంలో అన్నెఫ్రాంక్ కుటుంబం, మిత్రులు రహస్యంగా, అతిరహస్యంగా ఒక చీకటికొంపలో తలదాచుకోవలసిన దారుణమైనపరిస్థితుల్లో ఈ డైరీ పుట్టింది. రాత్రిళ్ళు రాత్రిళ్ళు ఈ పసిఅమ్మాయి ఆ చీకటిగదిలో, గుడ్డిదీపంముందుకూర్చొని, స్వచ్ఛమైన స్నేహంకోసం, ఆమె ఏర్ప

రచుకున్న అజ్ఞాతస్నేహితుడు 'కిట్టీ'ని సంబోధిస్తూ, ఏకాంతంలో పరితపిస్తూ వ్రాసిన డైరీయిది. బుల్లెటవ్వుడు విన్పించినా, కారుహారన్ మ్రోగినా, రోడ్డుమీద రొద వినిపించినా– ఎక్కడదిక్కు పోతామేమోననే భయాందోళనల్లోపడిపోయే ఆ ప్రమాదక్షణాలను యెంతోపటుత్వంగా చిత్రించింది ఆ చిన్నారికలం. ఈ ఒక్క దుర్భరమైన నిశ్శబ్దంతోనే రచనరూపణచేసిన ఆమె సహజమైన శిల్పచతురిమ ఏ రచయితకైనా ఆదర్శప్రాయమైంది.

ఈ డైరీలో మనకింకా ఏంకన్పిస్తాయా?... తన తండ్రిమీద ఆమెకున్న నిర్మలమైన విశ్వాసం, తల్లి తన భావాలను అర్థంచేసుకోలేక పోయిందనే ఆవేదన, తన బాతిజనులు, నాజీకూర ప్రభుత్వ కబంధహస్తాల్లో ఇరుక్కుపోయి ప్రాణాలు కోల్పోతారనితెల్సి – విలవిల లాడిపోయిన ఆక్రందన, సహచరులకు, స్నేహితురాండ్రకు దూరమైపోయానని అనుభవించిన ఆరాటం, తమ ఆ రహస్య గృహంలో తన మిత్రుడు–17 ఏండ్ల మిత్రుడు–మీద ఆమె యేర్పరచుకొన్న నిష్కళంకమైన ప్రేమాతిశయము, ఆ మిత్రుడు మొదటిసారిగా తన చెక్కిళ్లు ముద్దాడినపుడు ఆమె పొందిన స్వచ్ఛమైన పారవశ్యం, త్వరగా పెద్దదాన్నయి ఈ ప్రపంచ వ్యూహంలో ధైర్యంగా పోరాడాలని, ఈ జీవితసమరంలో పాల్గొనాలని ఆమె పడ్డ తహతహ; ఈ ప్రపంచం కళ్ళు తెరవాలనే ఆశయంతో అప్పటిదాక వ్రాసిన ఆ డైరీ పేజీలను ఆధారంచేసుకొని పెద్ద గ్రంథం వ్రాయాలనే చిన్ననాటి కలలు; స్వేచ్ఛకోసం, మంచితనంకోసం, దారులులేని దైవత్వంకోసం, కుటిలత్వమెరుగని కమనీయ జీవిత పరిసరాలకోసం ఆమెపడ్డ ఆత్మవేదన–ఇలా వేయిరేకులతో వికసిస్తున్న వ్యక్తిత్వ వైభవమంతా మన కళ్లయెదుట సాక్షాత్కరిస్తుంది ఆ డైరీలో. ఇంత పసిగొంతుకలో ఇంత పరిపక్వమైన జీవితధ్వని వినిపిస్తున్నందువల్లనే–ఆ డైరీ చదివింతర్వాత – ఆమెకు నివాళులర్పించకుండావుండలేం.

నాజీసోల్జర్లు, పోలీసులు, ప్రభుత్వ అకృత్యాలు, కాల్పులు, యుద్ధాల ఘోరాల మధ్య కొందరు అమాయకమైన, గొప్ప ల్లాంటిజీవుల భయాందోళనలు వ్యక్తం చేస్తుంది ఈడైరీ. ఆ రాక్షసకృత్యాలకు, పైశాచిక చర్యలకు ఆత్మసాక్షిగా ఈ డైరీ నిల్చివుంది. హిట్లరు అనుచరులు, నాజీలు పరాజితులయ్యారు, కాని ఈడైరీమాత్రంవిజయాన్ని పొందింది. ఈ డైరీని నాటకంగా వ్రాసినపుడుకూడ, సినిమాగా తీసినపుడు సందర్శించి జర్మన్లు–"ఒకప్పుడు మా దేశాన్ని ఇంత పైశాచికమైన ప్రభుత్వం పరిపాలించిందా?" అని సిగ్గుపడ్డారు, తమనితామే అసహ్యించుకున్నారు. ఇంతకంటే పుస్తకమైనా సాధించ గలిగిన ఆదర్శం యేముంటుంది?

ఈ డైరీని ఆధారంగా తీసిన సినిమాలో అన్నెఫ్రాంక్ పాత్రను "మిల్లిపెర్కిన్స్" నటించింది. అంతర్జాతీయ సినిమాపోటీల్లో నాలుగు ఆస్కార్ అవార్డులు పొందిన చలనచిత్రమది. ఆమధ్య మద్రాసు, బొంబాయి నగరాల్లో విడుదలైంది. త్వరలోనే మన ప్రాంతాలకుగూడా రావచ్చు. వస్తేమాత్రం "మిస్" చేయవద్దు. చూసి తరించండి.

మెర్క్యురీ మువీస్

'ఎమరీతి', 'మాంగల్యం', 'తిరుపతమ్మ కథ' చిత్రాలకు దర్శకత్వం వహించిన బి. ఎస్. నారాయణ మెర్క్యురీ మువీస్ అనేసంస్థవారు నిర్మిస్తున్న సాంఘికచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల తదితరులు నటిస్తున్న ఈ చిత్రం మొన్ననే మెజస్టిక్ స్టూడియోలో ప్రారంభించబడింది.

రాష్ట్రపతి బహుమతికి 4 చిత్రాలు ఎన్నిక

దక్షిణ భారత ఫిలింఛేంబర్ రీజనల్ సెలక్షన్ కమిటీ రాష్ట్రపతి బహుమతికి మూగమనసులు, అమరశిల్పిజక్కన, నర్తనశాల, లవకుశ చిత్రాలను ఎన్నిక చేసింది. వీటిని ఢిల్లీలో న్యాయమూర్తులు టిలకింది జాతీయ బహుమతి ప్రదానము నకు ఒకదానిని సూచిస్తారు.

ప్రశ్నోత్తరావళి

బి. రామయ్య, దువ్వూరు.

ప్ర: రివర్లీన్ ప్రొడక్షన్సువారి "బొబ్బిలి యుద్ధము" ఎప్పుడు విడుదలవుతుంది?

జ: చిత్రం పూర్తిఅయిందట. మార్చినెలలో విడుదలవుతుందని అంటున్నారు.

రావుల పాపిరెడ్డి, వరంగల్.

ప్ర: బి. ఎన్. రెడ్డిగారు ఇప్పుడు ఏ చిత్ర నిర్మాణంలోవున్నారు?

జ: వాహినీ బేనర్ లో ఒక చిత్రాన్ని నిర్మించాలను కుంటున్నారు. కాని యింకా నిర్ణయం కాలేదు.

ఎం. సుబ్బులు, పోతేగుంట.

ప్ర: శంభూఫిలింస్‌వారి 'పూజాఫలము'లో "శివదీక్షాపరురాలనురా" అనుపాటను వ్రాసినవారెవరండి?

జ: అది సినిమా రచయితలు రాసింది కాదు.

పి. అంజనేయులు, వెంకటగిరి.

ప్ర: వెండితెరపై ప్రణయ సన్నివేశాలలో శ్రీ ఎన్. టి. రామారావు ప్రదర్శించే నటన శ్రీ నాగేశ్వరరావు ప్రదర్శించే నటనలాగ ప్రేక్షకులను ఆకర్షించలేక పోవుటకుగల కారణమేమిటో?

జ: రామారావు విగ్రహము, ప్రణయసన్నివేశాలకు సరైనదికాదు. ఆయనను రొమాంటిక్ హీరోగా ప్రజలు చూడలేరు.

అశం వెంకయ్య, గూడలి.

ప్ర: యస్. రాజేశ్వరరావు ప్రస్తుతం తీయు చున్న చిత్రాలలో (ఒక చిత్రములో మాత్రం) నటిస్తున్నారని నేను, లేదని నామిత్రుడు–మీరెవరితోఏకీభవిస్తారు. చిత్రంపేరు తెలియచెయ్యండి.

జ: 'దేశద్రోహులు'లో

ప్రశ్నలను

ఈ క్రింది చిరునామాకే పంపాలి.

"శారద"

69 లేక్‌వ్యూరోడ్, మాంబలం,

మద్రాసు–33.



మీరు భీమా చేసిననాడే మీకు భద్రత
జీవిత భీమాకు ప్రతిగా మరొకటి లేదు

ట్రాక్టరు అమ్మకం

* * *

ఓవర్ హాల్, 1955 మేక్, 4 సిలిండర్లు, 25 D హార్సు పవరు కలిగిన, డేవిడ్ బ్రౌన్ ట్రాక్టరు అమ్మబడును. ఒక్కరుమ్మాత్రం వాడ్చునే సహపాయం కలిగి మంచి అర్డరులో వున్నది. ఎప్పుడైనావచ్చి చూడుకో వచ్చు - కాంటినెంటల్ మైకా కంపెనీ ఆవరణంలో వున్నది.

—పొన్నలూరు శ్రీనివాసులురెడ్డి, గూడూరు - నెల్లూరుజిల్లా.

జిల్లా వ్యవసాయ ఆఫీసు - నెల్లూరు.

టెండరునోటీసు

1-4-1964 తేది నుండి 31-3-65 తేదీవరకు అగుకాలమునకు విత్తనములు, ఎరువులు మరియు యితర వస్తువులు నెల్లూరుజిల్లాలో రవాణా చేయుటకుగాను గుర్తింపబడిన కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు 16-3-1964 తేది సోమవారం సా॥ 3 గంటల లోగా నెల్లూరుజిల్లా వ్యవసాయ ఆఫీసరువారిచే కోరబడుచున్నవి.

(2) టెండరు ఫారములు మరియు నిబంధనలు కావలసినవారు, జిల్లా వ్యవసాయ ఆఫీసరువారి ఆఫీసునుండి ఆఫీసు పనిచేయువేళలలో రూ. 2-04 న.పై.లు యీ క్రింది విధముగా ట్రెజరీలో జమకట్టి చలానాలు దాఖలుచేసి పొందవచ్చును.

Rs. 2-00 "XXV Agriculture-Agl. Receipts - Miscellaneous.
Rs. 0-04 nP. "XII Other Taxes - Sales Tax"

(3) యితర వివరములు జిల్లా వ్యవసాయ ఆఫీసునుండిగాని లేక జిల్లాలోవుండే యితర వ్యవసాయ అసిస్టెంటు ఆఫీసునుండిగాని పొందవచ్చును.

కె. వెంకటచలం,
జిల్లా వ్యవసాయ ఆఫీసరు.

కనిగిరి డి॥ము॥ కోర్టులో

నేరెడుపల్లె V. C. నె 2/1960 రు.
ఇ. పి. నె. 385/1963 రు.

అద్దంకి శేషయ్య ... —వాది.
గోనుగుంట్ల యేకోబువగైరా—ప్రతివాదులు.
(4) గోనుగుంట్ల అంకయ్య అనేవారికి S/o అంకయ్య.

యీ నెంబరున వాది నీ వగైరాలపైన పొందిన డిక్రీఅమలుకోరి వారంటుదరఖాస్తు దాఖలు చేసినందుకు నోటీసు నిమిత్తము 29-2-64 తేదికి వాయిదా వేసియున్నారు. మీ ఆక్షేపణలను పై కోర్టుకు హాజరై తెలుపుకోవలయును.

—కానుకోలు కృష్ణరావు, అడ్వొకేటు.

ఏలూరు డి॥ము॥ కోర్టులో

Sc. No. 19 of 1964.

పట్టపర్తి నరసింహారావు —వాది.
కారె చిన్నయ్య —ప్రతివాది.

నోటీసు- వాది నీపై తెచ్చిన ప్రోనోటు దావా నీ హాజరునిమిత్తం 29-2-64 తేదికి వాయిదా పడినది. ఆ రోజు నీవు హాజరు కానిచో దావా నీ పరోక్షమున తీర్మానించబడును.

—పి. వి. రామారావు - అడ్వొకేటు.

పసిరికలు -
- కామెర్లు
భయపడవనిలేదు
డాక్టరు సి. రామయ్యంగారు.
రంగనాయకులపేట—నెల్లూరు

రైతులోకం

(4 పేజీ కొరవ)

స్వతంత్ర; ఉభయ గోదావరులు, కృష్ణా జిల్లాలలో 150 పౌనులు; చిత్తూరు అనంతపురంలలో 200 పౌనులు; తెలంగాణా ప్రాంతంలో 225 పౌనులు నత్రజని లభించేట్లుగా చెరకుపైరుకు ఎరువు వేయాలని పరిశోధనలమూలక తేలింది.

పయరరాగి

జనవరిలో నాటిన పైరుకు ఈ నెలలో వేరుశనగపిండివేసి గొప్పుత్రవ్వి కలుపు మొక్కలు తీసెయ్యాలి. పదిరోజులకొకమారు నీరుపెట్టాలి. కాండము తొలుచు పురుగువల్ల మొక్కలను చంపుతూవుంటే "50 శాతం డి. డి. టి." అర పొన్నును ఒక కుంచం నీటిలో శాండోవిట్ అను మందుతోకూడా కలిపి చిమ్మించాలి.

శనగపైరు

శనగపైరు పెరిగే సమయమిది. కాయ తొలుచు పురుగువలనే అది పూతను, కాయలను తిని నాశనంచేస్తుంది. దీనివల్ల ఒక్కొక్కప్పుడు పంటకు నగం పంట నష్టమవుతుంది. ఈ పురుగును అరికట్టుటకై డి. డి. టి. 50 శాతంమందు ఒక పొన్నును రెండు గ్యాలనుల నీటిలోకలిపి పైరుపై చిమ్మించాలి. ఎకరాకు 2 పౌనుల మందు చాలు. మందులు పరికరాలు వ్యవసాయ డిపోలలో లభిస్తాయి. పురుగు కనపడ్డ వెంటనే మీ వ్యవసాయోద్యోగికి తెలిపి తగుచర్య తీసుకోండి.

పొగచేలు

పొగచేలలో మట్లను, తెగుళ్ళువచ్చిన మొక్కలను పీకివేస్తూవుండాలి. సీతాఫలము, ఆకుముడత తగిలిన మొక్కలను కాల్చాలి, లేదా పాతిపెట్టాలి. ఈ తెగుళ్ళు పూర్తిగా అంటిన మొక్కల ఆకుమ్మారింగు అయినతర్వాత గుల్లయిచ్చి మట్టుకుంటే పాడిఅవుతుంది.

ఫిబ్రవరి నెలారంభంలో అంకపొగాకు చాలావరకు తల్లుతుండుటకు సిద్ధంగా వుంటుంది. ఆకు అడుగుభాగాన పసరు పురుగులువచ్చిన మొక్కలకు తాజాగాచేసిన పొగాకు కషాయం చల్లాలి.

కొబ్బరితోటలు

ఫిబ్రవరి, మార్చి నెలల్లో కొబ్బరిచెట్లకు నల్లముట్టెపురుగు పెద్ద నష్టం కలిగిస్తూవుంటుంది. ఆంధ్రలో కొబ్బరిచెట్ల చీడలలో ఇది ప్రధానమైనది. నల్లనితలగల ఈ చిన్న లద్దెపురుగు ఆకులోని పచ్చని పదార్థాన్ని తినేస్తుంది. కాయలకాపు తగ్గిపోతుంది. ఈ పురుగును సకాలంలో నాశనం చేయకపోతే పక్కతోటలకుకూడా వ్యాపిస్తుంది. దీనికి '50 శాతం డి. డి. టి. పొడిని 25 కుంచముల నీటిలోకలిపి పురుగువచ్చిన చెట్లపై పిచికారీ చెయ్యాలి. ఈ పురుగుకు సహజ శత్రువులైన పురుగులుకూడా కలవు. వాటినితెచ్చి చెట్లపై విడిస్తే అవి నల్లముట్టెపురుగును చంపగలవు.

ఫిబ్రవరినెల చివరిభాగంలో ని తేమను పదిలపరచి దానిని కొబ్బరిచెట్లకు అందజేసే ప్రయత్నం జరగాలి. తోటలోని నీటికాలువలను శుభ్రపరచి అందలి తేమగల మట్టిని చెట్లపాదుకుట్లా వేయడం మంచిది.

మామిడితోటలు

మామిడి చెట్లు కాపు పట్టినప్పుడు, ఎండలు తీవ్రమై కాయలు రాలవారం మొదలుపెట్టుటకు ముందుగా ప్రారంభించి నీరు పెట్టితే పిందెలుకాయలు నిలిచి తగినంత లాభం కలుగగలదు. ఇలా నీరుకట్టడంవల్ల కాయలను చెట్లపై కొంతకాలం నిలవవుంచవలసినా ప్రయోజనమే. తేనెమంచు పురుగువల్ల పిందెలు రాలిపోతూవుంటే డి. డి. టి. గంధక మిశ్రమమును నీటిలోకలిపి పిచికారీచేయుటం మంచిది. కాటుకబూజువచ్చితే పిందెలపై బోర్డోమిశ్రమం చిమ్మాలి.

అరటితోటలు

ఎండదెబ్బ తగలకుండా అరటిచెట్ల పాత ఆకులను కాండముచుట్టూ చుట్టాలి. నాలుగైదురోజుల కొకపర్యాయం చెట్లకు నీరు పెడుతూవుండాలి. పచ్చఅరటి గెలల కోత ముగించవలసిన సమయం.

పశుగ్రాసాలు పెంచండి

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మూడుకోట్ల పశుగణం వుందని అంచనా. కాని పశుగ్రాసం మాత్రం చాలినంతగా లేదు. ముఖ్యంగా వేసవిలో పశువులమేతకు కొన్ని చోట్ల చాలా యిబ్బందిగా వుంటుంది. 'గడ్డి లేనిదే పశువులేదు, పశువులేనిదే పెంట లేదు, పెంటలేనిదే పంటలేదు' అనిసామెత. పశువుల పైననే మనదేశ వ్యవసాయం ఆధారపడివుంది. కనుక ఈ నెలనుండే ఎక్కువ ఆహారపు విలువగలిగి, ఎక్కువ దిగుబడినిచ్చే మేలురకాల గడ్డి జాతులను, పచ్చి ధాన్యజాతులను వీలైన స్థలాలలో పెంచాలి. వీటిని పెంచడంవల్ల పశువులకు మేత, రైతుకు రాబడి, భూమికి సారం లభిస్తాయి. గినీగడ్డి, నేపియర్‌గడ్డి,(ఏనుగగడ్డి) నాటిన మూడు నెల్లకు కోతకు వస్తాయి. మురుగుపోయే వసతువున్న పలు రకాల భూములలో నీటి ఆధారంవుంటే ఇవి బాగా పెరుగుతాయి. రోడ్సుగడ్డి, నన్న నేపియర్‌గడ్డి నాటిన నలభైరోజులకే కోతకు వస్తాయి. పారాగడ్డి పల్లపునేల్లో, ఎక్కువ ఇసుకవున్న నేల్లో బాగా పెరుగుతుంది. దానికి నీటిఎద్దడికి తట్టుకోలేదు. నెలకు నాలుగుమార్లు నీరు కట్టాలి. పారాగడ్డిలో మాంసకృత్తులు బాగా వుంటాయి గనుక పశువులు బాగా తింటాయి. ఎకరాకు 60 వేలపౌనుల గడ్డి దిగుబడి అవుతుంది.

పశురోగాలు — జాగ్రత్త చర్యలు

పశువులకు రోగాలు తగిలినప్పుడు రైతులు కొన్ని చర్యలు తీసుకోవలసివుంటుంది. రోగం తగిలిన పశువును ఇతర పశువులతో కలవనివ్వకూడదు. దానిని కట్టివేసిన స్థలంలోని గడ్డి మొదలైనవి తీసి తగలబెట్టి కార్బాలిక్ ఆసిడ్ నీరు చల్లాలి, లేదా గంధకపు పొగవేయాలి. తెగులుతగిలిన వాటికి మంచి ఆహారమివ్వాలి. వాటి బలం చెడకుండా చూడాలి. చచ్చిన పశువు కళేబరమును దూరంగా తీసుకుపోయి తగలబెట్టాలి. లేకపోతే సున్నంతో కప్పి లోతుగా పూడ్చాలి. పశువైద్యులు రింకకు, దొమ్మకు, గొంతువాపుకు టీకాలు వేస్తారు. అవసరాన్నిబట్టి టీకాలు వేయించి పశువులను కాపాడుకోవాలి. (ఇ. సి. ఎ. ఆర్.)

గ్రామసేవకులు

(4వ పేజీ కొరవ)

అక్కడ రైతులు పండించు విధానాలను చూసి, రైతులకు అనువైన పనిముట్లను సంరక్షణ విధానాలనుగూర్చి తెలుపుదురు.

పశుపోషణకూడా మనదేశంలో వ్యవసాయంతోటిదే. రెంటికి ఎటువంటి వ్యత్యాసముండదు. ఆ విషయాన్ని గుర్తించుకొనే శిక్షణకేంద్రంలోని పాశ్చాత్యపశువుల పోషణ విధానాన్ని, పశువులకు ఆహారం, పాలపరిశ్రమ మొదలగు వాటిలో అన్ని అంశాలను బోధిస్తుంది. పశువుల ప్రథమ చికిత్సకేంద్రం ఏర్పరచబడివుంది. చుట్టుప్రక్కలగ్రామాలలో నాలుగైదింటిని నిర్ణయించి, అందలి యువక మండలులకు, మహిళామండలులకు పశువులను ముఖ్యంగా 'ముర్రాజాతి' ఎద్దులను యిస్తారు.

కోళ్ళ పరిశ్రమను దేశంలో అభివృద్ధి చేసేనిమిత్తం ఎన్నో కార్యక్రమాలు రూపొందబడుచున్నాయి. ఈ కేంద్రం కోళ్ల పరిశ్రమాభివృద్ధికి చేసే ముఖ్యమైన కార్యక్రమం-గ్రామాలలోని యువక, మహిళామండలులకు మేలుజాతి కోళ్ళను ముఖ్యంగా 'వైట్ లెగ్ హార్న్' మరియు 'రోడ్ ఐలండ్ రెడ్' జాతులను ఉచితంగా యివ్వడం. ఒక్కొక్క కేంద్రానికి కొన్ని గ్రుడ్లను కూడా సరఫరాచేస్తుంది. నేడు మానవులు - ముఖ్యంగా భారతీయులు - తినికొనే ఆహారం బలవర్ధకం కాకుండా వుంది. అందువల్ల కనీసం సగటున రోజుకు ఒక కోడిగ్రుడ్డునయినా తినికోవాలన్న విషయాన్ని ప్రజలకు తెలియజేసేందుకే యీ కార్యక్రమం. భారత దేశంలో ప్రపంచ కోళ్ళ జనాభాలో సుమారు సగసవంతు (సుమారు 95 మిలియన్లు) వున్నప్పటికి సగటున మానవుడు సంవత్సరమునకు ఎనిమిది గ్రుడ్లను కూడా సేవించలేకుండా పోతున్నాడట. అదే అమెరికాలో 450 గ్రుడ్లను ఒక వ్యక్తి సేవిస్తున్నాడు. కోడి పెట్టెలనితో త్వరితగతిన వివిధ శీతోష్ణ పరిస్థితులలో కోడిపరిశ్రమను అభివృద్ధి పరచవచ్చును. ఈ విషయాలను శిక్షణకాలంలో ఒక ప్రత్యేక శిక్షణాధికారి కేంద్రంలోవున్న కోళ్ళ క్షేత్రములో, అందలి కార్యక్రమాలను వివరిస్తూ, వాటిని అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను తెలియచేస్తారు.

చేపల అభివృద్ధి, సహకారము, చిన్న మొత్తముల పొదుపువిషయాలను నిర్మాణాత్మకంగా చేపల కొలనులను, సహకార సంస్థలను, చిన్నమొత్తాల సేకరణలద్వారా అభ్యర్థులకు శిక్షణ గరుపుదురు. చిన్న చిన్న రోడ్లను నిర్మించుట, మరమ్మతులు చేయుట, కొయ్యపని మొదలగువాటిని కూడా నేర్పింతురు.

సాంఘికవిద్య

గ్రామీణ ప్రజలకు వికాసమును కల్గించు నిమిత్తం గ్రామసేవకులు తీసికొన వలసిన పద్ధతులను 'సాంఘిక విద్య' ద్వారా తెలియజేయుదురు. ఇందు ప్రతిదిన వార్తలను సంక్షిప్తంగా తెలియజేయు 'న్యూస్‌బోర్డులు' లిఖితపత్రిక, దర్శులు, సమావేశములు, ప్రదర్శనముల నేర్పరచుట, జాతీయ దినోత్సవాలను వేడుకగా జరుపుట, యువక, మహిళామండలులతో కలసి కృషిచేయుట మొదలగునవి ప్రత్యేకమైనవి.

పంచాయితీలు

గ్రామాలతో ఎక్కువగా పంచాయితీ ఎన్నికల సంరంభం వుంటుంది. వీటి నిర్వహణలో చేయదగు సూచనలుకూడా యివ్వబడతాయి. అప్పుడప్పుడు 'మాదిరి పంచాయితీ'లుకూడా ఏర్పరుస్తారు. ప్రతిమాసము సమావేశములు, ప్రత్యేక సంఘాలుగా సభ్యులతో జరుపబడుతాయి. అందు ముఖ్యమైన విషయాలను చర్చిస్తారు.

కేంద్రంలోని 'వార్తా కేంద్రము' శిక్షణగరువలకు పాఠ్యాంశములను సంక్షిప్తంగా అభ్యర్థులచే తయారుచేయబడిన చార్టులను, కొన్ని అచ్చయిన చార్టులను, చిన్నచిన్న ప్రకటన పత్రాలనుకల్గి, గ్రామాలలో ప్రదర్శించేందుకు ఒక చిన్నసైజు ప్రొజెక్టరును, కొన్ని ముఖ్యమైన ఫిల్ములను కలిగియుంటుంది.

సేవికలకు కొన్ని ప్రత్యేకశాఖలు

గ్రామసేవికలకు పురుషులతో గరుపబడే శిక్షణేగాక ప్రత్యేక 'గృహనిర్వహణ కార్యక్రమాలలో' (Home Science) ప్రత్యేకంగా శిక్షణ నిస్తారు. ఆధునికంగా పేడను ఎలా పొయ్యిలో వాడి, మరల ఎరువుగా వాడుకోవచ్చునో తెలియచేస్తారు. ఇందుకు ప్రత్యేకంగా రు 500/- ల ఖర్చుతో ఒక 'అవుపేడ గాస్ ప్లాంటును' శిక్షణ కేంద్రంలో ఏర్పరచారు. బట్టలను ఇస్త్రీ చేయుటకు నవీనంగా. తక్కువ ఖర్చుతో చేయబడిన పరికరములను, బట్టు పరికరములు, బొమ్మలను తయారుచేయుట మొదలగునవి స్త్రీలకు బోధించబడతాయి.

నిర్వహణాధికారులు:

ఈ శిక్షణ కేంద్రమును నిర్వహించు బృందము చాలా సహకారంతో, ఓపికతో, మనోధైర్యంతో అభ్యర్థులకు శిక్షణనిచ్చును. కేంద్రమునకు ముఖ్య సారధి ప్రిన్సిపాల్. ప్రస్తుతం శ్రీ యు. సన్యాసిరావు గారు ప్రిన్సిపాల్‌గా యున్నారు. వీరు ప్రభుత్వం తరఫున కొన్ని మాసాలలో వున్నత శిక్షణకై అమెరికా వెడుతున్నారు. కేంద్రంలో పిన్నమంది వివిధ శాఖలపై అధ్వర్యం వహించు 'ఇన్‌స్ట్రక్టర్లు' వుందురు. స్త్రీలకు ఒక చీఫ్ ఇన్‌స్పెక్టరు, ఆమెక్రింద ఇద్దరు, ముగ్గురు ఇన్‌స్పెక్టర్లుందురు. ఇతర సిబ్బందికూడా వుండును.

గ్రామసేవకులే నిజమైన ప్రజా సేవకులు. వారు నిర్భయంగా, సంపూర్ణ సహకార, సహాయములను గ్రామ ప్రజలకిచ్చి, వారిని అభివృద్ధికితెస్తే, గ్రామరాజ్యం అనుకున్నరోజుకంటే త్వరితంగా వస్తుంది. మహాత్ముడు కలలుగన్న 'రామరాజ్యం' ఎంతోదూరంలో లేదనిపిస్తుంది. అదే భారతావనికి మోక్షం. అనాడే భారతావని 'మూడుపూవులు - ఆరుకాయలుగా' పరిణతి నొందుతుంది.

ఈ వ్యాసమును వ్రాయునిమిత్తం నాకు సంపూర్ణ సహాయ, సహకారముల నొసగిన ప్రిన్సిపాల్ శ్రీ యు. సన్యాసిరావుగారికి, వార్తాకేంద్ర నిర్వహణాధికారి శ్రీ రామారావుగారికి కృతజ్ఞతలు.

ఉపాధ్యాయులు

(4-వ పేజీ కొరవ)

సంత ఎక్కువగా అందరికీ సహాయపడడమే ప్రభుత్వ ఆశయమని చెప్పారు.

కొరిమెర్ల హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ రాఘవ సీతారామయ్యగారు వందన సమర్పణం గావించారు.

పై సంఘానికి శ్రీ కానుకోలు రామస్వామిరావు అధ్యక్షుడుగ; శ్రీ టి. రాఘవయ్య (ముదివర్తిపాలెం హెడ్మాస్టరు), శ్రీ టి. మునుస్వామినాయుడు (ఆత్మకూరు హెడ్మాస్టరు) ఉపాధ్యక్షులుగ; శ్రీ రాఘవ సీతారామయ్య (కొరిమెర్ల హెడ్మాస్టరు) కార్యదర్శిగా ఎన్నుకోబడినారు.

శ్రీయుతులు రామస్వామిరావు, రాఘవ సీతారామయ్య, టి. రాఘవయ్య, టి. మునుస్వామినాయుడు, శ్రీ రామగిరి నీలకంఠరావు, గుర్రం రాధాకృష్ణయ్య, కె. బలపతిరావు, ఎస్. శంకరయ్య గారలతో నిబంధనావళి ఉపసంఘం ఏర్పరుపబడింది.

కార్యవర్గం, ఉపసంఘం పేర్లుచూస్తే అందరూ హెడ్మాస్టర్లుగానే కనబడతారు. ఇందులో ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం లేదా? —మా. వి.

పంచాంగం

నిర్దుష్ట ముహూర్తమ్

మార్చి 5 తేది గృహారంభ, గృహప్రవేశ, దేవాలయారంభ, విగ్రహప్రతిష్ఠ, ధ్వజస్తంభప్రతిష్ఠ, సర్వశుభకార్యములకు మంచి ముహూర్తము.

మార్చి 1 తేది ముహూర్తదినము.

గురుచలనం

మార్చి 19 తేది గురువు మేష రాశి ప్రవేశం.

ఫిబ్రవరి తిథి

29. శని విదియ సా. 5-36 గం.వ

మార్చి తిథులు

1. ఆది	తదియ	సా.	6-13 గం.వ
2. సోమ	చవితి	రా.	7-24 గం.వ
3. మంగళ	పంచమి	రా.	8-58 గం.వ
4. బుధ	షష్ఠి	రా.	10-52 గం.వ
5. గురు	సప్తమి	రా.	12-58 గం.వ
6. శుక్ర	అష్టమి	రా.	3-08 గం.వ

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

★ లోకవృత్తం ★

(3వ పేజీ తరువాయి)

సోషలిజం పంథాలో దిద్దుకొనుటకు అంగీకరించవలసి యున్నది. అప్పుడే లోకోద్ధారకుల ఆదర్శాన్ని యిది పొందగలవు.

ఇండోనీషియా మార్గము, పాకిస్థాన్ మార్గము కంటకావృతమైనవి. అవి తమ పద్ధతులు కావని ఆలీన రాజ్యాలు వేనోళ్ళ చాటవలసి వున్నవి.

• • •

లోకోద్ధారకులకు పరస్పర యుద్ధకాండలో కొన్ని పట్టు విడుపులు కలిగినట్లున్నది. ఫిబ్రవరి పదిహేనవ మాస్కోలో కృశ్చేవ్ గావించిన ప్రసంగంలోని కొన్ని భాగాలు ఈ సందర్భంలో గమనించదగియున్నవి. అందులోని ఒక భాగం వినండి:- "మన వ్యవసాయంలో ఉత్పత్తి శక్తిని వృద్ధి చేయటంకోసం, కేపిటలిస్ట్ దేశాలలో విజ్ఞానశాస్త్రం వ్యవసాయ క్షేత్ర కార్యకలాపం సాధించిన మన కార్యాలను శ్రద్ధతో పరిశీలించవలసి యున్నది. మన ఉత్పత్తిని యాంత్రిక సహాయంద్వారా, ఎరువులద్వారా రెండింతలు మూడింతలు పెంచవలసి యున్నది. ఒకప్పుడు యిది అసాధ్యమనిపించెను. కాని నేడది చాలా సులభమవుతున్నది. విజ్ఞాన శాస్త్రాభివృద్ధి సహజంగా అంతర్జాతీయ మైనది. గొప్పసాధనలు సోషలిస్ట్ సీమలలోను, కేపిటలిస్ట్ దేశాలలోనూ జరిగినవి. అందువలన మనం కంచలు వేయరాదు. కేపిటలిజం వద్దనుండి నేర్చుకోవలసిన ప్రాధాన్యాన్ని లెనిన్ సర్వదా నొక్కి వక్కాణించేవాడు."

ఇంకా వినండి: "పశ్చిమలలో మన సప్తవర్ష ప్రణాళిక లక్ష్యములు సిద్ధించినవి. మనం తమతో పోటీపడి ఎగబ్రాకుతున్నామని అమెరికా మొదలయిన కేపిటలిస్ట్ దేశాలు గమనించినవి."

ఇంకా వినండి: "మన సమష్టి క్షేత్ర వ్యవసాయకులకు వృద్ధాప్యంలో పింఛెన్లు యిప్పించవలెను. ప్రస్తుతం ప్రభుత్వ పింఛెను స్కీములో లేనివారిని అందులో చేర్చవలెను. ఈ పింఛెన్ నిధికి వ్యవసాయకులు తమ ఆదాయంలో ఒక భాగాన్ని విరాళంగా యిస్తారు".

• • •

కేపిటలిజంవద్ద నేర్చుకోవటానికి సిద్ధంగావున్నా, ఆ ప్రపంచానికి అధికంగా తీసిపోయినందువలన సైనిక శక్తుల నుఆయుధాలను రష్యా తగ్గించుకుంటున్నదని లోకం విశ్వసించటం పొరపాటని కృశ్చేవ్ ఆ ప్రసంగంలోనే స్పష్టంగా తెలియజేసినాడు. ఆయన అంచనాప్రకారం కేపిటలిస్ట్ ప్రపంచంకంటే ఎక్కువ సైనికశక్తిని రష్యా తదితర దేశాలు కలిగివున్నవి.

రష్యా సైరుగుదల అధికంగా అమెరికా కంటే తక్కువని, ఆ అంతరం యింకా ఎక్కువ అగుచున్నదని అమెరికను ప్రభుత్వానికి వెళ్ళిన రిపోర్టులు సత్యం కావని కూడా కృశ్చేవ్ తెలియచేశాడు.

• • •

నిరాయుధీకరణకు రష్యా సిద్ధపడుతున్నప్పటికీ, ఆ విషయమై చర్చలు యిక మీద జనీవాలో జరుగరాదని రష్యా ప్రభుత్వం తెలియపరచింది. అమెరికన్ గూఢచారుల దుష్ప్రవర్తనను అరికట్టలేని స్విట్జర్లాండ్ ప్రభుత్వపు నగరంలో తాముండజాలమని రష్యా సభ్యారువారు పట్టుబట్టినారు.

నిరాయుధీకరణ చర్చలకు రష్యానుంచి వచ్చిన ప్రతినిధులలో ఒకరు రాజకీయంగా ఆశ్రయమడగటం, అమెరికా అంగీకరించటం వెంటనే సంభవమైనవి. అట్టి ఆశ్రయాన్ని నిరాకరించే అధికారం అమెరికా పంచి ప్రభుత్వానికి వుండటాండు. కావున ఆశ్రయం సులభంగా దొరికింది. కాని, యిందువలన, తన ప్రతిష్ఠకు దెబ్బ తగిలిందని రష్యా భావింది కృద్ధురాలైనది.

స్వీడన్ దేశపు స్టాక్‌హోమ్ నగరంలో నిరాయుధీకరణ చర్చలు యికమీద సాగవలెనని రష్యా సూచించింది.

• • •

బ్రిటిష్‌మాజీ ప్రధానిమేక్మిలన్ వృద్ధాప్యంలో వచ్చే పింఛనుకు దరఖాస్తుపెట్టుకొన్నాడు. లోగా చర్చిల్, అట్లీగారలు యిదేవిధంగా దరఖాస్తులిచ్చి పింఛన్లు పొందుతున్నారు. వారికొక్కక్కరికి సాలికి రెండువేలపౌన్లు అనగా షుమారు ముప్పది వేల రూపాయలు దొరుకుతవి.

అరవైపేళ్ళుదాటినపిమ్మట ఆవ్యక్తికి ఇతరమైన సంపాదన ఎంతవున్నప్పటికీ పింఛన్ పొందటానికి అర్హుడు. మేక్మిలన్ 65 ఏళ్ళ వయస్సులో వుండగా ప్రభుత్వ పింఛన్ శాఖ వద్దనుండి విచారణవచ్చింది. అప్పుడాయన తనకు సంపూర్ణంగా ఉద్యోగం వున్నదని తెలియజేసినాడు. మళ్లా ఆయనకు 70వ జన్మదినం సమీపిస్తూవుండగా ఆ శాఖవారు జ్ఞప్తిచేశారు. అందువలన మేక్మిలన్ భార్యా సహితంగా పింఛనుకు దరఖాస్తుపెట్టి, ఇద్దరికీ వారానికి ఏడు పౌనుల ఆరు పెన్నీలు అనగా 105 రూపాయల 37 న. పై. పింఛన్ లభిస్తుంది.

దేశానికి సేవచేసిన వారిని ఆవిధంగా కాపాడే మార్గం ఆదేశంలో వున్నది కనుకనే కరప్షన్ చాలతక్కువ. మనదేశంలో ఎవడికి దొరికింది వాడు కొట్టుకు తినడమే ఒక రాజకీయ విద్యగా రూపొందినది గనుక కరప్షన్ హద్దుమీరింది. దీని విషయమై మన సదాచార సంపన్నులు శ్రద్ధ వహించవలసి యున్నది.

• • •

ఎర్రచైనాకు ఐక్యరాజ్యసమితిలో స్థానాన్ని కల్పించటానికి బర్మాప్రభుత్వం ఆరంభించినకృషి కొనసాగుతుందని అధినేత నెవిన్ ఎర్రచైనా ప్రధానికి విందు యిచ్చిన సందర్భంలో తెలియజేశాడు.

పాశ్చాత్య రాజ్యాలకు చెందిన ఫ్రాన్స్ ద్వారా ఎర్రచైనాకు ఐ. రా. స. లో స్థానానికి ప్రోత్సాహం జరుగుతుండగా, ఎర్రచైనా దండయాత్రకు గురియై దెబ్బతిన్న యిండియా ప్రోత్సాహంకూడా లభించగా, బర్మాతోడ్పాటు దొరకటం విడ్డూరంకాదు. కాని బర్మా అధిపతి అదే ప్రసంగంలో యింకొక్కమాట అన్నాడు: "బర్మా అవలంబించే కచ్చితమయినశాంతి, తాటస్థ్యమార్గాలను చైనా ప్రభుత్వం సంపూర్ణంగా ఆదరించింది, అందుకు ఎక్కువగా తోడ్పడింది."

దీనిభావమేమి తిరుమలేశా?

• • •

గేబన్ అనే ఒక పశమలి ఆఫ్రికా సీమలో కల్లోలం జరిగినపిమ్మట, కూల్చబడిన ప్రభుత్వాన్ని ఫ్రెంచి సేనలువెళ్ళి మళ్ళీ నిలబెట్టినవి.

కల్లోలంలో ఎర్రచైనా అదృశ్యహస్తం వుండెనుకనుక, ఫ్రాన్స్, ఎర్రచైనా గుర్తింపులకు హద్దులేమిలో తెలియపరచుటకై నియంత దీగాల్ యీ పని చేయించెనని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. కావచ్చును. నిజం నిలకడమీదగాని తెలియదు.

• • •

పాకిస్థాన్ పితఅయిన జిన్నాసోదరి కుమారి ఫతీమా ఆసీమ ప్రభుత్వపు సమాచార శాఖమంత్రివలన విచిత్రమైన వాక్యాలను వినవలసివచ్చింది. ఫిబ్రవరి పదిహేనున యాబ్ వంటుగ సందర్భంలో, వయోజన ఓటింగ్‌ద్వారా శాసనసభలకు ఎన్నికలు ప్రత్యక్షంగా జరుగవలెనని ఆమెచెప్పినది. అది ఆమె అపరాధమైనది. ఆమె అట్లా మాట్లాడకూడదట.

అంతేకాక అయూబ్‌ఖాన్ పక్షమునకు చెందిన ముస్లింలీగ్ భాగంకాక రెండవ భాగానికి ఫతిమా తోడ్పడటం రెండవ అపరాధమైనది. కాగా, కాశ్మీర్ సమస్యకు పశ్చిమ బంగాళంతో జరిగిన సంఘర్షణలకు ఆమె ప్రకటనలలో తావేలేకుండెనట. అది మూడవ అపరాధమయినది.

ఫతిమాఅభిప్రాయంలో కొందరు తామే దేశభక్తులమని జ్ఞానసంపన్నులమని విర్రవీగి దేశాన్ని చెడగొట్టటమే పాకిస్థాన్ యొక్క అస్థిరత్వానికి కారణం. వి ప్రజల బలమనే పునాదితో పాకిస్థాన్ నిర్మాణమయినదో అట్టి ప్రజలనే అవలక్ష్యపోయుట తప్పని ఆమె భావించినది.

ఇట్లున్నది పాక్ ప్రభువుల పరిస్థితి.

వారం...వారం

(3వ పేజీ తరువాయి)

పరిశీలకుల భావమట్లేయున్నది. అది రాజకీయ బధిరత్వ మంటున్నారు. ఈ కావు మిచ్చినదెవరు? అమెరికన్లట.

తాత్పర్యం? కాశ్మీర్‌లో చర్చ ఐ.రా.స. లో జరిగినపుడు-నీ పరువుకాపాడి, శృంగభంగం కాకుండా అవలకు పంపితిమిగదా, ఇక జాగ్రత్తగా నడుచుకో - ఆ ఎర్రచైనాతో సరసం అధికం కానీయకు-విరసం లేకున్నా-మైత్రి సంధిపత్రాలదాకా పోవద్దుసుమా!-కాదేని... - అని అమెరికన్లు పాక్‌ప్రభువులను గట్టిగా హెచ్చరించారట.

అందువలన, సాధారణ వాణిజ్య, సాంస్కృతిక లాంఛనాలను పరస్పరం జరుపుకోడం పరవాలేదు గాని, భాయీ-భాయీ పథకాలు కుదరవని పాక్‌నియంత ఎర్రచైనా ముఖ్యునికి తెలియజేసినాడట.

• • •

ఐ. రా. స. లోనుండి తన కాశ్మీర్ నితికనుకూలంగా పాకిస్తాన్ ఏమీ తేలేకపోయిందట. బ్రిటిష్, అమెరికన్ 'సమ్మక ద్రోహం'(మనవ్యాఖ్యానం ప్రకారం)వలన మనకూ విశేషంగా పరిస్థితి అనుకూలించకుండా పాకిస్తాన్ చేసుకోగల్గింది. ఈసారి ప్రయత్నంలో ఏమవుతుందో చూద్దాం. అప్పటికి ఏది ఏరూపంలో వుంటుందో?

• • •

మంత్రుల ఆస్తిపాస్తులను తెలియజేయవలెనంటే ఆర్థికమంత్రి కృష్ణమాచారికి యెందుకో అంతకోపం? మంత్రులంటే సన్యాసులైపోవలెనా, దిగంబరులైపోవలెనా అనే ధోరణిలో ఆయన సమాధానంచెప్పటం ఏమంత సబబుగాలేదు.

ప్రభుత్వంవైపునుండికాక, పార్టీవైపునుంచి ఆవిషయంలో బందోబస్తుచేయటానికిమాత్రం సభ్యులు దయతో అంగీకరించినారు.

పార్టీలోనైతే కొంతవరకు అంతరంగికంగా చీవాట్లతో సర్దుబాటైపోతుందనీ, ప్రభుత్వంద్వారానైతే ప్రజలముందు రభస అయిపోతుందనీ అభిప్రాయమా?

కైరాజావిషయంలో పార్టీ బందోబస్తు ఏపాటిదనదో తెలియదు. పబ్లిక్ విచారణ న్యాయమూర్తిద్వారా జరిగితేగాని ప్రజలకు సంతృప్తికలగదని చివరకు తేలింది.

లోగడ మాజీ ఆర్థికమంత్రి, కృష్ణమాచారి పూర్వీకుడు చింతామణిదేశ్‌ముఖ్ మంత్రులు వగైరాల కరప్షన్ కేసుల విచారణకై ఒక పబ్లిక్ పద్ధతిని ప్రవేశపెట్టవలసిందని కోరినప్పటినుంచీ పార్టీలోపలనే దోషులని ఆరోపింపబడినవారిని విచారించి అక్కడికక్కడే ఆవిషయాన్ని ముగింపు చేయవలయుననే అభిలాష పరిపాలనలో వున్నపార్టీకి అధికమైనది. ప్రధానమంత్రి ఊతకూడా దానికి దొరికింది. అయినా, దేశం దానిని మెచ్చలేదని చెప్పవలెను.

కరప్షన్ పార్టీలకు అతీతమైనసమస్య. అన్నిపార్టీలవారు ఏకమై కరప్షన్ కేసులను తీర్మానించడానికి ఒక విశిష్టమైనమార్గాన్ని అవలంబించవలెను.

బ్రిటిష్‌ప్రజాస్వామికంలో కరప్షన్ ఆరోపణగల మంత్రులవిషయంలో అట్టి ప్రభుత్వానికి చర్చిల్ సహాయపడినాడు. ఇదేవిధంగా వి కన్సర్వేటివ్ ప్రభుత్వానికైనా లేబర్ పార్టీ తోడ్పడుతుంది. మనం నేర్చవలసిన నీతిమార్గమట్టిది.

కూనిరాగాలు

(5వ పేజీ తరువాయి)

వీరు రాజకీయాల్లో ఇప్పుడిప్పుడే ప్రవేశించారు, ప్రజానమస్యలను అవగాహన చేసుకొంటున్నారు, ఈపని చేశారంటే-నెల్లూరుసంగతేమోగాని, నామటుకునేను, నాతోటాటు పలువురు పండితమిత్రులవీరికి శాశ్వతంగా ఋణపడివుంటాము.

ఈ సందర్భంలోనే మరో విషయం జ్ఞాపకమొస్తున్నది. ఇటీవలికాలంలో మన జిల్లాలో బాగా పుస్తకాలు సేకరించినవ్యక్తి కీ. శే. కవికోకిల దువ్వూరి రామిరెడ్డి. ఆయనకూ పెద్ద గ్రంథాలయంవుండి పెమ్మారెడ్డిపాళెంలో. కవికోకిల కుమారుడు వేణుగోపాలరెడ్డిగారు సాహిత్యంపట్ల గౌరవంవున్నవ్యక్తిగనుక తనతండ్రి సేకరించినగ్రంథాలను చాలభాగం ప్రొగ్రెసివ్‌యూనియన్ లైబ్రరీకి యిచ్చివున్నారు. ఆయనే మొన్న నాతో ఈమాటఅన్నారు. కుమారరాజాగారూ! మీరూ యీపని ఎందుకు చేయకూడదు?

• • •

నెల్లూర్లో మన కామ్రేడుల సత్యాగ్రహ పాతాళభైరవం చూస్తుంటే వేమన్నగారి సూక్తి "చిత్తశుద్ధిలేని శివపూజలేలయా" అనేది జ్ఞాపకమొస్తున్నది. అసలు ఈ సత్యాగ్రహంపట్ల చాలమంది స్థానిక కమ్యూనిస్టు నాయకమ్మన్యుల్లో నమ్మకం వగైరాలు బొత్తిగా వున్నట్లులేదు. లోపల లుకలుకలు, సిద్ధాంత విభేదాలువున్నా పైకిమాత్రం పార్టీప్రతిష్ఠ వుంటాకోవడం కోసం, గుర్తింపుకోసం పెనగులాడుతూ ఈ సత్యాగ్రహ నాటకాలు వేస్తున్నారు, గారడీలు చేస్తున్నారు. జనంలో తమ పార్టీకి ఎప్పుడో పట్టుపోయిందిగనక రైతుల పేర కమ్యూనిస్టు సోదరులు జరుపుతున్న ఈ సత్యాగ్రహ నాటకం నిరసనంగా తయారయింది.

పంతులమీద మార్చి మార్చి వేస్తున్నారు అలుపులేక్కుకొంటూ. ఇవాళ 'కుడి' కమ్యూనిస్టులు చేస్తే; రేపు 'ఎడమ' కమ్యూనిస్టులు గుంపులుకట్టి, 'సత్యాగ్రహం' అని అట్టలుగట్టి చూపుతున్నారు. రైతులు, గిరిజనులు మద్దుకయినాలేరు. పూర్వం గాంధీగారి హయాంలో సత్యాగ్రహాలు దీక్షతో, మహోద్రేకంతో, ఉప్పెనగా, ప్రజాప్రెల్లవగా జరిగేవి. మరి ఇప్పుడో నానా సంకరమైపోయింది; సత్యాగ్రహమంటే పచ్చుదనానికి సూచనగా తయారయింది.

ఈ కమ్యూనిస్టుల సత్యాగ్రహంలో పాల్గొంటున్న ఆ కొద్దిమందిలో 'తులసి తీర్థం' సేవించి వచ్చిన వారుకూడా కనపడుతున్నారు. ఈరకం జనాన్నికూడా కూడగట్టుకొని, వాళ్ళచేత కేకలు వేయిస్తున్నారు. ఇవిదాలక పిల్ల చైతక్కలాడ్డానికి యానాదుల కీలుగుర్రాల డ్యాన్సులు పెట్టించి సత్యాగ్రహాన్ని అభాసుపాలు చేయిస్తున్నారు. చూసినవారికి ఇది సత్యాగ్రహమా పీధిభాగోతమా అనిపిస్తున్నది. ఉదాత్తమైన సత్యాగ్రహ సిద్ధాంతం ఇట్లా కామ్రేడ్ల చేతిలో పతనమైపోతుంటే పూర్వపు పవిత్ర కాంగ్రెసువాది ఎవరైనా ఇందుకు నిరసనగా ఎందుకని నిరాహారదీక్ష చేయలేదాఅని అనుమానంగా వుంది.

చిత్తూరు సబ్ కోర్టులో

E. P. No. 82 of 1962. O. S. No. 91 of 1951.

రెడ్డివారి పెమ్మిరెడ్డి .... —వాది.

రెడ్డివారి మంగమ్మ .... —ప్రతివాది

పై మనువులో ప్రతివాదికి బాధ్యపడిన షెడ్యూలు సొత్తులను పై కోర్టువారి యెదుట పై కోర్టువారి వలన 16-3-1964 తేదిన బహిరంగముగా యేలము వేయబడును.

షెడ్యూలు:

చిత్తూరు డి॥ వాయిల్పాడు సబ్ డి॥ మదనపల్లె తాలూకా, వెంగెంవారిపల్లె గ్రామములో:-

సర్కారు తరి	సర్వే నె.		య. సెంట్లు.
,,	కుమ్కి	26 పైకి	0—32½
,,	,,	27 పైకి	0—46

ఇందులో యుండగల కపిల బావిలో ¼ భాగం.

,,	,,	135	5—93
,,	,,	136	10—49
,,	,,	140	6—18
,,	,,	142	7—39
,,	,,	146	3—30
,,	,,	147-2	0—09
,,	,,	147-7	0—12
,,	,,	149-4	0—04
,,	,,	155	2—32
,,	,,	158	11—10
,,	,,	159	9—39
,,	,,	147-4	0—16
,,	,,	147-8	0—38
,,	,,	149-1	4—16
,,	,,	129	3—58
,,	,,	96	0—53
,,	,,	141	11—16
,,	,,	143	4—10
,,	,,	163	7—89
,,	,,	187-2	1—80
,,	,,	134	1—69

82 చింతచెట్లలో ¼ భాగం.

—మతింపు రూ. 3000/- లు.

-: షెడ్యూలు :-

చిత్తూరు డి. వాయిల్పాడు సబ్ డి. మదనపల్లె తా॥ నిమ్మనపల్లె గ్రామంలో:-

సర్కారు తరి	సర్వే నె.		య. సెంట్లు.
,,	,,	603-2 పైకి	0—4½
,,	,,	603-3 పైకి	0—7½
,,	,,	603-4 పైకి	0—3
,,	,,	606 పైకి	0—1
,,	,,	439-4	0—7
,,	,,	441-1	0—8
,,	,,	438-6	0—55

యిందులో 1/8 భాగం

,,	కుమ్కి	310 పైకి	0—30
,,	,,	303 పైకి	0—74
,,	తరి	536-13 పైకి	0—41½
,,	,,	1119 పైకి	0—12½

మతింపు రూ. 7000/- లు.

సదరు గ్రామంలో రాజవీధికి తూర్పు ఉత్తరం నగరిమడుగు సుబ్బారెడ్డి బాగాకు పడమర 457 నెంబరుకు దక్షిణం తూ-ద 12 గ. తూ-ప గజములకు పై చెక్కుబందిలో వుండగల కాళీజాగాలో ¼ భాగం మతింపు రూ. 2000/- లు.

సదరు పంచాయితీ సమితి జాగాకు [ద] రాజవీధికి [ప] మురంరెడ్డిగారి వెంకటరెడ్డి జాగాకు [ఉ] నిమ్మనపల్లెనుండి మదనపల్లెకు పోవురోడ్డుకు తూర్పు యీమధ్య తూ-ద 12 గ. తూ-ప 52 గ. పై చెక్కుబందిలోవుండగల కాళీజాగాలో ½ భాగం

—మతింపు రూ. 1500/- లు.

—వి. కె. వరదాచారి, డిక్రీహోల్డరు అడ్వకేటు.

—వి. కె. వరదాచారి, డిక్రీహోల్డరు అడ్వకేటు.

పాఠశాలల సమస్యలు

* * * ఒక పరిశీలన * * *

ప్రతివ్యక్తి తన బాల్యంనుండి యౌవనంలోగా కనీసం కొంతకాలమైనా ఉపాధ్యాయునివద్ద విద్య నభ్యసించును. వారి నుండే అఖిలభారత ప్రెసిడెంటునుండి గ్రామపంచాయితీ ప్రెసిడెంట్లు, జాతీయ నాయకులు, ఉన్నతాధికారులు చిన్న అధికారులు తయారవుతున్నారు.

కాని ఆ ఉపాధ్యాయుడుమాత్రం ఆనాటినుండి ఈనాటివరకు అదే పంథాలో జీవయాత్ర గడుపుతున్నాడు. తనవద్ద చదువుకున్న విద్యార్థి అభివృద్ధిగాంచినట్లు తెలిసినపుడు తనలోతానే గర్వపడతాడు, కారణం తను చిన్నతనంలో ప్రతిపిల్లవానిని గమనించి, వారి లోటుపాట్లు పెద్దలకెరిగించి, వారినడవడిని చక్కదిద్ది క్రమబద్ధంగా చక్కజేసి, కాలేజి చదువుకు పంపగలిగినాడు. ఇది పాతసంప్రదాయము. ఆనాడు విద్య పరిమితముగానే వుండింది.

స్వాతంత్ర్యము వచ్చినతర్వాత విద్యార్థులసంఖ్య ఎక్కువై ఉపాధ్యాయుడు పిల్లలను గుర్తించడానికి వీలులేకుండా పోయినది. పిల్లలకు క్లాసులోచెప్పిన పద్ధంగాక

> **శ్రీ గుండాల వెంకటసుబ్బారెడ్డి**
> (మునిసిపల్ కౌన్సిలర్)

నోట్సురాయుట కేవలం జరిగిపోవుటమాత్రం జరుగుచున్నది. యీ పిల్లలు ప్రజాస్వామ్య నిధులమని చెప్పుకొనే రాజకీయనాయకుల పలుకుబడితో పరీక్షలు గడచిగట్టెక్కి పేరుకుమాత్రం ప్యాసవుతున్నారు. ఉపాధ్యాయులుకూడా సంవత్సరము తరబడి ఒకే స్కూలులో వుంటూ, వారివద్ద ట్యూషన్లు చెప్పించుకునే విద్యార్థులను మాత్రమే గుర్తించుచూ మిగతా విద్యార్థులను గాలికి వదలివేయుచున్నారు. ఎవరైనా ఈ పరిస్థితిని చక్కదిద్ద ప్రయత్నించినా, అధికార్లపై వత్తిడితెచ్చి, పదిపన్నెండు సంవత్సరములు అదే స్కూలులో వుంటున్నారు. ఈ పరిస్థితి చక్కబడాలంటే మున్సిపల్ ఛైర్మెన్‌గారు తన P. I. P 160 పథకం కచ్చితంగా అమలుపరుచుటొక్కటేమార్గము.

కొందరు సెకండరీస్కూలు హెడ్మాస్టర్లు తాము మంత్రులుగ మిగతావారిని తమ ఓటర్లుగాను భావించుచూ కనీసము వారు నిర్ణయించుకొన్న టైంప్రకారం పోవలసిన క్లాసులకు పోకపోవడము, స్కూలుజరిగే వేళల్లో మున్సిపల్ఆఫీసు, డి. ఇ. ఓ. ఆఫీసులచుట్టూ ప్రదక్షిణాలుచేయుటం మామూలైంది. స్కూళ్లల్లో గుమాస్తాలున్నా వారి పనులకు పంపక తామే యీయాత్రలను చేసుకొనితిరగడంలోని రహస్యంఏమిటో? కొన్నిస్కూళ్లలో టీచర్లకుకూడా పిల్లలు బెంచీలమీద కూర్చొనేదానికైనా నోచుకోలేదు. పిల్లలవద్దనుండి వసూలుచేసే స్పెషలుఫీజు తగువిధంగా వినియోగించడానికి యేర్పాటుచేయబడ్డ కమిటీవున్నా అది కేవలం నామమాత్రంగానే వుంటున్నది. ఆ కమిటీని కమీషనరుగారు స్వయముగా నియమించి గమనిస్తూవుంటే పరిస్థితి కొంతమెరుగుపడగలదు. ఇప్పుడున్న డి. ఇ. ఓ. గారు దీనికిముందు పబ్లిక్ ట్రైనింగుస్కూలు హెడ్మాస్టరుగా పనిచేసిన అనుభవంతో స్కూళ్లలోజరుగు అరాచక చర్యలను నివారించుటకుగాను పట్టుదలతో పనిచేస్తున్నారు. వీరు తన మొదటిచర్యగా ఆఫీసులోనివారికి కూడా తెలియపరచకుండానే స్కూళ్లలో వేలకువేలుగా నిల్వవున్న స్పెషల్‌ఫీజును రక్షణనిధికి జమ కట్టించినారు. ఇంకొకరికి యిది సాధ్యమయ్యేదికాదు. యిటీవల కొన్ని స్కూళ్ళ మీద వచ్చిన రిపోర్టులననుసరించి తానే స్వయంగా తనిఖీచేసి పరిస్థితులను చక్కదిద్దాడు.

స్పెషల్‌ఫీజు సంవత్సరమునకు ఒకటవఫారంనుండి మూడవ ఫారంవరకు రు. 10 లు, 4వ ఫారం నుండి 7 వరకు రు.26 లు వసూలు చేస్తున్నారు. యిది చాలా అధికము. కాబట్టి గవర్నమెంటు వారు, మునిసిపాలిటీవారు దీనిని తగ్గించుట చాలా అవసరము. ఎలిమెంటరీ స్కూలుతనిఖీకిగా సూపర్వైజరుగారున్నా, సెకండరీస్కూళ్ల తనిఖీకిమాత్రం ఎవ్వరు లేరు. వీటిని జిల్లాపరిషత్ అధ్వర్యంక్రింద నడుపబడిన బాగుండును. లేనియెడల మునిసిపాలిటీ సూపర్వైజరును నియమిస్తే వీటికి కొంతమేలు కలుగుతుంది. ఇకమీదనైనా కమీషనరుగారు సెకండరీస్కూలు విషయంలో శ్రద్ధవహించి స్పెషలుఫీజు లెక్కలుమాటి కేషియా, స్టేగ్రౌండు వగైరా రిపేర్లకు నెలకు వందలుదాటుతుందనే మాటలలో ఎంత నిజమున్నదో గమనించి సర్దుబాటుచేయవలసిందిగా కోరుచున్నాము.

గవర్నమెంటువారు సెకండరీ గ్రేడు వారికి రిటైరయ్యే వయస్సు 58 సంవత్సరములుగానిర్ణయించి, ఎ. ఇ. డి.వారికిమాత్రం మామూలుగానే వుంచారు. ఒకే స్కూలులో వున్న అందరికి ఒకే పద్ధతిగా టి. ఒ. వర్తించునట్లు చేయుటమవసరం. సాధారణంగా ఉపాధ్యాయులు తమ ఉద్యోగ కాలంలో కేవలం గడియారంలోని ముల్లు మాదిరిగా పనిచేసి రిటైరైన తర్వాత స్వస్థలాలుచేరుకొని చేయుటానికేమిలేక "An idle man's brain is a devil's workshop" అను ఆర్యోక్తిప్రకారంగా నిరాశా నిస్పృహలపాలవుతున్నారు. మన డి. ఇ. ఓ. గారు రిటైరైన టీచర్ల సాధకబాధకాలు బాగా ఎరిగినవారు కాబట్టి, స్కూలు ఉపాధ్యాయులు పిల్లలకు ప్రయివేట్లు చెప్పరాదనే ఆంక్షవిధించి, దానిని ఖచ్చితంగా అమలు జరిపిన, రిటైరైన టీచర్లకు కొంతకుకొంత జీవనోపాధి కలిగించినవారవుతారు.

హైదరాబాదులేఖ

(మొదటి పేజీ తరువాయి)

వుదారంగా కాకపోయినా-కుటుంబవిధింపు పద్ధతిని ప్రవేశపెట్టారు. ఇది తెలంగాణా ప్రాంతానికి కొత్తకాదు. నిజాం ప్రభుత్వం క్రిందనే ఈ పద్ధతివుండేది. ఆంధ్రప్రదేశ అవతరణ అనంతరం దీనికి స్వస్తిచెప్పారు.

ఇది మినహా ఇంక చెప్పుకోతగ్గది కొత్త బడ్జెటులో ఏమీ లేదనే చెప్పాలి. మైసూరు తరువాత భువనేశ్వర్‌లో ఎంతో గొప్పగా ప్రకటించిన ప్రజాస్వామిక సోషలిస్టు ఆదర్శప్రభావం ఎక్కడా కనిపించదు. ఆంధ్రప్రదేశ్‌లోనేకాదు, ఇప్పటివరకు పంజాబు, మహారాష్ట్ర, రాజస్థాన్ ప్రభుత్వాలు తమబడ్జెటులను ప్రకటించాయి; అక్కడకూడా ఈ ప్రభావం కనిపించదు.

పన్నుల ద్వారాను, అభివృద్ధి కార్యక్రమాలద్వారాను సామాజిక వ్యవస్థలో మార్పులు తెచ్చేపద్ధతి యింకా రాష్ట్రాల వరకు వ్యాపించలేదు.

ఇది ఎలావున్నా, అసలు ఆదాయవ్యయ అంచనాలు తయారుచేసే పద్ధతిలోకూడా మార్పు రావడంలేదు. ప్రతి సంవత్సరం బడ్జెటులో అంచనాలకంటే అసలుమొత్తాలు విపరీతంగా భిన్నిస్తూవుంటాయి. ఈ విషయాన్ని తెన్నేటి విశ్వనాథంగారు పదేపదే విమర్శిస్తూ వచ్చారుకూడా. కాని ఫలితం కనపడడంలేదు. సంవత్సరారంభంలోవేసే అంచనాలకూ సంవత్సరాంతం నాటికి అసలు ఆదాయం, వ్యయానికి కొంత తేడా ఎప్పుడూ వుంటుంది. కాని ఈ తేడా ఐదారుకోట్లనుండి పదికోట్లదాకా వుంటే విమర్శకు అవకాశం కలుగుతుంది. అంచనాలువేసే పద్ధతిలోనైనా లోపముండాలి, లేదా, ఏదో వుద్దేశంతో ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా అలా చేస్తూవుండాలి. ఇందువల్ల కొన్ని చిక్కులు వున్నాయి. ఉదాహరణకి ప్రస్తుత సంవత్సరమైన 1963–64 తీసుకోండి. గత ఫిబ్రవరిలో ఆదాయం రూ. 119 కోట్లు వుంటుందని అంచనా వేశారు. కాని సంవత్సరాంతానికి ఆదాయంలో రూ. 10.69 కోట్లు హెచ్చుదల వుంటుందని సవరింపు అంచనాల్లో పేర్కొన్నారు. సంవత్సరమంతా ముగిసి లెక్కలు తయారుచేసినప్పుడు ఈ హెచ్చుదల ఇంకా పెరిగినా ఆశ్చర్యముండదు. అలాగే ఖర్చు మొదటి అంచనాలకంటే సవరింపు అంచనాల్లో రూ. 8.48 కోట్లు పెరిగింది. ఇంత పెరిగినా, మొదటి అంచనాల ప్రకారం బడ్జెటులో లోటు వుండవలసిందిపోయి, రూ. 2.36 కోట్లు మిగులు కనిపించింది.

ఈ అంచనాల్లో పెరుగుదల ప్రభుత్వం ఆశించనిదికాని ఊహించనిదికాని కారణం కాదు. కేంద్రపన్నుల్లో రాష్ట్రం వాటా, రాష్ట్ర భూమిశిస్తు ఆదాయంలో పెరుగుదల, అమ్మకంపన్ను, మోటారుబండ్లపై పన్ను హెచ్చింపు, సారా షాపుల వేలం మొదలైన వాటివల్ల ఆదాయం హెచ్చింది. రూ. 3 కోట్లకుమించి బకాయీల వసూళ్ళ ద్వారానే వచ్చాయి. అయినా బ్రహ్మానందరెడ్డిగారు గత సంవత్సరం చేసిన బడ్జెటు ప్రసంగంచూస్తే, ఈ అదనపు పన్నుల ద్వారా రూ. 6 కోట్లకు మించిరాదని పేర్కొన్నారు. మొదటి అంచనాకి, సవరింపు అంచనాకి దాదాపు రెండింతలు తేడా వుండవలసిన అవసరమేమి వచ్చిందో తెలియదు.

ఇలా ఆదాయం అంచనాలు తక్కువగా లెక్కకట్టడంలో ప్రభుత్వ వుద్దేశం సాధారణంగా ఒకటైవుంటుంది. కొత్తగాపన్నులు విధించవలసిన ఆవశ్యకతను ప్రజలకు, విమర్శకులకూ నచ్చచెప్పవచ్చును. రెండవ సౌకర్యమేమంటే, ఆదాయం అనుకున్న దానికంటే హెచ్చుగా వస్తున్నప్పుడు ప్రభుత్వం కొత్త ఖర్చులను చేయవచ్చును. ఖర్చుపెట్టిన తరువాత సప్లిమెంటరీ గ్రాంట్సు పేర శాసన సభామోదం పొందవచ్చును. ఖర్చు ఎలాగూ జరిగిపోతుంది కనుక, సభ్యులు ఎంత విమర్శించినా ఫలితమేమీ వుండదు. ఇలా శాసన సభానుమతి ముందుగా పొందకుండా ఖర్చుచేసే పద్ధతిని ఎస్టిమేట్సు కమిటీవారు పలుమార్లు విమర్శించారు. అయినా కోట్లకొలది వెచ్చించడంలో శాసన సభ ప్రమేయం లేకుండా చూసే ప్రభుత్వధోరణిలో మార్పుకలగడం లేదు.

ఈ వారం విశేషాలు

(2-వ పేజీ తరువాయి)

ర్పించిన విషయమై పార్లమెంటులో కొందరు సభ్యులు అభ్యంతరాన్ని తెలిపారు.

• • •

మద్రాసు రాష్ట్రంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో, మద్రాసు నగరం కార్పొరేషన్ ఒక్కటి మినహాయిస్తే మొత్తంమీద కాంగ్రెసుపార్టీకి అత్యధిక మెజారిటీ లభించింది. మొత్తం 64 మున్సిపాలిటీల్లో 32 చోట్ల కాంగ్రెసు సంపూర్ణమైన మెజారిటీ సంపాదించుకొన్నది. మరో 16 చోట్ల అత్యధిక స్థానాలను సంపాదించుకొన్నది. కాంగ్రెసు సహకారంతో గెల్చిన స్వతంత్ర సభ్యులతో కల్పుకొని మొత్తం 56 మున్సిపాలిటీలలో కాంగ్రెసుపార్టీ పరిపాలన కొనసాగించవచ్చు. మద్రాసు నగరం కార్పొరేషన్‌లోమాత్రం 99 స్థానాలకుగాను ద్రవిడమున్నేత్రకళగానికి 49 స్థానాలు, కాంగ్రెసుకు 40 వచ్చాయి. స్వతంత్రపార్టీకి ఒక్కటీ లభించలేదు. కామేక్షకుమాత్రం ఒక్కసీటు దక్కింది.

వచ్చే జనరల్ ఎన్నికల ఫలితాలకు దిక్సూచిలా ఇవి సూచిస్తున్నాయికదూ?

• • •

గతవారం మద్రాసులో శ్రీ వి. టి. కృష్ణమాచారిగారు కాలధర్మం చెందారు. ఆయన తొలి వుపాధ్యక్షులుగా ప్లానింగ్ కమీషన్‌కు స్ఫూర్తినీ, గౌరవ స్థాయినీ కల్గించినవ్యక్తి.

• • •

ఈ సంవత్సరం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించిన వివిధ భారతీయ భాషలలోని 11 గ్రంథాలలో స్వర్గీయ త్రిపురనేని గోపీచంద్ రచించిన నవల "పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా" కూడావుంది. ఇంతకుపూర్వం మన తెలుగు అనువాదాలకు వచ్చిన అవార్డు – ఒక తెలుగు స్వతంత్ర 'నవల'కు రావడం ముదావహమే.

• • •

హిందీ, మరాఠీ, చిత్ర రంగంలో ఒకప్పుడు తారాపథాన్నందుకున్న శాంతఆప్టే తన 41 ఏట బొంబాయిలో మరణించింది.

ప్రకటన

21-2-1964 తేది 'జమీన్‌రైతు' పత్రికలో నెల్లూరు జిల్లా వక్ఫ్ కమిటీవారు, నెల్లూరు దక్షిణపార్శ్వంలో వుండు బారాషహీద్ దర్గామిట్ట, అందుకు సంబంధించిన ఖాళీస్థలం ముస్లిం వక్ఫ్‌బోర్డుకు చెందిన ఆస్తిఅనిన్ని, సదరుఆస్తికి పడమర నెల్లూరు చెరువు, తూర్పు పొదలకూరురోడ్డు, దక్షిణం [illegible], ఉత్తరం శ్రీ జిల్లా కలెక్టరువారి బంగళాలని హద్దులు యిచ్చి, సదరు చతుర్శ్రమ హద్దులలోని స్థలమును యెవ్వరు విక్రయం చేయకూడదని, అట్లు విక్రయం చేసినను అది చెల్లనేరదు అని హెచ్చరిక ప్రకటన చేసివున్నారు. సదరు ప్రకటన నిజమైనదిన్ని, దట్టనమ్మతమైనదిన్ని కాదు. సదరు చతుర్శ్రమ హద్దులలో కొంతస్థలం వ్యక్తిగతమైన ఆస్తిగావుంటూ వున్నది. సదరు ఆస్తి దర్గాకుగాని, వక్ఫ్ బోర్డుకుగాని సంబంధించిన ఆస్తిగాదు. సదరు వక్ఫ్ కమిటీలోని సభ్యులు వ్యక్తిగత భేదములను పురస్కరించుకొని కమిటీ ప్రోద్బలంతో అబద్ధప్రకటన చేసివున్నారు. కనుక వక్ఫ్‌కమిటీ సదరు హెచ్చరికను తగరీత్యా సవరించుకోవలయును. లేనియెడల తత్ఫలితమునకు కలుగు యావత్తు నష్టములకు సదరు కమిటీ – కమిటీ సభ్యులు జవాబుదారీగా వుండగలరని ఇందుమూలముగా తెలుపడమైనది. ఇట్లు,

కొండ్లపూడి వెంకటరమణమ్మ.
తిమ్మిరెడ్డి భూదేవమ్మ.
యం. యం. కె. మొహియుద్దీన్.
మహమ్మద్ ఇస్మాయిల్.

అమ్మబడును

(జాయింటు బంకు)

రెండు కలసి కొలత 12x6x8, కవరింగు లేకపోతే విడిగానైనను అమ్మబడును – వివరములకు:-

కె. తిరుపురాంతకం,
P. O కొత్తపాలెం,
(Via) గూడూరు.

సురేష్ బిల్డింగ్సు

ట్రంకురోడ్డు (దండాయుధపురం) **నెల్లూరు**

మా తాలూకు, మా అనుభవం హక్కుగలిగినట్టి నెల్లూరు దండాయుధపురంలో ట్రంకురోడ్డుకు తూర్పుతట్టు భూగర్భములో 12 విశాలమైన గదులు యిదివరకే నిర్మించబడియున్నవి.

ప్రముఖ లారీ వ్యాపారస్థులగు T. V. S., M. B. T., S. R. A. S. మొదలగు వారికి కంపెనీ సరకులను జాగ్రత్తపరచుకొనుటకు మిక్కిలి అనువైన ప్రదేశము.

నెల 1-టికి బాడుగ రూ. 600/- లు మాత్రమే. ముందుగా 6 నెలల అడ్వాన్సుకట్టి రశీదుపొందవలెను. 10 సంIIల వరకు లీజుకు ఇవ్వబడును.

Owners of Suresh Buildings
Mrs. Mr. A. MADHUSUDANA REDDY.
NELLORE.

WANTED - SOLE DISTRIBUTORS

For the Famous **"KERALA BANANA WAFFERS"**

at Secunderabad, Hyderabad, Nellore, Rajahmundry, Vijayawada and Visakhpatnam cities. Our famous "BANANA WAFFERS" have already become "Talk of the Town" in cities like Bombay, Madras and Delhi.

For the Agency Terms apply to:
OVERSEAS TRADING CORPORATION
Food Division, "Noella" Hampankatta,
MANGALORE-1

Edited, printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P)